జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం, 28 ఏప్రిల్ 2025 | సంపుటి: 18 | సంచిక: 51 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , వైశాఖ మాసము , ఉత్తరాయణము ,వసంత రుతువు , సూర్యోదయం : 05:59 AM , సూర్యాస్తమయం : 06:35 PM. దిన ఆనందాది యోగము : చర యోగము , ఫలితము: వృథా ప్రయాణములు చెడు వార్తలు వినుట

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఉక్రెయిన్ తో చర్చల పునరుద్ధరణకు సిద్ధమే

### చర్చలకు సిద్ధమన్న రష్యా అధ్యక్షుడు పుతిన్

ఉక్రెయిన్‌తో ముందస్తు షరతులు లేకుండా చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నామని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్న అమెరికా ప్రతినిధి స్టీవ్ విట్‌కఫ్‌తో ఈ విషయాన్ని తెలిపినట్లు క్రెమ్లిన్ వర్గాలు వెల్లడించాయి. ఉక్రెయిన్‌తో చర్చలకు


మిగతా1 2లో..

## మూల్యం చెల్లించుకోక తప్పదు

### పహల్గాం ఉగ్రదాడి కారకులకు ప్రధాని వార్నింగ్

పహల్గాం ఉగ్రదాడి బాధితులకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. 26 మంది అమాయకుల ప్రాణాలను బలి తీసుకున్నవారందరూ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఉగ్రదాడి తనను ఎంతగానో కలచివేసిందని, ప్రతి భారతీయుడు కోపంతో రగిలిపో తున్నాడని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం

మిగతా 2లో..



# రాష్ట్ర సాధనకు నేను ఒక్కడిగా మొదలయ్యా

## కన్నతల్లి, పుట్టిన ఊరు మనకు స్వర్గం లాంటిది

## తెలంగాణకు విలన్ నెంబర్ 1 కాంగ్రెస్ పార్టీ

- ప్రజల ఆశీర్వాదంతో అద్భుతమైన తెలంగాణ
- పార్టీ పదవుల త్యాగాలతో పుట్టింది బీఆర్ఎస్
- పదవుల కోసం పెదవులు మూసిన పలువురు
- తులం బంగారం, రూ.4 వేల పింఛన్ ఎక్కడ?
- కాంగ్రెస్ హామీల అమలుపై కేసీఆర్ ప్రశ్నల వర్షం
- పదేళ్ల అభివృద్ధిని ఏడాదిలో నాశనం చేసిన కాంగ్రెస్



- వరంగల్ దేవాదుల పూర్తి చేశాం
- ధగధగలాడే తెలంగాణను చేశా
- ఇప్పటి నుంచి నేను బయటికి వస్తా
- అందరి తరపున నేను పోరాడుతా
- మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాం
- మిషన్ కాకతీయతో చెరువుల నిండా నీళ్లు
- పంజాబ్ ను తలదన్నేలా పంటలు పండించాం
- రజతోత్సవ సభలో పార్టీ అధినేత కేసీఆర్
- ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ
- ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టిన కేసీఆర్
- ధూంధాంగా బీఆర్ఎస్ రజతోత్సవ సభ..
- తెలంగాణ నినాదాలతో హోరెత్తిన ప్రాంగణం

'తెలంగాణ రాష్ట్ర సాధనకు నేను ఒక్కడిగా మొదలయ్యా. 25 ఏళ్ల కిందట ఈ గూలాబీ జెండా రాష్ట్రంలో ఎగిరింది. కన్నతల్లి, పుట్టిన ఊరు మనకు స్వర్గం లాంటిదని' మాజీ సీఎం కేసీఆర్ అన్నారు. హనుమకొండ జిల్లాలోని ఎల్కతుర్తిలో ఆదివారం (ఏప్రిల్ 27న) నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ భారీ బహిరంగ సభలో పార్టీ అధినేత కేసీఆర్ మాట్లాడుతూ.. 'మనల్ని అవమానించారు, ఎగతాళి చేశారు. కానీ ఈ గులాబీ జెండా వందలాది మంది బలిదానాలు, ఎందరో త్యాగాలతో మన లక్ష్యమైన రాష్ట్రం సాధించుకున్నాం. రాష్ట్రాని సాధించుకున్నాక ప్రజల ఆశీర్వాదంతో అద్భుతమైన తెలంగాణను తీర్చిదిద్దాం. నేడు బీఆర్ఎస్ రజతోత్సవ సభను వరంగల్ వేదికగా ఎల్కతుర్తిలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది. వరంగల్ గడ్డకు ప్రత్యేకత ఉంది. రాణి రుద్రమదేవి ఏలిన గడ్డ, సమ్మక్క సారక్క నడయాడిన నేల, బమ్మెర పోతన కవితలు రాసిగ గడ్డ. అమరవీరులకు నివాళి అర్పిస్తున్నారు. 1969లో మూగబోయిన తెలంగాణ

మిగతా 12లో..

# కేసీఆర్ మనసు విషంతో నిండింది

## కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరించారు

## రాష్ట్ర అప్పులకు కారణం గత బీఆర్ఎసే

## కేసీఆర్‌పై మంత్రులు తీవ్ర విమర్శలు



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ రజతోత్సవ సభలో చేసిన ప్రసంగంపై రాష్ట్ర మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని, ఆయన ప్రసంగంలో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపించడం తప్ప మరేమీ లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి పొంగులేటి నేడు హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. కేసీఆర్ ప్రసంగంలో మంచి సలహాలు, సూచనలు ఉంటాయని ఆశించామని, కానీ కడుపంతా విషం నింపుకొని మాట్లాడటం బాధ కలిగించిందని పొంగులేటి అన్నారు. "తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తారా? రెండుసార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. గత సీఎం పాలన వల్లే ధనిక రాష్ట్రం అప్పుల పాలైంది. అయినా మేము ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం" అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరిగిన ఐదారు అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ కేవలం రెండుసార్లే హాజరయ్యారని, అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా వెళ్లలేదని విమర్శించారు. "కేసీఆర్ దొరలా పరిపాలిస్తే, మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలనను తట్టుకోలేకే కేసీఆర్ విషం కక్కుతున్నారు"

మిగతా 2లో..

## పహల్గాం ఉగ్రవాద దాడి కేసు ఎన్ఐఏ చేతికి

### హోంశాఖ కీలక ఆదేశాలు జారీ

జమ్మూ-కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది మరణించిన ఘటనకు సంబంధించి జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తుంది. పహల్గాం దాడి తర్వాత నుంచీచి ఎన్ఐఏ బృందాలు ఘటనా స్థలంలో ఉన్నాయి, దీనిలో ఫోరెన్సిక్ బృందం, దర్యాప్తు బృందం ఉంది. భారత ప్రభుత్వం హోంమంత్రిత్వ శాఖ నుంచి ఆదేశాలు జారీ అయిన తర్వాత అధికారికంగా ఎన్ఐఏ ఈ కేసు టేకప్ చేసింది. ఇప్పుడు ఈ కేసును ఎన్ఐఏ దర్యాప్తు చేస్తుంది. జమ్మూ కశ్మీర్ పోలీసులు సహా ఇతర సంస్థలు ఎన్ఐఏకి సహకరిస్తాయి. మంగళవారం దాడి జరిగిన పహల్గామ్‌లోని బైసరన్ లోయ చుట్టూ ఉన్న ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లను దర్యాప్తు

మిగతా 2లో..



# తెలంగాణ కొత్త సీఎస్ రామకృష్ణారావు

## ఈనెల 30న సీఎస్ శాంతి కుమారి పదవి విరమణ



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి కె. రామకృష్ణారావును నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. తెలంగాణ ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఏప్రిల్ 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. దాంతో గత కొన్ని రోజుల నుంచి కసరత్తు చేసిన తెలంగాణ ప్రభుత్వం సీనియర్ ఐఏఎస్, ఆర్థిక శాఖ

మిగతా 2లో..

## స్మితా సబర్వాల్‌కు షాకిచ్చిన ప్రభుత్వం

### ఐఏఎస్‌ల బదిలీలో లూప్ లైన్‌లో పెట్టిన ప్రభుత్వం

### రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు



ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్‌కు రేవంత్ ప్రభుత్వం షాక్ ఇచ్చింది. ఐఏఎస్‌ల తాజా బదిలీలో ఆమెను లూప్ లైన్‌లో పెట్టింది. ప్రస్తుతం రాష్ట్ర పర్యటక సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న ఆమెను ఆ పోస్ట్ నుంచి తప్పించింది. రాష్ట్ర పర్యటక సాంస్కృతిక శాఖను జయేష్ రంజన్‌కు కేటాయించింది.

మిగతా 2లో..

# సంపాదకీయం

## పాక్ నడ్డివిరిచేలా ఉండాలి

భారత్‌లో ఉగ్రదాడులు జరినప్పుడల్లా పాక్ బుకాయింపులతో కాలక్షేపం చేస్తుంది. తనకు సంబంధం లేదని చెబుతుంది. ఉగ్రవాదులకు మాదేశంలో స్థానం లేదని చెప్పడం కూడా అలవాటు చేసుకుంది. ముంబై ఉగ్రదాడుల సమయంలోనూ ఇదే చెప్పింది. అలాగే అజ్మల్ కసబ్ గురించి వివరాలు చెప్పినా కసబ్ మా దేశస్థుడు కాదని బొంకింది. చివరకు కసబ్ పుట్టుపూర్వోత్తరాలు బయటపడ్డాక కూడా అదే పాట పడింది. ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడితో తమకు సంబంధం లేదని పేర్కొంది. మరి ఢిల్లీలోని పాక్ రాయబాబరి కార్యాలయంలో కేక్ సంబరాలపై ఆ దేశం స్పందించాల్సి ఉంది. ముష్కరులకు పాక్ పూర్తి మద్దతు ఇస్తోందన్న వాదనకు కేక్ వ్యవహారం పక్కా రుజువుగా నిలిచింది. ఇవన్నీ మరచిపోయి బలూచిస్థాన్ ఘటనలను భారత్‌కు అంటగట్టే ప్రయత్నం చేసి చేతులు కాల్చుకుంది. మనం టెర్రరిస్టుల జాబితా సమర్పించినా, వారు పాక్‌లో తిష్టవేసుకుని వున్నా వారిని మాత్రం అప్పగించడం లేదు. హఫీజ్ సయీద్ లాంటి ఉగ్రవాదులను దాచిపెడుతోంది. వారికి పాలుపోసి పెంచుతోంది. ఇదంతా ఒక ఎత్తయితే దాడి తరవాత పాక్ నాయకులు చేస్తున్న ప్రకటనలు ఆ దేశ కుత్సితాన్ని బయటపెడుతున్నాయి. దాడులను ఏనాడు పాక్ ఖండించడం లేదు. ఆధారాలు చూపితే చర్యలు తీసుకోవడం లేదు. సరికదా తాజాగా కూడా పాక్ నేతల ప్రకటనలు ఉగ్రవాదులకు ఊతమిచ్చేలా, పాక్ అండదండలతో వ్యవహారం నడిచినట్లుగా కనిపిస్తోంది. నిజానికి మత ప్రాతిపదికన భారత్‌ను చీల్చుకుని ఏర్పడ్డ పాక్ పాలకులు ఏనాడూ నిజాయితీగా లేరు. భారత్‌ను వర్గశత్రువుగా చూపించి పబ్బం గడుపుకోవడం, కాశ్మీర్ బూచి చూపి ప్రజలను వశపర్చుకోవడం తప్ప..ఆ దేశం సర్వ నాశనం అయినా వారికి పట్టింపు లేదు. ఇదంతా నాటి భాతర పాలకులు చేసిన దుర్మార్గపు రాజకీయ క్రీనీడ కారణంగా మనకు సంక్రమించిన రావణకాష్టంగా చెప్పుకోవాలి. దీనికి ఎక్కడో ఓ చోట మందు పెట్టాలి. వ్రణం తీవ్రమయితే కాలు తీసేయాల్సిందే. పాక్ కాల్లూచేతులు విరిచేందుకు వెనకాడరాదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడికి పాల్పడ్డ టెర్రరిస్టుల విషయంలో దాయాది పాక్ దేశ అసలు రంగు ఇప్పుడు బయటపడింది. బయటకు మాత్రం పహల్గాం టెర్రరిస్ట్ దాడితో మాకు సంబంధం లేదని సుద్దాపూస మాటలు మాట్లాడి.. దాడిని ఖండించింది. కానీ పాక్ ఉప ప్రధాని వ్యాఖ్యలతో వారి నిజస్వరూపం బట్టబయలైంది. 28 మంది అమాయక ప్రజలను అత్యంత కిరాతకంగా ఊచకోత కోసిన నరరూప రాక్షసులను పాక్ డిప్యూటీ పీఎం ఇషాక్ దార్ స్వాతంత్య్ర సమరయోధులతో పోల్చాడు. ఆయన వ్యాఖ్యలతో పాక్ వక్రబుద్ధి ప్రపంచదేశాల ముందు మరోసారి తేటతెల్లమైంది. పహల్గాం ఘటనపై ఇషాక్ దార్ ఇస్లామాబాద్‌లో విలేకరులతో మాట్లాడుతూ.. ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ జిల్లాలో దాడులు చేసిన వారు స్వాతంత్య్ర సమరయోధులు అని అభివర్ణించారు. భారత్ సింధూ నది జలాల ఒప్పందాన్ని రద్దు చేయడంపైన కూడా తనకు తోచిన వ్యాఖ్యలు చేశారు. పాకిస్తాన్‌లో 240 మిలియన్ల మందికి సింధు నది నీరు అవసరం. మీరు ఆ ఒప్పందాన్ని ఆపలేరు. ఒకవేళ ఇండస్ ట్రీటీ- రద్దు చేస్తే అది యుద్ధ చర్యకు సమానం అని హెచ్చరించారు.ఆ దేశం కూడా అదే విధమైన ప్రతిచర్యను ఎదుర్కొంటుందని అన్నారు. 28 మందిని మానవత్వం లేకుండా మట్టుబెట్టిన ఉగ్రవాదులను పాక్ ప్రధాని ఏకంగా స్వాతంత్ర సమరయోధులతో పోల్చడంపై భారత ప్రజలు భగ్గుమంటున్నారు. ఇదే పాక్ అసలైన బుద్ధి అని విమర్శిస్తు న్నారు. పాక్ సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది అనడానికి ఇంతకన్నా నిదర్శనం అక్కర్లేదు. పర్యాటకులను మతం ఆధారంగా పరిశీలించి, అడిగి మరీ ఉగ్రమూకలు విచక్షణరహితంగా కాల్పులు జరిపాయి.ముష్కరుల పాశవిక దాడిలో 26మంది అమాయక ప్రజలు మృతి చెందగా.. మరికొందరు పర్యాటకులు బుల్లెట్ గాయాలకు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో పహల్గాంలో దాడికి పాల్పడిన ముష్కరుల కోసం భారత దళాలు జమ్మూ కాశ్మీర్‌ను అణువణువునా శోధిస్తున్నారు. అందరూ నిరాయుధులు.. సామాన్యులు..తమను విడిచిపెట్టాలని బతిమలాడినా ఉగ్రమూకలు పట్టించుకోలేదు. తలకు తూపాకీ గురిపెట్టి అత్యంత కర్కశంగా వారిని కడతేర్చారంటే ఎంతటి మత దురహంకారులో అర్థం చేసుకోవాలి. . కశ్మీర్‌లోని బైసరన్ లోయలో జరిగిన ఈ దాడి వెనక లష్కరే తయ్యబా చీఫ్ హాఫీజ్ సయీద్ హస్తం ఉన్నట్టు తాజాగా వెలుగులోకి వచ్చింది. సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు సైపుల్లా..ఉగ్రమూకలను అమాయకుల మీద ఊసిగొల్పారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎల్‌ఈటీకి అనుబంధంగా ఉన్న కరుడుగట్టిక ఉగ్రవాదుల బృందం బైసరన్‌లో నిర్దాక్షిణ్యంగా 26 మంది అమాయకులను మట్టుపెట్టింది. నిఘా వర్గాల సమాచారం ప్రకారం, ఈ బృందంలో ప్రధానంగా విదేశీ ఉగ్రవాదులు ఉంటారు. వీరికి స్థానిక మిలిటెంట్లు తోపాటు కశ్మీర్‌లో మద్దతుదారులు మరికొందరు పని చేసినట్టు అనుమానాలు వ్యక్తమవుతు న్నాయి. పాక్ ప్రభుత్వ మద్దతుతో హాఫీజ్ సయీద్, అతడి ముఖ్య అనుచరులు ఈ ఉగ్రమూకలకు నేరుగా సహాయపడి ఉండొచ్చని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ఎప్పుడైనా టెర్రరిస్టులు పాక్ నుంచే వస్తుంటారు. పాక్ నుంచే శిక్షణ పొందుతారు. పాక్ వారిని ఉసిగొల్పుతుంది. కనుక మనం తీసుకునే చర్యలు ప్రపంచం కూడా హర్షించేలా.. పాక్ నడ్డివిరిచేలా ఉండాలి. పాక్ ఇక జన్మలో కోలుకోకుండా చేయాలి. దెబ్బకొడితే జీవితాతంతం మరచిపోకుండా చేయాలి. అప్పుడే మనకు ఈ ఉగ్రదాడుల బెడద ఉండదు. అయితే ఎంతసేపు ఎవరు దాడిచేస్తారో అన్న అప్రమత్తతో పాటు ఉగ్రవాదుల ఏరివేతలో ఇజ్రాయిల్ సహకారం తీసుకుంటే మంచిది.

## స్మితా సబర్వాల్‌కు షాకిచ్చిన ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి..

అయితే ఆమెను తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ సభ్యురాలుగా కొనసాగిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇటీవల కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆమె పోస్ట్ పెట్టడంతోని ప్రభుత్వం పక్కన పెట్టినట్టు రాజకీయ విశ్లేషకులు అంచన వేస్తున్నారు. ఇదే అంశంలో ఆమెకు పోలీసులు నోటీసులు ఇచ్చి విచారించారు. తెలంగాణ రాష్ట్రంలో భారీ స్థాయిలో ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. భారీగా ఐఏఎస్ అధికారులు ఈరోజు వివిధ శాఖల్లోకి కూడా బదిలీ అయ్యారు.

- ఇండస్ట్రీ, ఇన్వెస్ట్‌మెంట్ సెల్ సీఈవోగా జయేశ్ రంజన్
- పరిశ్రమలు, వాణిజ్యం ప్రత్యేక ముఖ్యకార్యదర్శిగా సంజయ్ కుమార్
- పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి(హెచ్ఎండీఏ వెలుపల)- టీకే శ్రీదేవి
- పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి( హెచ్ఎండీఏ పరిధి)- ఇలంబర్తి
- రాష్ట్ర మానవహక్కుల కమిషన్ సెక్రటరీ, సీఈవోగా నిఖిల
- ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ సంగీత సత్యనారాయణ
- గుడ్ గవర్నెన్స్ వైఎస్ ఛైర్మన్‌గా శశాంక్ గోయల్
- ఫైనాన్స్ కమిషన్ మెంబర్ సెక్రటరీగా స్మితాసభర్వాల్
- కార్మికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా దానకిశోర్
- జెన్‌కో సీఎండీగా ఎస్.హరీశ్
- జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఆర్వీ కర్ణన్
- ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కమిషనర్‌గా కె. శశాంక
- దేవాదాయశాఖ డైరెక్టర్, యాదగిరిగుట్ట ఈవోగా ఎస్. వెంకటరావు

## తెలంగాణ కొత్త సీఎస్ రామకృష్ణారావు

మొదటిపేజీ తరువాయి..

ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా ఉన్న రామకృష్ణారావుకు కీలక బాధ్యతలు అప్పగించింది. రామకృష్ణారావు సహా ఆరుగురు సీనియర్ అధికారుల పేర్లను సీనియారిటీ జాబితా ప్రకారం తెలంగాణ ప్రభుత్వం పరిశీలించింది. చివరగా 1991 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన



కె. రామకృష్ణారావును తదుపరి సీఎస్‌గా నియమించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పనిలో ఆయన సమర్థత, అనుభవం లాంటి విషయాలను దృష్టిలో ఉంచుకుని 2014 నుంచి ఆర్థికశాఖ బాధ్యతలను నిర్వర్తిస్తున్న రామకృష్ణారావుకు సీఎస్ గా బాధ్యతలు అప్పగించారు. కీలకమైన ఆర్థికశాఖ బాధ్యతలు చేపట్టిన ఆయనకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు తీసుకురావడంలో అపారమైన అనుభవం ఉంది. శాంతికుమారి పదవీ విరమణ చేయనున్న క్రమంలో తెలంగాణ సీఎస్‌గా రామకృష్ణారావును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సోమేష్ కుమార్ తరువాత శాంతికుమారి సీఎస్ అయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక సైతం శాంతికుమారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు కొనసాగించారు.

# కేసీఆర్ మనసు విషంతో నిండింది




మొదటిపేజీ తరువాయి..

అని పొంగులేటి మండిపడ్డారు.గతంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్, తానే 150 ఎకరాల్లో వరి పండించారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టిందని, సర్పంచులకు తమ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని కేసీఆర్ అనడం హాస్యాస్పదమని, తమ ప్రభుత్వం వచ్చాక ఇంకా సర్పంచ్ ఎన్నికలే జరగలేదని, వారు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభకు ఆటంకాలు సృష్టించామన్న ఆరోపణలను ఖండించారు. తాము అడ్డుకుంటే సభ జరిగేదా అని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆస్తులు అమ్ముతున్నామన్న ఆరోపణల్లో నిజం లేదని, ధరణి పోర్టల్ లో జరిగిన కుంభకోణాల గురించి, ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం గురించి కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విఫలమైందని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చినా దాని గురించి ప్రస్తావించకపోవడం విడ్డూరమన్నారు. ఏ అంశంపైనైనా అసెంబ్లీలో చర్చకు సిద్ధమని, కేసీఆర్ తేదీ చెప్పాలని సవాల్ విసిరారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ నేతకు ఇవ్వాలని, దళితుడికి కనీసం ప్రతిపక్ష నేత హోదా అయినా ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ పగటి కలలు కంటున్నారని, మళ్లీ సీఎం అవుతాననే భ్రమలో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని పొంగులేటి అన్నారు. ప్రజలు ఓడించినా కేసీఆర్‌లో గర్వం ఇంకా తగ్గలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. పార్టీ వేదికపై కేసీఆర్ తప్ప మరెవరూ మాట్లాడకపోవడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. భారాస నేతలు నిజాయితీపరులైతే పార్టీ ఖాతాలో వేల కోట్లు ఎలా ఉన్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ అవకాశవాదిలా మాట్లాడారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని గతంలో అన్న కేసీఆర్, ఇవాళ ఆమెను విలన్‌గా చిత్రీకరించడం అవకాశవాదమని అన్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే కేసీఆర్ మాట్లాడుతున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. అధికారం పోయాక కుటుంబంలో వస్తున్న చీలికలపైనే కేసీఆర్ బాధపడుతున్నారు తప్ప ప్రజల గురించి కాదని అన్నారు. తమ ప్రభుత్వం 15 నెలల్లో 59 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే అవమానిస్తున్నారని, గతంలో పోలీసు వ్యవస్థను కేసీఆర్ అంత దారుణంగా ఎవరూ వాడుకోలేదని ఆరోపించారు.

## సివిల్ సర్వీసెస్ తుది ఫలితాల్లో ఎస్సీ స్టడీ సర్కిల్ అభ్యర్థుల ప్రతిభ

రాష్ట్రంలోని పలు చోట్ల ఏర్పాటు చేసిన ఎస్సీ, బీసీ స్టడీ సర్కిల్‌లలో యేటా పోటీ పరీక్షలకు ఉచితంగా నిరుద్యోగ యువతకు శిక్షణ ఇస్తుంటారన్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా విడుదలైన సివిల్ సర్వీసెస్ తుది ఫలితాల్లో ఫలితాల్లో ఎస్సీ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందిన ఇద్దరు అభ్యర్థులు ప్రతిభ చాటారు. ఈ మేరకు ఎస్సీ సంక్షేమ శాఖ కమిషనర్ క్షితిజ ఓ ప్రకటనలో తెలిపారు. యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్‌లో గోకమల్ల ఆంజనేయులుకు 934 ర్యాంకు, రాంటెంకి సుధాకర్ 949వ ర్యాంకులు పొందారు. వీరు ఐఆర్ఎస్ పొందే అవకాశాలు ఉన్నాయని ఆమె తెలిపారు. ఎస్సీ స్టడీ సెంటర్‌లో శిక్షణ




పొందిన అభ్యర్థుల్లో 27 మంది సివిల్స్ ప్రిలిమినరీలో అర్హత సాధించి ప్రధాన పరీక్షలు రాయగా, వారిలో ముగ్గురు ఇంటర్వ్యూకి ఎంపికయ్యారు. వీరిలో ఇద్దరు పోస్టులు సాధించారు.ఇక ఇటీవల టీజీపీఎస్సీ విడుదల చేసిన గ్రూప్ 1 ఫలితాల్లో శిక్షణ పొందిన వారిలో 35 నుంచి 40 మంది పోస్టులకు ఎంపికయ్యే అవకాశాలున్నాయి. వారిలో బి వనజ 38వ ర్యాంకు, మేరీగోల్డ్ 56వ ర్యాంకు, ఎం.రవితేజ 66వ ర్యాంకు, కిషన్‌పటేల్ 72వ ర్యాంకు, ఇ.రాకేష్ 78వ ర్యాంకు, బి.శ్రావణ్ 84వ ర్యాంకుల్లో మెరిశారని కమిషనర్ క్షితిజ తెలిపారు.ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ (ఐటీఈపీ-2025) ప్రవేశాలకు సంబంధించి 2025-26 విద్యా సంత్సరానికి నేషనల్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్-2025 ఏప్రిల్ 29వ తేదీన నిర్వహించనున్నారు. తాజాగా ఈ పరీక్ష హాల్‌టికెట్స్‌ను ఎన్‌టీఏ (నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ) విడుదల చేసింది. ఈ మేరకు అడ్మిట్ కార్డ్స్‌ను వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. యూనివర్సిటీలు, ప్రభుత్వ కాలేజీలు, ఐఐటీలు, ఎన్ఐటీలు, ఆర్ఐఈల్లో ఏప్రిల్ 29న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు.

## మావోల భారీ సొరంగం బట్టబయలు

### కొనసాగుతున్న 'ఆపరేషన్ కగార్'

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని దండకారణ్యం కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న 'ఆపరేషన్ కగార్'లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మావోయిస్టులకు చెందిన ఒక భారీ సొరంగాన్ని భద్రతా బలగాలు గుర్తించాయి. గత ఆరు రోజులుగా విస్తృతంగా కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో భాగంగా ఈ రహస్య స్థావరం వెలుగు చూసింది. దాదాపు వెయ్యి మంది మావోయిస్టులు ఒకేసారి తలదాచుకునేందుకు వీలుగా ఈ సొరంగం



నిర్మించినట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నట్లు భావిస్తున్న ఈ సొరంగం లోపల విశ్రాంతి తీసుకోవడానికి ఏర్పాట్లు, మైదానం వంటి ప్రదేశాలతో పాటు కీలకమైన నీటి సదుపాయం కూడా ఉన్నట్లు భద్రతా బలగాలు గుర్తించాయి. ఈ ఆధారాలను బట్టి మావోయిస్టులు కొద్ది కాలంగా ఇక్కడే మకాం వేసి కార్యకలాపాలు సాగించి ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు.మూడు రాష్ట్రాల (తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర) సరిహద్దుల్లో విస్తరించి ఉన్న కర్రెగుట్ట ప్రాంతం వ్యూహాత్మకంగా మావోయిస్టులకు కీలకమైనది. అయితే, భద్రతా బలగాల రాకను ముందుగానే పసిగట్టిన మావోయిస్టులు ఈ సొరంగాన్ని ఖాళీ చేసి వేరే ప్రాంతానికి మకాం మార్చినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సుమారు 20,000 మంది భద్రతా సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొంటున్నారు. మావోయిస్టు అగ్రనేత మడావి హిడ్మా సహా పలువురు కీలక నేతలు ఈ ప్రాంతంలోనే ఉన్నారన్న నిఘా వర్గాల సమాచారంతో బలగాలు గాలింపును ముమ్మరం చేశాయి. ప్రతికూల వాతావరణం, ఎండ తీవ్రత, భారీ వర్షం వంటి సవాళ్లను ఎదుర్కొంటూ బలగాలు ఆపరేషన్‌ను కొనసాగిస్తున్నాయి. మరోవైపు, ఈ ఆపరేషన్‌ను తక్షణమే నిలిపివేసి, చర్చలు జరపాలని పౌరహక్కుల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రస్తుతం కర్రెగుట్ట ప్రాంతం భద్రతా బలగాల ఆధీనంలోకి వస్తుండగా, ఆపరేషన్ ఉత్కంఠభరితంగా కొనసాగుతోంది.

## కాందహార్ హైజాక్ నుంచి క్రమంగా దాడులు

### పాక్‌లో తిష్టవేసి మాస్టర్ ప్లాన్స్ వేస్తున్న టెర్రర్ గ్రూపులు హఫీజ్ సయీద్ ఇందులో మాస్టర్ మైండ్

కాందహార్ విమానం హైజాక్ ఘటనను ఏ భారతీయుడు మరచిపోడు. నేపాల్ వెళ్లిన ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని హైజాక్ చేయించి, జైలు నుంచి విడుదలయిన ఉగ్రవాదులంతా పాక్‌లోనే ఉన్నారు. వారే తదుపరి అనేక టెరరర్ దాడులకు మూలకారుకులు. ముంబై మారణకాండ లాంటి ఘటనలకు కారకుడైన హఫీజ్ సయీద్.. టెర్రరిస్టులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి పోషిస్తున్నట్లు అనుమానాలు ఉన్నాయి. గత కొంతకాలంగా ఈ టెర్రరిస్టు బృందం కశ్మీర్ లోయలో క్రియాశీలకంగా ఉన్నట్టు నిఘా వర్గాలు చెబుతున్నాయి. గతేడాది సోనమార్గ్, బూతాపత్రీ, గండేర్బల్ దాడుల్లో ఈ బృందమే పాలు పంచుకుంది. గత అక్టోబర్‌లో బూతాపత్రిలో జరిగిన దాడిలో ఇద్దరు ఆర్మీ జవాన్లు సహా మొత్తం నలుగురు మృతి చెందారు. అదే నెలలో సోనామార్గ్ టన్నెల్ కార్మికులను టార్గెట్ చేస్తూ జరిగిన దాడిలో ఆరుగురు కార్మికులతో పాటు ఓ డాక్టర్ కూడా కన్నుమూశారు. అయితే, గత డిసెంబర్‌లో ఈ టెర్రరిస్టు బృందానికి చెందిన జునైద్ అహ్మద్ భట్ అనే లష్కర్ ఉగ్రవాదిని భద్రతా దళాలు మట్టుపెట్టాయి. మిగిలిన వారు ఎలాగోలా తప్పించుకుని, సమీప అడవుల్లోకి పారిపోయారు. భారీ దాడి చేశాక ఈ ఉగ్రమూకలు అండర్‌గ్రౌండ్‌లోకి వెళ్లిపోతాయని నిఘా వర్గాలు చెబుతున్నాయి. పాకిస్థానీ హ్యాండర్ల నుంచి తదుపరి ఆదేశాలు అందే వరకూ అక్కడి అడవుల్లోనే తలదాచుకుంటారని తెలిపాయి. తాజా దాడిలో పాల్గొన్న ఊగ్రవాదులు ఎల్‌ఈటీ చీఫ్ హాఫీజ్ సయీద్‌తో పాటు అతడి ముఖ్య అనుచరుడు

నియంత్రణలోని వారే అని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. వీరికి పాక్ మిలిటరీతో పాటు- ఐఎస్ఐ నుంచి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అంది ఉండొచ్చని అనుమానిస్తున్నాయి. బైసరన్ లోయలో మూడు ప్రాంతాలను టార్గెట్ చేసుకున్న ఉగ్రమూకలు ఒక్కసారిగా విరుచుకుపడ్డారు. పోలీసుల కథనాల ప్రకారం, ఓ ప్రాంతంలో ఐదు మందిని, మరో మైదాన ప్రాంతంలో ఇద్దరిని, లోయ సరిహద్దు వద్ద మిగతా వారిని ఉగ్రవాదులు బలి తీసుకున్నారు. ఫెన్సింగ్ దాటి పారిపోగలిగిన వారు ఈ దాడి నుంచి తప్పించుకోగలిగారు. మరోవైపు, దాడికి పాల్పడిన వారి రేఖాచిత్రాలను జమ్మూ కశ్మీర్ పోలీసులు విడుదల చేశారు. వీరిలో ఇద్దరు పాకిస్థానీలు కాగా మరొకరు స్థానిక అనంత్‌నాగ్ జిల్లా వాస్తవ్యుడు. నిందితుల ఆచూకీ చెప్పిన వారికి రూ.20 లక్షల నజరానాను కూడా పోలీసులు ప్రకటించారు. సమీప అడవుల్లో ఉగ్రవాదులు తలదాచుకున్న స్థావరాలను గురువారం భద్రతా దళాలు గుర్తించాయి. వారి జాడ కనిపెట్టేందుకు భద్రతా దళాలు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ క్రమంలో భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ మేఘాలు అలుముకుంటున్నాయి. భౌతికమైన దాడులే కాకుండా పాక్ గుండెను దెబ్బతీసేలా చర్యలకు భారత్ పూనుకుంది. సింధునదీ జలాల నిలిపివేత ఇందులో ప్రధానమైనదని చెప్పాలి. ఎందుకంటే జమ్మూ కాశ్మీర్ పహల్గామ్ ఉగ్రదాడిలో పాకిస్తాన్ పాత్ర స్పష్టంగా కనిపిస్తోంది. లష్కరే తోయిబా అనుబంధ ఉగ్రసంస్థ టీఆర్ఎఫ్ ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది టూరిస్టుల మరణించారు. దీంతో ప్రజలు పాకిస్తాన్‌పై ప్రతీకారం తీర్చుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికే అరేబియా సముద్రంలోకి భారత నేవీ ఐఎన్ఎస్ విక్రాంత్ ప్రవేశించింది. ఇది ప్రస్తుతం పాకిస్తాన్ దిశలో ఉంది. భారత నేవీ సీ స్కిమ్మింగ్ టార్గెట్లను ఖచ్చితంగా ఛేదించే పరీక్షల్ని విజయవంతంగా నిర్వహించింది. ఇదిలా ఉంటే, మరోవైపు భారత వైమానిక దళం తన కీలకమైన సైనిక విన్యాసాలను చేపట్టింది. ఎక్సర్సైజ్ ఆక్రమన్ పేరు భారీ ఎత్తున సైనిక విన్యాసాలు నిర్వహించింది. గురువారం సెంట్రల్ సెక్టార్‌లో పెద్ద ఎత్తన వార్ గేమ్ ఎక్సర్సైజ్ నిర్వహించింది. పర్వతాలు, భూతల లక్ష్యాలను దాడి చేసే సామర్థ్యాలపై దృష్టి పెట్టింది. ఈ ఎక్సర్సైజ్‌లో రాఫెల్ యుద్ధ విమానాలు పాల్గొన్నాయి. ఇందులో లాంగ్ రేంజ్ దాడులు, శత్రు స్థావరాలపైన దాడుల వంటి వాటిని నిర్వహించాయి. వైమానిక దళాని చెందిన కీలక ఆస్తులు పలు వైమానిక స్థావరాల నుంచి తూర్పు వైపుగా తరలించినట్లు- తెలుస్తోంది. పంజాబ్ అంబాలాలో, పశ్చిమ బెంగాల్ హాషిమారాలో వైమానిక దళం రెండు రాఫెల్ స్క్వాడ్రన్లను మోహరించింది.


## పహల్గాం దాడితో మాకు సంబంధం లేదు

పహల్గాం దాడిపై కశ్మీర్‌లో నిరసనలు మిన్నంటాయి. టెర్రిస్టుల చర్యలపై ఇప్పుడు స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు. తమ పొట్ట కొట్టారని, పచ్చిన కాశ్మీర్‌లో చిచ్చు పెట్టారని విమర్శలు చేస్తున్నారు. అమాయక టూరిస్టులను బలితీసుకోవడాన్ని కశ్మీర్ సమాజం ముక్త కంఠంతో ఖండించింది. ఈ నేపథ్యంలో లష్కరే తయ్యబా అనుబంధంగా కశ్మీర్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఉగ్రవాద బృందం 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' ఊహించని యూటర్న్ తీసుకుంది. పహల్గాం దాడి తామే చేశామని తొలుత ఘనంగా ప్రకటించిన టీఆర్ఎఫ్.. ఇప్పుడు తమకు ఆ దాడితో ఏమాత్రం సంబంధం లేదంటూ తాజాగా ప్లేటు ఫిరాయించింది. హ్యాకర్ల కారణంగా ఈ ప్రకటన విడుదలైందని, దీని వెనుక భారత సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలు ఉండొచ్చని కూడా పేర్కొంది. పహల్గాం దాడిలో మా పాత్ర అసలేమీ లేదు. దీన్ని మాకు ఆపాదించడం తప్పే కాకుండా తొందర పాటు చర్య అవుతుంది. తొలి ప్రకటనపై మేము అంతర్గత ముదింపు నిర్వహించాము. మా డిజిటల్ వేదికలపై సైబర్ దాడితో ఈ ప్రకటన వెలువడిందని గుర్తించాము. మా అనుమతి లేకుండా విడుదలైన ప్రకటన ఇది. సైబర్ దాడి ఎలా జరిగిందో తెలుసుకునేందుకు పూర్తిస్థాయి విచారణ ప్రారంభించాము. అయితే, ప్రాథమిక ఆధారాలు మాత్రం భారతీయ సైబర్ ఇంటెలిజెన్స్ వర్గాలవైపు చూపిస్తున్నాయని అంటూ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ వాదనను బలపరిచేందుకు ఓ ఆడియో క్లిప్‌ను కూడా రిలీజ్ చేసింది. పహల్గాంలో 26 మంది అమాయక టూరిస్టుల హత్యకు తామే కారణంటూ టీఆర్ఎఫ్ తొలుత గర్వంగా ప్రకటించుకున్న విషయం తెలిసిందే. దీంతో, కశ్మీర్ ప్రజల్లో ఆగ్రహావేశాలు మిన్నంటాయి. పాకిస్థాన్‌పై, పాక్ ప్రేరేపిత ఉగ్రమూకలపై స్థానికుల్లో ఆగ్రహం పెల్లుబికింది.

## ఉక్రెయిన్ తో చర్చల పునరుద్ధరణకు సిద్ధమే

మొదటిపేజీ తరువాయి..

సంబంధించిన విషయాన్ని పుతిన్ అనేకమార్లు స్పష్టం చేశారని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్ర పెస్కోవ్ తెలిపారు.యుద్ధం ముగించేందుకు చర్చల కోసం ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో ఉక్రెయిన్‌పై రష్యా భీకర దాడులకు పాల్పడటంపై డొనాల్డ్ ట్రంప్ మరోసారి



తీవ్ర అసంతృప్తిని వ్యక్తంచేశారు. ఉక్రెయిన్‌లోని నివాస ప్రాంతాలపై రష్యా సైన్యం దాడులు చేస్తుండటం చూస్తుంటే పుతిన్ యుద్ధం ఆపడానికి సిద్ధంగా లేరని అనిపిస్తోందన్నారు. అనేకమంది ప్రజలు చనిపోతున్నారని, మాస్కోపై మరిన్ని ఆంక్షలపై ఆలోచించక తప్పదని అన్నారు. రోమ్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీతో భేటీ తర్వాత సొంత సోషల్ మీడియా వేదికపై ట్రంప్ ఈ విధంగా స్పందించారు.భీకర దాడులను ఆపాలని, ఇప్పటికైనా శాంతి ఒప్పందం చేసుకోవాలని పుతిన్‌కు ట్రంప్ సూచించిన నేపథ్యంలో కొద్దిగంటల్లోనే మాస్కో నుంచి సానుకూల స్పందన రావడం విశేషం.

## మూల్యం చెల్లించుకోక తప్పదు

మొదటిపేజీ తరువాయి..

ఆకాశవాణిలో ప్రసారమయ్యే మన్ కీ బాత్‌లో ప్రధాని మోదీ, ఈ మేరకు పహల్గాం ఉగ్రదాడి బాధితులకు భరోసా ఇచ్చారు. దేశంలో ఎన్నో మతాలు, కులాలు, భాషలు ఉన్నప్పటికీ, ప్రజలంతా బాధితులకు అండగా నిలిచారని, ఇదే భారత్‌లో ఉన్న గొప్పదనమని కీర్తించారు. పహల్గాంలో జరిగిన దాడి ఉగ్రవాదుల నిరాశను, వారి పిరికితనాన్ని చాటుతోంది. ఇలాంటి సమయంలో కశ్మీర్‌లో తిరిగి శాంతి నెలకొంటం,




పాఠశాలలు, కళాశాలల్లో చైతన్యం, నిర్మాణ పనుల్లో వేగం, ప్రజాస్వామ్యం బలోపేతం, పర్యాటకుల సంఖ్య రికార్డ్ స్థాయిలో పెరగటం, ప్రజల ఆదాయం పెరగటం, యువతకు నూతన అవకాశాలు పెరగటం దేశం, జమ్ముకశ్మీర్ శత్రువులకు మింగుడు పడలేదు. ఉగ్రవాదులు, వారిని వెనకుండి నడిపించేవారు కశ్మీర్ మళ్లీ నాశనం కావాలనుకున్నారు. అందుకే ఇంతపెద్ద కుట్ర పన్నారు. బాధిత కుటుంబాలకు నేను మరోసారి భరోసా ఇస్తున్నాను. వారికి న్యాయం లభిస్తుంది. న్యాయం లభించి తీరుతుంది. ఉగ్రదాడి చేసినవారికి, అందుకు కుట్ర చేసిన వారికి గట్టిగా బదులిస్తామని అన్నారు. ఉగ్రవాదంపై పోరాటం, దేశ ప్రజల ఐక్యత, 140కోట్ల మంది ప్రజల సంఘీభావం దేశానికి అతిపెద్ద బలమన్నారు. మనలో ఉన్న ఐక్యతను ప్రపంచానికి చాటి చెప్పాలని దేశ ప్రజలకు మోదీ పిలుపునిచ్చారు. ఈ దాడిని భారత ప్రజలు ఒకే గొంతుతో వ్యతిరేకించడాన్ని ప్రపంచ దేశాలు గమనిస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే భారత్‌కు అండగా నిలిచిన దేశాలకు ప్రధాని మరోసారి కృతజ్ఞతలు చెప్పారు. దేశంలో ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేయాల్సిన సమయం వచ్చిందని మోదీ వెల్లడించారు. ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా వారిని బయటకు లాగుతామని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నవారి వెన్ను విరుస్తామని వార్నింగ్ ఇచ్చారు.

## పహల్గాం ఉగ్రవాద దాడి కేసు ఎన్ఐఏ చేతికి

మొదటిపేజీ తరువాయి..

అధికారులు వివరంగా పరిశీలిస్తున్నారు. అలాగే అక్కడి నుంచి ఎవరెవరు వెళ్లారనేది కూడా నిశితంగా పరిశీలిస్తున్నారు. ఉగ్రవాదుల కదలికల సరళి, కార్యాచరణ వ్యూహాలను గుర్తించడం దీని లక్ష్యం అని అధికారులు తెలిపారు. ఫోరెన్సిక్ నిపుణులు, సాంకేతిక బృందాల మద్దతుతో, ఎన్ఐఏ ఆ ప్రాంతంలో సమగ్ర శోధన నిర్వహిస్తోంది. ఆధారాలను సేకరించి దాడి వెనుక ఉన్న విస్తృత కుట్రను వెలికితీస్తోంది. ఎన్ఐఏ బృందాలు బుధవారం నుండి సంఘటనా స్థలంలో మోహరించి కీలకమైన ఆధారాలను కనుగొనే ప్రయత్నాలను ముమ్మరం చేశాయని అధికారులు తెలిపారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు ఏజెన్సీ ఈ కేసును చేపట్టింది.



# మైనర్ డ్రైవింగ్‌పై స్పెషల్ డ్రైవ్

- జిల్లాలో 100 మంది మైనర్లపై కేసుల
- వారి తల్లిదండ్రులు సహా 296 మందికి కౌన్సెప్ట్







**నిర్మల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా సూపర్ అండి ఆ పోలీస్ ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు ఆదివారం మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లాలో 100మంది మైనర్ డ్రైవింగ్ లపై కేసులు నమోదు చేసి వారి తల్లిదండ్రులతో సహా 296 మందికి కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఎస్పీ తెలిపారు జిల్లా వ్యాప్తంగా గల పోలీస్ స్టేషన్లో ఏక రూపంలో మైనర్ బాల బాలికల డ్రైవింగ్ పై నిఘా వేసి పట్టుకున్నామన్నారు వేసవి సెలవుల వల్ల విద్యార్థిని విద్యార్థులకు తమ తమ బంధువులు అమ్మమ్మ నానమ్మ ఇండ్లలో సేద తీరుస్తూ ఎంజాయ్ మూమెంట్లో భయపరిమితి లేకుండా ప్రేమానురాగాలతో వారికి వాహనాలు ఇవ్వడం వల్ల అనర్థాలు జరిగి అధిక వేగ ప్రయాణంతో నష్టం కలిగిన పరిస్థితులను తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు నిర్మల్ జిల్లాలోని బైంసా ఎ.ఎస్.పి వారితో పాటు ఆయా పోలీస్ స్టేషన్లో నర్సాపూర్ దిలావర్పూర్ సౌన్ లక్ష్మణ్ చందామా కడం దస్తురాబాద్ పెంబి ఖానాపూర్ సారంగాపూర్ నిర్మల్ టౌన్ నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్ లో పరిధిలో ముమ్మర తనిఖీలు చేశామన్నారు ఈ సందర్భంగా ఆయా పోలీస్ స్టేషన్లో అధికారులు మాట్లాడుతూ మిడిమిడి జ్ఞానం కలిగిన వయస్సు నిరని బాలబాలికలకు వాహనాలను అతి ప్రేమతో ఇవ్వడం వల్ల కలిగే అనర్థాలను వివరించారు సెలవుల్లో ఇంటికి వచ్చిన పిల్లలకు వాహనాలతో పాటు సెల్ఫోన్ నది తీరా స్థానాలు లకు అత్యంత పెద్ద వహించాలని తెలిపారు చనికమైన ప్రేమ కోసం పిల్లలకు వాహనాలను ఇస్తే శాశ్వతంగా వారి ప్రేమలని కోల్పోతామని జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల ఆదేశాల మేరకు శనివారం ముమ్మారంగా జిల్లాలో గల అన్ని పోలీస్ టౌన్ సర్కిల్ శ్రీశైలవారీగా ఆయా గ్రామాల్లో పట్టణాల్లో మైనింగ్ డ్రైవింగ్ పై ప్రత్యేకంగా శ్రద్ధ వహించారు.

# మైనర్ డ్రైవింగ్ తనిఖీల్లో పలువురు పట్టివేత

సిఐ సిహెచ్ అజయ్



**ఖానాపూర్ ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేకంగా మైనర్ డ్రైవింగ్ నిషేధించ డానికి జిల్లావ్యాప్తంగా వాహనాల తని ఖీలో భాగంగా ఖానాపూర్‌లో పలువురు మైనర్ డ్రైవ్ చేస్తున్న వాహాల్ని పట్టుకొని వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించినట్లు ఖానాపూర్ పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్ అజయ్ తెలిపారు మైనర్ డ్రైవింగ్ చేయడం వల్ల అవగాహన లోపం అత్యుత్సాహం అధిక స్పీడ్ తో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని తల్లిదండ్రులకు సూచించారు భవిష్యత్తులో ఇలాంటి చర్యలు పునరావృతం అయితే చట్టపర శిక్షలు తప్పవని హెచ్చరించారు కార్యక్రమంలో సిఐ సిహెచ్ అజయ్ తో పాటు ఎస్సై శ్రావణి మైనర్లు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న సన్నిధిలో బాసర మీడియా ప్రతినిధుల ప్రత్యేక పూజలు



**బాసర ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం వేములవాడ రాజన్న సన్నిధిలో ఈరోజు బాసర మండల మీడియా ప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేములవాడ ఈవో. వినోద్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించారు. అనంతరం ఆలయానికి చేరుకున్న వీరికి ఘనంగా స్వాగతం పలికారు ఆలయ. సూపర్డెంట్ సంజీవరావు. భీమ్ రావు రామేశ్వర్ గణేష్ రాజేందర్ రమేష్ విలాస్ ఉన్నారు.

# పోలీసులు మీకోసం...



**బేజ్జూర్, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి) :** మండలంలోని ముంజంపల్లి గ్రామంలో ఆదివారం పోలీసులు మీకోసంలో భాగంగా యువతకు వాలీబాల్ కిట్టును ఎస్సై ప్రవీణ్ కుమార్ క్రీడాకారులకు అందజేశారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనాలని అన్నారు. క్రీడల వల్ల ఆరోగ్యం బాగుంటుందని అన్నారు. చదువుపై ప్రత్యేక దృష్టి సాధించి ఉద్యోగాలు సాధిం చాలని అన్నారు. ఎలాంటి చెడు వ్యసనాల బారిన పడవద్దు అని సూచించారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించినట్లయితే సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరంగల్‌కు భారీగా కదిలి వెళ్లిన గులాబి దండు





**వాంకిడి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి) :** కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ వాంకిడి మండలం వరంగల్ జిల్లా లో ఆదివారం రోజు నిర్వహిస్తున్నా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ 25 ఏళ్ల పండుగకు ఆదివారం ఉదయం మండల పార్టీ అధ్యక్షులు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో గులభి నాయకుల దండు భారీ ఎత్తున కదిలి వెళ్ళిది.మండలం లోని 28 గ్రామ పంచాయతీల నుండి 35 సుమోలు ,మండల కేంద్రం నుండి10 సుమో లాల్లో పార్టీ నాయకులు తరలి వెళ్ళారు.వరంగల్ బహిరంగ సభ బయలు దేరే ముందు మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి నినాదించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ పూర్తి బలంగా ఉందని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెర వేర్చాలేదని దాంతో మండల ప్రజలు ,ముఖ్యంగా రైతులు ఆ పార్టీ పై వ్యతిరేకతతో తిరిగి బిఆర్ఎస్ కు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు . రజతోత్సవ సభకు వెళ్ళడానికి పోటీ పడి మరి వచ్చారని,45 బండ్లతో పాటు ఇంకో 50 బండ్లు ఉన్న ప్రతి శ్రేణులు వరంగల్ బహిరంగ కు రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకతతో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారీ మెజారిటీతో విజయం సాధించిచనుందని ,పార్టీ మండల అధ్యక్షులు అజయ్ కుమార్ పెర్గొన్నారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మెన్ జాబురే పెంటూ,మాజీ సర్పంచ్ బండె తుకారాం, సీనియర్ నాయకులు అశోక్ మహుల్కర్, మాజీ ఎంపీటీసీ పెట్కొలే వినోద్ ,పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రాకేష్,తెలంగాణ జాగృతి మండల అధ్యక్షులు వీర్మిల్ల వినోద్ ,నాయకులు సోను,తులసిరాం, రాము,రవి, శ్రీకాంత్,రాజ్కుమార్, లతోపాటూఅందాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంపై ప్రతి రైతు అవగాహన కలిగి ఉండాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా







**ఇచ్చోడ రూరల్ ఎప్రిల్ 27, (ప్రజా జ్యోతి) :** రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందు కు కొత్త చట్టం భూ భారతిని రూపొందించడం జరిగిందని ఈ చట్టం పట్ల ప్రతి ఒక్క రైతు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.ఆదివారం భూ భారతి చ ట్టం పై ఇచ్చోడ మండల కేంద్రం లోని షార్ప్ గార్డెన్ లో ఏర్పా టు చేసిన అవగాహన సదస్సు లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా జ్యో తి ప్రజ్వలన చేసి రైతులు విన్న వించినా సమస్యలకు పరిష్కా ర దిశగా సలహాలు సూచనలు అందించారు.ఈ సందర్భంగా ముందుగా జ్యోతి ప్రజ్వలన చే సి తెలంగాణా రాష్ట్ర గీతం జ య జయ హే పాటతో జిల్లా కలెక్టర్ కార్యక్రమం ప్రారంభిం చారు.ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్ శ్యామలాదేవి, డిసిసిబి చైర్మన్ అడ్డీ బోజారె డ్డి, ఇచ్చోడ ఏఎంసీ ఛైర్మెన్ , సత్యవతి, పాల్గొన్నారు.ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఈ నెల 17 వ తేది నుండి 30 వ తేది వర కు జిల్లాలోని అన్ని మండలా ల్లో కొత్త చట్టం అమలు భూ భారతి చట్టం పై ప్రజలకు, రై తులకు అవగాహన ప్రభుత్వ ఆదేశాలమేరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.కొత్త చ ట్టం పై అందరికీ ఆవగాహన ఉండాలని, అధికారులు అవ గాహన కల్పిస్తున్న దాని పై రై తులు ప్రతిదీ క్షుణ్ణంగా తెలుసు కోవాలని ఆన్నారు.ఈ సద స్సులో పవర్ పాయింట్ ప్రజెం టేషన్, పోర్టల్ ద్వారా చట్టంలో ఉన్నవాటి పై అధికారులు అవ గాహన కల్పిస్తున్నారని, అలా గే పాంప్లెట్స్ లో అన్ని వివరా లతో అర్థమయ్యేలా ఉన్నాయ ని ఆన్నారు.ఈ సందర్భంగా రై తులు వారి వారి సమస్యలను కలెక్టర్ కు విన్న వించగా పరి ష్కార దిశగా పలు సూచనలు సలహాలు చేశారు.భూ సమ స్యలకు పరిష్కారం తహసిల్దా ర్, జిల్లా కలెక్టర్ పరిధిలోనే అ య్యేవిధంగా భూ భారతిలో ని యమ నిబంధనలను ఏర్పాటు చేయడం జరిగిందని, ధరణి పోర్టల్ వల్ల పేద ప్రజలు, రైతు లు ఎంతో నష్టపోయారని,భూ సమస్యల పరిష్కారం కోసం రై తులు తహసిల్దార్, ఆర్డీవో, జి ల్లా కలెక్టర్, సి సి ఎల్ ఏ కార్యా లయాలు, కోర్టులు, పోలీస్ స్టే షన్ ల చుట్టూ తిరిగి కష్టపడ్డా రన్నారు. పేద ప్రజలు ముఖ్యం గా రైతుల కష్టాలను తీర్చాలని రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్నితీసుకువచ్చిందన్నారుభూ భారతిలో అనేక భూ సమ స్యలకు పరిష్కారం తహసిల్దా ర్, జిల్లా కలెక్టర్ పరిధిలోని తీ ర్చే విధంగా నియమాలు ఏర్పా టు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, వీటన్ని టిని ప్రజలు సద్వినియోగం చే సుకోవాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి మాట్లా డుతూ మేధావులతో ఆలోచిం చి ధరణి స్థానంలో భూ భారతి ని తీసుకురావడం జరిగింద న్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు వెళ్లాల్సిన అవ సరం ఉందని, అందువలన క్షే త్ర స్థాయిలో వీటిని ప్రజల వ ద్దకు తీసుకు వెళ్లే విధంగా కృ షి చేయడం జరుగుతున్నదని, భూ భారతి చట్టం రైతులకు చుట్టంగా మారిందని, దీనిని అందరూ సద్వినియోగం చేసు కోవాలని కోరారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూ భా రతిలో రైతుల భూమలను ఆక్ర మించు కునే అధికారం ఎవరికి లేదని, అలా లేకుండా శాశ్వ తంగా రైతుకు భూ దార్ కార్డు ను ఇవ్వడం జరుగుతుందని, కేవలం రైతు భూమిని అమ్మిన ప్పుడు మాత్రమే ఇతరుల పే రుపై వెళ్తుందని, అందువల్ల రైతులు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోవద్దని అన్నారు. మండలంలో ఉన్న సాదా బై నామా సమస్యలను పకడ్బందీగా పరిష్కరిస్తామని చెప్పారు. భూభారతి పోర్టల్ జూన్ 2 నుండి అమలు లోకి కి వస్తుందని, భూ భారతి లో రి కార్డులను సవరణ చేసే అవకా శం ఉందని, గతంలో ధరణిలో రికార్డులను సవరించేందుకు సీ సీ ఐ ఎల్ ఏ వరకు వెళ్లాల్సి వ చ్చేదని, ప్రస్తుతం తహసిల్దార్ తోనే 80%భూ సమస్యలకు పరిష్కార వెసులు బాటు ఉంద న్నారు. మండలంలోని పోడు భూములు, ఇతర భూముల స మస్య పరిష్కారానికి జులై లో సర్వే నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వినోద్ కుమార్, ఎమ్మార్వో సత్యానార యణ, ఎంపిడిఓ లక్ష్మణ్, రై తులు, తదితరులు పాల్గొన్నా రు.

**వాంకిడి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి) :** కొమరం భీమ్ జిల్లా ఆసిఫాబాద్ వాంకిడి మండలం వరంగల్ జిల్లా లో ఆదివారం రోజు నిర్వహిస్తున్నా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ 25 ఏళ్ల పండుగకు ఆదివారం ఉదయం మండల పార్టీ అధ్యక్షులు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో గులభి నాయకుల దండు భారీ ఎత్తున కదిలి వెళ్ళిది.మండలం లోని 28 గ్రామ పంచాయతీల నుండి 35 సుమోలు ,మండల కేంద్రం నుండి10 సుమో లాల్లో పార్టీ నాయకులు తరలి వెళ్ళారు.వరంగల్ బహిరంగ సభ బయలు దేరే ముందు మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అజయ్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలి నిర్వహించారు.ఈ సందర్భంగా కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి నినాదించారు,అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ పూర్తి బలంగా ఉందని,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెర వేర్చాలేదని దాంతో మండల ప్రజలు ,ముఖ్యంగా రైతులు ఆ పార్టీ పై వ్యతిరేకతతో తిరిగి బిఆర్ఎస్ కు పట్టం కట్టడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు . రజతోత్సవ సభకు వెళ్ళడానికి పోటీ పడి మరి వచ్చారని,45 బండ్లతో పాటు ఇంకో 50 బండ్లు ఉన్న ప్రతి శ్రేణులు వరంగల్ బహిరంగ కు రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకతతో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారీ మెజారిటీతో విజయం సాధించిచనుందని ,పార్టీ మండల అధ్యక్షులు అజయ్ కుమార్ పెర్గొన్నారు.ఈ కార్యక్రమంలో సింగల్ విండో చైర్మెన్ జాబురే పెంటూ,మాజీ సర్పంచ్ బండె తుకారాం, సీనియర్ నాయకులు అశోక్ మహుల్కర్, మాజీ ఎంపీటీసీ పెట్కొలే వినోద్ ,పార్టీ యువజన విభాగం అధ్యక్షులు రాకేష్,తెలంగాణ జాగృతి మండల అధ్యక్షులు వీర్మిల్ల వినోద్ ,నాయకులు సోను,తులసిరాం, రాము,రవి, శ్రీకాంత్,రాజ్కుమార్, లతోపాటూఅందాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవానికి జాన్సన్ నాయకత్వంలో వరంగల్ తరలిన పార్టీ శ్రేణులు





**ఖానాపూర్ ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజ కవర్గంలోని బిఆర్ఎస్ పార్టీకి చెందిన శ్రేణులు ఇన్చార్జి జాన్సన్ నాయక్ ఆధ్వ ర్యంలో భారీ కాన్వాయ్ ర్యాలీగా 25వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వరం గల్‌లో జరిగే సభకు ఆదివారంతరలి వెళ్లారు మొదట బిఆర్ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయం నుండి బయలుదేరి స్థానిక తెలంగాణ చౌక్‌లో గల పద్మా వతి నగర్ టిఆర్ఎస్ జండాను ఆవిష్కరించి తరలి వెళ్లారు ఆయన వెంట సుమారు 200 వరకు కార్లు నియోజకవర్గస్థాయిలో 47 ఆర్టీసీ బస్సులలో జనాలు తరలి వెళ్లారు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సభను విజయవంతం చేయడానికి నిర్మల్ జిల్లాలోని ఖానాపూర్ ముధోల్ నిర్మల్ నియోజకవర్గం నుండి ఖానాపూర్ మీదుగా కార్యకర్తలు వాహనాల్లో తరలి వెళ్లారు. టిఆర్ఎస్ సభతో ఆర్టీసీకి లాభం వరంగల్ లో జరిగే టీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ సభకు తరలి వెళ్లేందుకు తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ సమస్త కు లాభం కలిగిందని పలువురు వ్యాఖ్యానించారు ఉచిత బస్సు ప్రయాణం ఉండగా టిఆర్ఎస్ సభకు ఆర్టీసీ బస్సులు అద్దెకు తరలి వెళ్లడంతో మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

# వడ్డీ వ్యాపారిపై కేసు నమోదు



- అదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి
- జైనథ్ పోలీస్ స్టేషన్‌లో రెండు కేసులు నమోదు
- రైతుల వద్ద అధిక వడ్డీ వసూలు చేసి, భూమిని రా యించు కున్న వడ్డీ వ్యాపారీ
- అధిక వడ్డీ వసూలు చేసే వ్యా పారులపై కఠిన చర్యలు

**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 27, (ప్రజా జ్యోతి) :** అమాయక ప్రజలు, రైతుల వ ద్ద అధిక వడ్డీ వసూలు చేస్తూ వారి భూములను వడ్డీ పేరుతో రాయించుకుంటున్న వడ్డీ వ్యా పారిపై ఆదిలాబాద్ జిల్లా జైన థ్ పోలీస్ స్టేషన్ లో రెండు కే సులు నమోదు చేయడం జరి గిందని ఆదిలాబాద్ డిఎస్పి ఎ ల్ జీవన్ రెడ్డి తెలియ జేశారు. వివరాలలో జైనథ్ మండలం రైతు గోస్కుల నరసయ్య ఫి ర్యాదు మేరకు కేదార్పూర్ గ్రా మానికి చెందిన బోయర్ రమే ష్ 2011 సంవత్సరంలో 25 శాతానికి వడ్డీ కి మూడు లక్ష లు డబ్బులు ఇచ్చి తన 1.36 ఎకరాల భూమిని తన తమ్ము డు గజానన్ పేరుపై రాయించు కున్నాడని, 2013 సంవత్సరం లో బాధితుడు 2 లక్షల రూపా యలు, 2017 సంవత్సరంలో రెండు లక్షల రూపాయలు చె ల్లించిన తిరిగి తన భూమిని త నకు ఇచ్చేయాలని చెప్పినా ని రాకరించడంతో బాధితుని ఫి ర్యాదు మేరకు క్రైమ్ నెంబర్ 97/25 తో అండర్ సెక్షన్ 318 (4) బి ఎన్ ఎస్ తో కేసు నమో దు చేయడం జరిగిందని, అత నిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని తెలిపారు. అదేవి ధంగా అతని ఇంటి వద్ద తనిఖీ చేయగా అతని వద్ద సంతకం చేసిన రెండు ఖాళీ బ్యాంకు చె క్కులు, 32 సేల్ డీడ్లు, రెండు ధరణి సేల్ డీడు, 31 ఫిక్స్ డి పాజిట్ పత్రాలు స్వాధీనం చే సుకోవడం జరిగిందని, వాటి వి లువ దాదాపు ఒక కోటి 55 ల క్షల వరకు ఉంటుందని తెలి పారు. దీని పై ఇతనిపై క్రైమ్ నెంబర్ 98/25తో సెక్షన్ 3(5)(%ీ%) మనీ లెండర్స్ యాక్ట్ తెలం గాణ తో కేసు నమోదు చేయ దం జరిగిందని తెలిపారు. త దుపరి దర్యాప్తు కొనసాగు తుందని వడ్డీ పేరుతో భూము లను రాయించుకుంటున్న వడ్డీ వ్యాపారులకు రైతులు మోడిగే జ్ చేయాలని సూచించారు. లై సెన్సు లేనటువంటి అనధికారి కంగా వడ్డీలు ఇచ్చేటువంటి వ్యాపారుల వద్ద వడ్డీలు తీసు కోకుండా ఉండటం ఉత్తమ ల క్షణం అని తెలిపారు. అధిక వడ్డీ వసూలు చేసే వ్యాపారు లపై కఠిన చర్యలు తీసుకోబడ తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సిఐ డి సాయినాథ్, ఎస్సై వి పురుషో త్తం పాల్గొన్నారు.

# సుంకం చెల్లించని ఎనిమిది మద్యం బాటిల్లా పట్టివేత

గన్ పూర్ చెక్ పోస్ట్ వద్ద మద్యంతో వస్తున్న వ్యక్తితో ఎక్సయిజ్ అధికారు



**బజార్ హత్నూర్, ప్రజా జ్యోతి ఏప్రిల్ 27 :** ఘనపూర్ చెక్ పోస్ట్ తెలంగాణ-మహారాష్ట్ర సరి హద్దు వద్ద శనివారం సాయంత్రం ఇచ్చోడ ఎక్సైజ్ సీఐ %ఇ% సిబ్బందితో వాహనాలను తనిఖీలు నిర్వహిస్తుండగా సుంకం చెల్లించని 8 మద్యం బాటిల్లు పట్టుకున్నారు. బజారత్నూర్ గ్రామానికి చెందిన తోట త్రిశుల్ అనే వ్యక్తి నడుచుకుంటూ మహారాష్ట్ర కు చెందిన నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్( సుంకం చెల్లించని మద్యం) 8 బాటిల్స్ (16 లీటర్స్) తీసుకువస్తుండగా పట్టుకున్నట్లు ఎక్సయిజ్ అధికారులు తెలిపారు. పట్టుబడ్డ మద్యం విలువ సుమారు రూపాయలు 19,200 ఉంటుందన్నారు. పట్టుకున్న మద్యం ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు చెప్పారు.వ్యక్తులు ఎవరైనా సరే మహారాష్ట్రకు చెందిన లిక్కర్ తీసుకువచ్చిన,అమ్మిన కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ,ఎక్సైజ్ ఇన్ స్పెక్టర్ జూల్పి కర్ అహ్మద్లు పేర్కొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా - జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో ఎప్రిల్ 27, (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల సత్వర పరి ష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆది వారం ఒక ప్రకటనలో తెలిపా రు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా నిర్వహిస్తున్న భూ భా రతి చట్టం అవగాహన కార్యక్ర మాలు క్రమంగా ఈ నెల 30 వ రకు కొనసాగనుండడం తో సో మవారం యాపాల్ గూడ, తాంసీ లలో భూ భారతి చట్టం అవగాహన సదస్సులు నిర్వ హించడం జరుగుతున్న దృ ష్ట్యా నేటి సోమవారం (ఈ నెల 28న) జరగాల్సిన ప్రజావాణిని రద్దు చేయడం జరిగిందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి కలెక్టరేట్‌కు రాకూడదని జిల్లా కలెక్టర్‌లో కోరారు.

# ఆటో బైక్ ఢీ ఒకరి మృతి

- మరొకరికి తీవ్ర గాయాలు
- బోథ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ వెంకటేశ్వరరావు



**బోథ్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** బోథ్ మండల కేంద్రంలోని సాయి నగర్ కాలనీ సమీపంలో ఉన్న పెట్రోల్ బంకు వద్ద ఆదివారం ఆటో బైక్ ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందినట్లుగా సిఐ ఏ, వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ బోథ్ నుండి ధన్నూర్ వెళుతున్న మోటార్ సైకిల్ అదిలాబాద్ నుండి బోథ్ కు వస్తున్న ఆటో ఎదురెదురుగా ఢీకొనడంతో మోటార్ సైకిల్ పై ఉన్న ముస్కు రాకేష్ రెడ్డి, ముద్ధం రాజు లకు తీవ్ర గాయాలు అయినట్టు తెలిపారు. దీంతో అక్కడి స్థానికులు, పోలీసులు గాయపడ్డ వారిని అంబులెన్సులో బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం నిర్మల్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో ముస్కు రాకేష్ రెడ్డి మరణించినట్లు పేర్కొన్నారు.

# వరంగల్ సభకు తరలి వెళ్లిన గులాబీ దండు

**-బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే గువ్వల**
**-ఘనంగా నియోజకవర్గంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

నాగర్ కర్నూల్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి ప్రతినిధి)
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ 25వ





ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నాగర్కర్నూల్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీఅధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ఆదివారం మాజీ మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహ గౌడ్, కౌన్సిలర్ రమేష్ రావు, ఖలీల్ పార్టీ శ్రేణులతో కలిసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వరంగల్ సభకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి భారీగా తరలి వెళు న్నామని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. అదేవిధంగా వరంగల్ సభకు వెళ్తున్న పార్టీ శ్రేణులు జాగ్రత్తగా వెళ్లాలని ఆయన సూచించారు. అచ్చంపేటనియోజకవర్గం లోని బల్మూరు వంగూరు మండలాల కెళ్ళి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జెండాలు ఎగరవేసి వరంగల్ సభకు భారీగా తరలి వెళ్లారు. వరంగల్ సభకు వెళ్లిన వారిలో సర్పంచ్ సంఘాల అధ్యక్షుడు బోడకా నాయక్, కౌన్సిలర్లు రమేష్, కు తు బో ద్దీన్, టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు వెళ్లారు.

## డ్రీం ఫోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీధర్ సార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు

మహబూబ్నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) ఏప్రిల్27
మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఆదివారం నాడు డ్రీ%శీ% ఫోర్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీధర్ సార్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 12 రోజుల సైన్స్ శిబిరం నాలుగవ రోజు విద్యార్థులకు చర్చ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. శ్రీధర్ మహిపాల్ రెడ్డి మోటివేషన్ పర్సనాలిటీ డెవలప్మెంట్ గురించి వివరించడం జరిగింది విద్యార్థులకు.






జీవితంలో సక్సెస్ కావడానికి ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో అలాంటి క్యూస్షన్ అవార్స్ అకాడమిక్ ఎక్సలెన్స్ అనే ప్రశ్నలు ఇవ్వడం జరిగింది విద్యార్థులు చాలా చక్కగా రాయడం జరిగింది. జీవితానికి కావలసిన లక్ష్యాలు ఏమిటి మీరు భవిష్యత్తులో ఎదగడానికి కొన్ని సూచనలు పాటిస్తే మీ జీవితంలో సక్సెస్ కావడానికి వీలుగా ఉంటుంది జీవితంలో సక్సెస్ కావాలంటే పులిస్టాప్ ఉండరాదు. అలాంటి జీవితాన్ని ఎంపిక చేసుకొని మీ భవిష్యత్తులో ఉపయోగపడుతుందని సూచించడం జరిగింది. సైన్స్ క్యాంపులో సుమారుగా 110 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఉ పాధ్యాయులు బైలాజికల్ సైన్స్ శ్రావణి , మల్లప్ప, అనురాధ , శేఖర్, తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల వివరాలను తెలపండి

-ఈ నెల 28 నుండి ఇంటింటి సర్వే
-లట్టుపల్లి వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి
తెలంగాణ కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాలు జిల్లా వైద్య



ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఈనెల 28నుండి మేనేల 2 వ తేదీ వరకు మహిళా ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో గ్రామాలలో,గిరిజన తండాల్లో ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల వివరాలను సేకరించనున్నారని లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ టి.ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో త్వరలో క్యాన్సర్ రోగులకు కీమో థెరపీ చికిత్సను ప్రారంభిం చనున్నారని, అందుకు క్షేత్ర స్థాయి సిబ్బంది ఇంటింటికి వెళ్లి క్యాన్సర్ కిమోథెరపి,రేడియోథెరపీ,శస్త్ర చికిత్స చేయించుకున్న వారి వివరాలు మరియు పాలియేటివ్ కేర్ (రోగులకు ఉపశమన సేవలు) అవసరం ఉన్న రోగుల వివరాలు అనగా పక్షవాతం,అనారోగ్యంతో మంచం పై ఉన్న రోగుల వివరాలను సేకరిస్తారు. కావున లట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య పరిధిలో గల గ్రామస్తులు సహకరించి సర్వేకు వచ్చిన వైద్య సిబ్బందికి క్యాన్సర్ రోగుల వివరాలు తెలుపాలని ఆమె కోరారు.

## ఉగ్రవాదాన్ని అంతమొందించాలి

ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ డిమాండ్

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27ప్రజా జ్యోతి
జమ్మూ కాశ్మీర్ పహాల్గంలోని పర్యాటక ప్రదేశాన్ని తిలకించేందుకు వెళ్లిన యాత్రికులపై దాడి చేసిన ఉగ్రవాదులను అంతమొందించాలని నాగర్



కర్నూల్ తాలూకా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భారత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయులకు కొవ్వొత్తులతో నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి శివ,సీనియర్ ఫోటోగ్రాఫర్లు రమేష్,నేతాజీ గౌడ్,ప్రసాద్,శేఖర్,కపిలవాయి రాజు,ఋషిపాగ శ్రీను,రాఘవులు,నాగరాజు అజయ్ దేవగౌడ్ కిషోర్ ఘురాన్,రంజిత్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థానానికి ఎదగాలి

– విశ్రాంత డిజిపి పుట్టపాగా రవీంద్రనాథ్



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి చదువు తో విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలని విశ్రాంత డీజీపీ డాక్టర్.పుట్టపాగా రవీంద్రనాథ్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రం లోని సింగల్ విండో కార్యాలయంలో ఐక్యత సమాజ సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు కు సన్మానం చేసారు.జిల్లాలోని ఇంటర్ లో ప్రతిభ కనбర్చిన విద్యార్థులుకు పుట్టపాగా మహేంద్రనాథ్ స్మారక విద్యా పురస్కారాలు అందజేశారు.మెమంటో శాలువాలు కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్.పుట్టపాగా రవీంద్ర నాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదివి పేద విద్యార్థులు మంచి ర్యాంకులు పొందడం అభినందనీయమన్నారు.తన తండ్రి మహేంద్రనాథ్ విద్యకు ప్రాముఖ్యత ఇచ్చే వారన్నారు.ఇంటర్మీడియట్ నోడల్ అధికారి వెంకటరమణ,ఐక్యత సమాజ సంస్థ ప్రతినిధులు కళ్యాణం నర్సిహ్మా,భగవేణి నర్సింహులు, బాలరాజు, డా.రాఘవులు,న్యాయవాది రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జై సంవిధాన్ యాత్రకు ఏఐసీసీ కార్యదర్శి రాక

చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి): చొప్పదండిలో సోమవారం ఉ దయం 8 గంటలకు జరిగే జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు ముఖ్య అతిథిగా ఏ ఐ సి సి కార్యదర్శి, మాజీ ఎంపి విశ్వనాథన్, శాసన సభ్యులు మేడిపల్లి సత్యం హాజరు అవుతున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు క్యాంప్ కార్యాలయంకు హాజరు కాగలరని కోరారు.

## మినీ డోర్ యూనియన్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి): భారత్ మినిడోర్ యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో చొప్పదండి యూనియన్ అధ్యక్షుడు పాలూరి ప్రసాద్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ గౌరవ అధ్యక్షులు చోక్కల లక్ష్మణ్, కోశాధికారి లంక రవి,ప్రధాన కార్యదర్శి పోగుల రమేష్, ఏ గొల్లపు రాజకుమార్, కొక్కుల కుమార్, చోక్కల రమేష్, అజయ్, ఎండి జాంగిర్,రవి, మన్మోహన్, సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా రక్తదానం



చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి): భారత రాష్ట్ర సమితి 25 సంవత్సరాలు పూర్తిచేసుకుని ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చొప్పదండి బి ఆర్ఎస్ నియోజకవర్గం యువజన విభాగం ఇంచార్జ్ బంధరపు అజయ్ కుమార్ గౌడ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బి ఆర్ఎస్ అంటే ఇంటి పార్టీగా ప్రజలు భావిస్తారని, భవిష్యత్తులో ముఖ్యమంత్రిగా కెసిఆర్ ను చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు.

## హెూటళ్ళలో తినేవారు జాగ్రత్తగా ఉండాలి

- నిబంధనలు పాటించని హెూటళ్ళను సీజ్ చేస్తాం
- ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోజ్



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి హెూటళ్లలో తినేవారు జాగ్రత్తగా ఉండాలని ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోజ్ అన్నారు.నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని పరివార్ ధాభలో ఓ వ్యక్తి బోటి కూర పార్సల్ తీసుకొని ఇంటికి వెళ్లి పార్సిల్ తెరిచి చడాగా అందులో ఎలుక కనిపించిందని ఆ వ్యక్తి తనకు ఫిర్యాదు చేశాడని ఫుడ్ ఇన్స్పెక్టర్ మనోజ్ తెలిపారు.హెూటల్ యజమానులు జాగ్రత్తగా ఉండాలని,హెూటళ్లను ఆకస్మికంగా తనఖీలు చేస్తామని నిబంధనలు పాటించని హెూటళ్లను సీజ్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

## మానవత్వం చాటుకున్న కండక్టర్ రామకోటి



నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27ప్రజా జ్యోతి అచ్చంపేట ఆర్.టి.సి డిపోలో కండక్టర్ గా విధులు నిర్వహిస్తున్న బోడ రామకోటి మానవత్వం చాటు కున్నాడు.అచ్చంపేట నుండి మద్ది మడుగుకు ప్రయాణం చేస్తున్న ప్రయాణికురాలు తన ఫోన్ ను బస్సు లో మరచిపోవడంతో గమనించిన కండక్టర్ బోడ రామకోటి తిరిగి ప్రయాణికురాలికి ఫోన్ ను అప్పగించాడు.ఫోన్ అప్పగించి మానవత్వాన్ని చాటుకున్న కండక్టర్ ను ప్రయాణికులు అభినందించారు.

## వడదెబ్బ తగిలి గుర్తు తెలియని వ్యక్తి మృతి



చొప్పదండి, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి): చొప్పదండి పట్టణంలోని జ్యోతి నగర్ వేబ్రిడ్జ్ వద్ద గుర్తు తెలియని వ్యక్తి వడదెబ్బ తగిలి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. గత శుక్రవారం వడదెబ్బ తగిలి స్పృహ తప్పి పడిపోయి ఉండగా స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు 108 వాహనంలో కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా ఈ వ్యక్తిని ఎవరైనా గుర్తిస్తే సెల్ నెంబర్ 8712670766 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

## ఇందిరమ్మ ఇల్లు నిజమైన పేదవాడికి అందాలి

ఎమ్మార్పీఎస్ జిల్లా యూత్ అధ్యక్షులు కుమారస్వామి

చొప్పదండి, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి): ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్



యువ వికాస్ పథకాలు ఏబిసిడి వర్గీకరణ ప్రకారం దరిద్ర రేఖ కు దిగువ ఉన్న నిరుపేదలకె వర్తింపజేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షుడు దీకొండ కుమారస్వామి ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. అత్యధిక నిరుపేదలైన మాదిగలకు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. పథకాల అమలులో అవకతవకలు జరుగుతున్నాయని, అసలైన పేదలకు దక్కడం లేదని విమర్శించారు. అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ప్రభుత్వ అధికారులను సస్పెండ్ చేయాలన్నారు.నిరుపేదలైన మాదిగలకు ఈ పథకాల్లో అవకాశం దక్కేలా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ తీసుకోవాలని కోరారు.

## క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



సుల్తానాబాద్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన క్యాన్సర్ బాధితుడు బత్తిని మహేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, నిరుపేద కుటుంబం కాగా బత్తిని మహేష్ కుటుం బం బజారున పడకూడద న్నలక్ష్యంతో సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు 85,86 పదవతర గతి చదివిన పూర్వ విద్యా ర్థులు తమ ఔదార్యాన్ని చాటి చెప్పి, బత్తిని మహేష్ కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయంగా 25 వేల రూపా యల ఫిక్స్ డిపాజిట్ బాండును అందజేశారు. ఈ కార్యక్రమంలో మంద శ్రీనివాస్ గౌడ్,కొమురవెల్లి భాస్కర్, ఎండిఆలీమహమ్మద్,నారాయణ బాబు,పల్ల శ్రీనివాస్, ఏకశిల,ఓల్లాల రాజు తది తరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభూ తిమ్మప్ప స్వామి దేవాలయం దర్శించుకున్న ప్రధాన న్యాయమూర్తి

గద్వాల ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల



కేంద్రంలో వెలసిన ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం గద్వాల ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వి.శ్రీనివాస్ దంపతులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికి దేవాలయంలో అర్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి శేష వస్త్రం చరిత్ర పుస్తకాన్ని న్యాయమూర్తికి అందజేశారు.ఈ సందర్భంగా దేవాలయ చరిత్రను అర్చకులు వారికి వివరించారు.కూకట్పల్లి నుండి జోగులాంబ గద్వాల జిల్లాకు బదిలీ అయిన ప్రధాన న్యాయమూర్తి మొదటిసారి దేవాలయానికి రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

**మహబూబ్నగర్ జిల్లా కేంద్రం నుంచి రజతోత్సవ సభకు భారీగా తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు**

మహబూబ్నగర్ బ్యూరో (ప్రజా జ్యోతి) ఏప్రిల్27
మహబూబ్నగర్ జిల్లా కేంద్రం నుంచి భారీ ఎత్తున బిఆర్ఎస్ 25వ ఆవిర్భావ సభకు తరలి వెళ్లారు జిల్లా కేంద్రంలో మండల కేంద్రాల్లో వివిధ గ్రామాలలో ఆదివారం నాడు బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ నిర్వహించి వరంగల్ బహిరంగ సభకు బయలుదేరారు అనంతరం పలువురు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటయి





25 సంవత్సరాలు పూర్తి కావాల్సి వస్తుందని వారు తెలిపారు. అందుకే జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రాల నుంచి వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున వరంగల్ బహిరంగ సభను విజయవంతం చేయడానికి అందరు కలిసికట్టుగా బయలుదేరారని వారు తెలిపారు. పద్మావతి కాలనీలో వార్డు సభ్యులందరూ జెండా ఎగరవేసి కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కార్యదర్శిలు రూడవత్ రమేష్ నాయక్. వైస్ చైర్మన్ సద్గురు సేవాలాల్ మహారాజ్ కమిటీ ఈ ఎక్స్ ఎస్ ఎల్ ఎన్ ఎస్ టెంపుల్ బోర్డు నెంబర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులు గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వరంగల్ సభకు బయలుదేరిన నాయకులు

అడ్డాకుల. ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి)
బి.ఆర్.ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ లో నిర్వహించిన భారీ బహిరంగ సభకు ఆదివారం అడ్డాకుల మండలంలోని వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. సభకు బయలుదేరేముందు గ్రామాలలోని



బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తాడూర్ మండల ఫోటోగ్రాఫర్ల అధ్యక్షుడిగా సూర్యపాకల బాలు

నాగర్ కర్నూల్, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి ):
తాడూరు మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కార్య వర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఆదివారం



తాడూరు మండల కేంద్రంలో ఏర్పా టు చేసిన సమావే శంలో మండల ఫోటో గ్రాఫర్ ల ఆధ్వర్యంలో జరిగి న ఈ ఎన్నికలో నూతన అధ్యక్షుడిగా సూర్య పాకుల బాబు, ఉపాధ్యక్షుడిగా ఎండి.నయీమ్,కార్యదర్శిగా జక్కా మల్లేష్ ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో ఫోటోగ్రాఫర్లు శివ,మొహమ్మద్, రామచందర్,గుమ్మకొండ బాలు, గడ్డం రవి,షబ్బీర్,అంతటి బాలు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి దొడ్డు వడ్లకు కాంటాలు నిర్వహించాలి

• దొడ్డు వడ్లకు మిల్లులు అలాట్మెంట్ చేసి రైతులను సకాలంలో ఆదుకోవాలి..• పర్వతగిరి మార్కెట్ యార్డులో దొడ్డు వడ్లు పండించిన రైతన్నల ఆవేదన..



**పర్వతగిరి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** పర్వతగిరి మండల కేంద్రంలోని మార్కెట్ యార్డ్ యందు నవచైతన్య సంఘం ఐకెపి ఆధ్వర్యంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ఈనెల 18న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే. నాటి నుండి కేవలం సన్న వడ్లను మాత్రమే కొనుగోలు చేస్తూ కాంటాలు నిర్వహిస్తున్నారని, దొడ్డు వడ్లను కాంటాలు నిర్వహించకుండా పట్టించుకోవడంలేదని రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. 1010 రకం వరి ధాన్యాన్ని పండించామని, తాలు లేకుండా, తేమ శాతాన్ని చూసుకున్న తర్వాతనే కళ్ళం నుండి మార్కెట్ యార్డ్ యందు దాదాపు 2500 బస్తాల వరకు నిలువ చేసుకొని ఉన్నామని, అకాల వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఒకవేళ వర్షాలు భారీగా కురిస్తే చేతికొచ్చిన వరి ధాన్యం తడిసి ముద్ద అవుతుందని భయభ్రాంతులకు గురవుతున్నామని, ఐకెపి వారు ఇచ్చిన నల్ల పరదాలను కప్పుకొని భద్రపరచామని, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి దొడ్డు వడ్లు కొనుగోలు కేంద్రాలకు మిల్లులను అలాట్మెంట్ చేసి సకాలంలో రైతులను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

**ఏపిఎం తోట కృష్ణమూర్తి వివరణ:** ఈ విషయంలో ఐకెపి ఎపిఎం తోట కృష్ణమూర్తిని వివరణ కోరగా ప్రస్తుతానికి సన్న వడ్లకు మాత్రమే మిల్లులు అలాట్మెంట్ అయ్యాయని, దొడ్డువడ్లకు మిల్లు అలాట్మెంట్ అయిన వెంటనే కాంటాలు నిర్వహిస్తామని, మండల కేంద్రంతో పాటు అన్నారం షరీఫ్ గ్రామంలో కూడా రైతులు దొడ్డు వడ్లను కంటాలు వేయాలని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డు వండ్లు పండించిన రైతులు అక్కల కిష్టయ్య, కొమ్ము శ్రీనివాస్, ఫైండ్ల రవి, సకినాల విజయ్ కుమార్, వర్దినేని పాపారావు, చీదురు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర & రాష్ట్ర ప్రభుత్వాలు ఆపరేషన్ కాగర్‌ను వెంటనే నిలిపివేయాలి

సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి బుర్కా బుచ్చిరాములు



**కొత్తగూడ ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :** చత్తీస్ ఘడ్ – తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట గత నాలుగైదు రోజులుగా యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తున్నది. ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారు. ఇప్పటికీ హెలికాప్టర్స్, డ్రోన్ ల ద్వారా దాదాపు 20 వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేయగా, ప్రతిరోజు ఎన్కౌంటర్స్ జరుగుతున్నాయి.గత రాత్రి నుండి పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో 40 మందికి పైగా మావోయిస్టులు, ఆదివాసీలు హతమైనట్లు ప్రసార, ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ అడవులన్నీ బాంబుల మోతలతో తల్లడిల్లుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని వెంకటాపూర్, వాజేడు, ములుగు ప్రాంతాల్లో నూ వేలాదిగా పోలీసు బలగాలు మోహరించి ఉన్నాయి. కర్రెగుట్ట పై ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రెండు బేస్ క్యాంపుల నుండి ఇటు తెలంగాణ, అటు చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లోని అడవి ప్రాంతాల్లో ముఖ్యంగా ఆదివాసులను వందలాదిగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమాయకులైన వీరిని కాల్చి చంపి మావోయిస్టులుగా చిత్రించే ప్రమాదం ఉన్నది. కర్రెగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కొత్తగూడ మండలకమిటీ డిమాండ్ చేస్తున్నది. మావోయిస్టులు ఇటీవలి కాలంలో శాంతి చర్చలకు తాము సిద్ధమని పదే పదే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించకుండా మొండిగా వ్యవహరిస్తున్నది. పైగా నేడు కర్రేగుట్ట అడవుల్లో ఏనాడు లేని విధంగా నరమేధాన్ని కొనసాగిస్తున్నది. దేశ వ్యాపితంగా మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలని మేధావుల, ప్రజాస్వామిక, ఆలోచనా పరుల నుండి పెద్ద ఎత్తున డిమాండ్ ముందుకొస్తున్న వాస్తవాన్ని ఇప్పటికయినా గుర్తేరిగి చర్చలకు కేంద్రం ముందుకు రావాలని మా పార్టీ డిమాండ్ చేస్తున్నది. వెంటనే కర్రెగుట్ట బేస్ క్యాంపులను ఎత్తివేయాలని కోరుతున్నది. ఈరోజు జరిగిన నిరసన కార్యక్రమంలో బూర్క బుచ్చిరాములు,యుగేందర్, సోమయ్య, సురేందర్, నర్సక్క,ప్రభాకర్, పూర్ణ చందర్,జామ్లు, రాజా, శంకర్, రాంసింగ్,వీరన్న పాల్గొన్నారు.

# యువతకు ఉద్యోగాల కల్పనే ప్రజా ప్రభుత్వ ధ్యేయం



- నిరుద్యోగుల పక్షాన నిలబడాలనే ఉద్దేశంతో ఈ మెగా జాబ్ మేళా.
- ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి..
- భూపాలపల్లిలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎమ్మెల్యే జీఎస్సార్..



**భూపాలపల్లిటౌన్ ప్రజా జ్యోతి, ఏప్రిల్ 27 :** రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగావకాశాలను కల్పించడమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు భూపాలపల్లి లోని పుష్ప గ్రాండ్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమంలో టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, టాస్క్ ప్లేస్ మెంట్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే లతో కలిసి ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా సరస్వతీ దేవి చిత్రపటం వద్ద ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ,పదో తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్ చదివిన నిరుద్యోగ యువత దాదాపుగా రాష్ట్రంలో 25 నుంచి 30 లక్షల వరకు ఉంటారని అన్నారు. నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోనూ ఉద్యోగావకాశాలను కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళా యువత కెరీర్ కు ఎంతో దోహదపడుతుందని అన్నారు. 80కి పైగా వివిధ కంపెనీలు ఈ జాబ్ మేళాలో పాల్గొని నైపుణ్యాలను బట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ముందుకు రావడం,అభినందనీయమన్నారు. జాబ్ మేళా ద్వారా ఉద్యోగ అవకాశాలను నిరుద్యోగ యువత, అందిపుచ్చుకోవాలన్నారు. భవిష్యత్? అంతా డిజిటల్ యుగంగా మారబోతోందని తెలిపారు. ఈనేపథ్యంలో వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువతలో సాంకేతిక నైపుణ్యం పెంపొందించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువత ఉద్యోగావకాశాలను అందిపుచ్చుకునేందుకు నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం హైదరాబాద్?లో స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. స్కిల్ యూనివర్సిటీ అనేది దేశంలో మరెక్కడా లేదని అన్నారు. సమీప భవిష్యత్‌లోనే అన్ని జిల్లాల్లో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. రాష్ట్ర ప్రగతిలో యువత భాగస్వామ్యం కావాలన్నారు. ఒక్క ప్రభుత్వ ఉద్యోగానికి దాదాపు మూడు వేల మంది వరకు పోటీ పడుతున్నారని, మిగతావారు నిరాశ పడుతున్నారని అన్నారు. రాష్ట్ర యువత భవిష్యత్తు పట్ల పరిశ్రమలను తీసుకువచ్చి తద్వారా లక్షలాదిమందికి ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో ఈరోజు మెగా జాబ్ మేళాను ఏర్పాటు చేసినట్లు, ఈ జాబ్ మేళా నిరంతరంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులోనూ ప్రతి ఆరు నెలలకొకసారి ఈ రకమైన జాబ్ మేళాలు భూపాలపల్లిలో నిర్వహిస్తామని, వేలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఎంపికైన నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వడం, శిక్షణ పొందిన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా కృషి చేస్తామన్నారు. నిరుద్యోగ యువత ఆయా గ్రామాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మెగా జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు ఆఫర్ లెటర్లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, టాస్క్ సీఈవో శ్రీకాంత్ సిన్హా, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే చేతుల మీదుగా అందజేశారు.

# రజతోత్సవ సభకు భారీగా తరలి వెళ్ళిన గులాబి సైన్యం

– గ్రామ గ్రామాల నుంచి కదిలిన గులాబి దండు – గులాబీమయమైన ఊరూవాడా



**కోడకండ్ల రూరల్, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి):** గులాబీ జాతరకు ఊరూవాడా జాతరాల కనిపించింది. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఆదివారం అట్టహాసంగా జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ జాతరకు లక్షలాదిగా అన్నివర్గాల ప్రజలు తరలివెళ్లారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ రజతోత్సవ జోష్ ఒక రేంజ్ లో కనిపించింది. కేసీఆర్ కటౌట్లు, ఫ్లెక్సీలతో పల్లెలు, పట్టణాలు గులాబీ వర్ణం పులుముకున్నాయి. కూడళ్లన్నీ గులాబీ వర్ణపు వెలుగుల్లో కాంతులిల్లాయి.రా ష్ట్రంలో ఎక్కడికెళ్లినా గులాబీ జాతరపై ఆసక్తికర చర్చ జరిగింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రసంగంపై యావత్తు తెలంగాణ ప్రజానీకం ఉత్కంఠగా ఎదురు చూశారు.బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా ఆదివారం ఉదయం ముఖ్యకూడళ్లు, చౌరస్తాల్లోము స్తాబుచేసిన జెండా గద్దెల వద్ద గులాబీ జెండాను కోడకండ్ల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సిందే రామోజీ రావు ఆవిష్కరించారు. గులాబీ కండువాలు ధరించి వాడవాడలా ర్యాలీలు తీశారు. అనంతరం గులాబీ జెండాలు, ఫ్లెక్సీలతో అలంకరించిన వాహనాల్లో ఎల్కతుర్తి సభకు బయలుదేరి వెళ్ళారు.జనగామ జిల్లా కోడకండ్ల మండలం నుంచి 21 గ్రామ పంచాయతీల నుంచి ప్రజలు, కార్యకర్తలు,కేసీఆర్‌పై గౌరవం, ఇంటిపార్టీపై అభిమానంతో రైతులు, సాధారణ ప్రజలు ఎందరో సభకు బయలుదేరి వెళ్ళారు.తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27న టీఆర్ఎస్ ఏర్పాటైంది. కేసీఆర్ నాయకత్వంలో అలుపెరుగని ఉద్యమంతో తెలంగాణ రాష్ట్రం సాధించింది. పదేండ్ల సుపరిపాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిపింది. ఆ తర్వాత బీఆర్ఎస్‌గా మారింది. బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రస్తుతం కీలక సందర్భం వచ్చింది. 14 ఏండ్ల ఉద్యమం, పదేండ్ల సుపరిపాలన, 16 నెలల సమర్థ ప్రతిపక్ష పాత్ర.. అన్నింటి మేళవింపుగా బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ ఎల్కతుర్తిలో ఘనంగా జరగగా బీఆర్ఎస్ ప్రస్థానంలో కీలకమైన ఈ మహాసభకు పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అదేనుసారం కోడకండ్ల మండలంలోని 21 గ్రామపంచాయతీ అయిన కోడకండ్ల, రామవరం, పాకాల, ఎడునూతుల, రంగాపురం, నర్సింగా పురం, రెగుల, హక్యా తండా, కడగుట్ట తండా, జిబి తండా, నిలిబండ తండా, ఎంసీ తండా,సిఎం తండా, రామన్నగూడెం, బోడోనికుంట తండా, పెద్దా బాయి తండా, లక్ష్మకపల్లి, మొండ్రాయి, గిర్ని తండా, రామేశ్వరం,పొలకొండ గ్రామాల నుంచి 25000 మంది గులాబి శ్రేణులు అభిమానులు పెద్ద ఎత్తున బోలోరాలు, డిసియంలు, కార్లు, ఆటోలు, బస్సులలో సభకు భారీగా తరలి వేళ్లి విజయవంతం చేశారు.



## బారాస సభకు భారీగా తరలిన గులాబీ శ్రేణులు

**వెంకటాపురం,ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం బిఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎల్కతుర్తిలో ఆదివారం నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు మండలంలోని బారాస శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.గులాబీ పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నరసింహమూర్తి,మండల అధ్యక్షులు గంప రాంబాబు ఆధ్వర్యంలో వెంకటాపురం పట్టణంలోని శివాలయం నుండి నాయకులు,కార్యకర్తలు భాజా,భజంత్రీలతో భారి ఊరేగింపుగా బయలుదేరి ఆర్టీసీ బస్టాండ్ కూడలిలో నూతనంగా నిర్మించిన పార్టీ దిమ్మ వద్దకు చేరుకొని బిఆర్ఎస్ జెండాను ఎగరవేశారు.జై తెలంగాణ,జై కేసీఆర్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మండలంలోని 18 పంచాయతీల నుండి కార్లు, బస్సులు, టాటామ్యాజిక్ ల్లో వందలాది కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి వరంగల్ సభకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వేల్పురి లక్ష్మీనారాయణ,జాగర శాంతమూర్తి, జాగర శివాజీ, ముదుంబా శ్రీనివాస్, అధికార ప్రతినిధి దర్రా దామోదర్, మాజీ సర్పంచ్ లు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు.



# కారు బేజారు, కారు దిగి కాంగ్రెస్ గూటికి చేరుతున్న నాయకులు

– నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి
– పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి అడుగులు



**రాయపర్తి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి :** ఆదివారం తొర్రూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రాయపర్తి మండలం, కిష్టపురం గ్రామానికి చెందిన,నేతాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు, పలువురు తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమాల పట్ల ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరుతున్న వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గిర్క అశోక్, కెమ్మడి రమేష్, కొట్టం సంపత్, కొట్టం రామ్ రెడ్డి, గిరుకత్తుల హరీష్, కెమ్మిడి అరవింద్, జంపాల యాకయ్య, గుజ్జ మహేష్, చెవురబోయిన రాజు, ఎర్ర వెంకన్నలు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమల పట్ల ఆకర్షితులమై నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్టీలో చేరీన్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమల పట్ల ఆకర్షితులై ప్రజలు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలిపారు, నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పనిచేస్తున్నారని, రానున్న స్థానిక సంస్థల ఏన్నికలలో అందరం కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గంలోని అన్ని స్థానాలనూ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని అన్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన స్వల్పకాలంలోనే అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రారంభించిందని,నాయకులు అందరూ ప్రజా ప్రభుత్వం చేపడుతున

# రాయపర్తి మండలంలో ఘనంగా బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గ్రామ గ్రామాన గులాబీ జెండాల ఆవిష్కరణలు



**రాయపర్తి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆదివారం రాయపర్తి మండల కేంద్రంలో బీఆర్ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలోతెలంగాణ కోసమే పుట్టిన పార్టీ. తెలంగాణ కోసం ఉద్యమించిన పార్టీ తెలంగాణను సాధించిన పార్టీ పదేండ్లు తెలంగాణను అభివృద్ధి చేసిన పార్టీ ఉద్యమ నాయకుడు కేసీఆర్ నాయకత్వంలో, తెలంగాణే జెండాగా తెలంగాణే ఎజెండాగా నిలిచి గెలిచిన పార్టీ బీఆర్ఎస్. ఆదివారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండా ఎగురావేసి పార్టీ శ్రేణులకు, ప్రజలకు బీఆర్ఎస్ రజతోత్సవ శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి గ్రామం మాల కాలనీ అధ్యక్షులు బళ్లెం యాదగిరి, ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిలుగా పాల్గొన్న వారు బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులుమునవత్ నర్సింహా నాయక్, బీఆర్ఎస్ జిల్లా పార్టీ నాయకులు జపరుపాటి శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ ప్రధాన కార్యదర్శి చందు రామ్, మండల పార్టీ నాయకులు చిన్నల ఉప్పలయ్య, ఎండీ అక్బర్, ఐత కుమార్ గ్రామ యూత్ అధ్యక్షులు చందు సతీష్ యూత్ నాయకులు ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి,పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాకు పెద్ద ఎత్తున తరలిన యువతియువకులు

• మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,



**టేకుమట్ల ఏప్రిల్ 27 ప్రజాజ్యోతి న్యూస్ :** నిరుద్యోగులకు ఉపాధి కల్పించిఆర్థికభరోసాను అందించడమేలక్ష్యంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోప్రజాప్రభుత్వం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమం లో పెద్దఎత్తున యువతీ,యువకులు పాల్గొనడంలో ముఖ్యపాత్ర పోషించిన అన్నిశాఖలఅధికారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.మండలం నుంచి యువతీ యువకులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్సు ఇతర వాహనాల్లో తరలివెల్లినా యువతి యువకులకు ఆల్ ది బెస్ట్ చెప్పినారు.ప్రభుత్వం వివిధ కంపెనీలతో కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను పొంది తల్లిదండ్రులకు ఆర్థిక భరోసానివ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గునిగంటి మహేందర్,మాజీ ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు సంగీ రవి,వంగ నరేష్,యూత్ కాంగ్రెస్ నాయకుడు యశ్వంత్, ఎంపీఓ సురేష్,ఏఎస్ఐ అమరేందర్ రెడ్డి,కుమారస్వామి కార్యదర్శి అడగాని సాంబశివరావు, సురేష్,ప్రవీణ్,ప్రభుత్వ అధికారులు కాంగ్రెస్ పార్టీనాయకులు యువతి,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం అందించిన చేయూత ఫౌండేషన్ సభ్యులు



**రాయపర్తి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనికి చెందిన ఐత పాపిడికాయల మమత ఇటీవల కాలంలో అకాల మరణం చెందగా మమత బిడ్డలను (పసిపిల్లలను ) చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించి 5,000 ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించదాము జరిగింది. ఈ కార్యక్రమంలో చేయూత ఫౌండేషన్ ప్రతినిధులు ఐత సంపత్ మరియు నల్ల యాకయ్య పిరని యాకయ్య ,ఐత ఏరగాల బాబు ఐత రాజు మిషన్ చంద్రయ్య ఐత అంజయ్య ఐత శ్రీనివాస్, ఐత మల్లేష్, నల్ల మహేందర్తతితరులు పాల్గొన్నారు.

# దేవుని దయతో 'మాకుల' జాతర విజయవంతం

– సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు – ఆలయ ఈఓ కలకోట వేణుగోపాల్



**మరిపెడ, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** కోరిన కోర్కెలు తీర్చిభక్తుల కొంగు బంగారంగా భాసిల్లుతున్న శ్రీ మాకుల శ్రీ వేంకటేశ్వరస్వామి జాతర దేవుని దయతో విజయవంతమైందని మాకుల వేంకటేశ్వరస్వామి దేవస్థాన ఈఓ కలకోట వేణుగోపాల్ అన్నారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ జాతరను అందరి సహాయ సహకారాలతో విజయవంతం చేయగలిగామని, జాతర ఏర్పాట్లు, నిర్వహణ సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. విధి నిర్వహణలో సహకరించిన పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, ఆరోగ్య, విద్యుత్ తదితర శాఖల అధికారులు, సిబ్బందితో పాటు పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయా శాఖల అధికారులు, సిబ్బంది, పూజారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా జారత విజయవంతం చేశారని తెలిపారు.జాతర విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఉగ్రవాదులను మట్టి కల్పించాలి..

ఆత్మకూరులో గ్రామ పంచాయితీ ఉద్యోగుల కొవ్వొత్తుల ర్యాలీ..







**ఆత్మకూరు, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి) :** అమాయకులైన హిందువులను మతం గుర్తించి మరీ.. హతమార్చిన ఉగ్రవాదులను మట్టి కల్పించాలని తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వైజర్ పోరెడ్డి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం ఆత్మకూరు లో గ్రామ పంచాయితీ ఉద్యోగుల కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగ రవీందర్, తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ పిలుపుమేరకు పహాల్గం నందు జరిగిన ఉగ్రవాదుల దాడిలో హిందువులను చంపినందుకు నిరసనగా ఆదివారం ఆత్మకూర్ మండలం లో కొవ్వొత్తుల ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అడ్వైజర్ పోరెడ్డి మల్లారెడ్డి, రాష్ట్ర ఆర్గనైజర్ వడ్డేపల్లి రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షులు మడిపల్లి కుమారస్వామి, ఆత్మకూరు మండల అధ్యక్షులు నరేష్, జనరల్ సెక్రెటరీ రామచందర్, సెక్రెటరీ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు రాజేశ్వర్, ప్రధాన కార్యదర్శి రాజు, గ్రామపంచాయతీ ఉద్యోగులు సారంగం రాజు, నరసింహస్వామి, బాబు, అశోక్, రాజు, ప్రసన్న, పూలమ్మ, ప్రమీల, ఆత్మకూరు నీరుకుల్లా పెద్దాపూర్ కామారం గూడెప్పాడు గ్రామాల సిబ్బంది పాల్గొన్నారు.

## రజతోత్సవ వేడుకలకు భారీగా తరలివెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులుః నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్నకోటిరెడ్డి

నిడమనూరు ,ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి)ః
నందికొండ మున్సిపాలిటీ, పైలాన్,హిల్ కాలనీ , నిడమానూరు బిఆర్ఎస్ పార్టీ 25





ఏళ్ల రజతోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ మంకెన చిన్న కోటిరెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తదనంతరం వరంగల్‌లో జరగనున్న బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో మాజీ బిఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రమేష్ జీ,జిల్లా మైనార్టీ నాయకులు సయ్యద్ మక్సుద్,యువ నాయకులు ముని నాయక్,లక్ష్మణ్ నాయక్,చంద్ర మౌళి నాయక్,రామస్వామి, అర్జున్ నాయక్,శివ, షరీఫ్,అన్వర్,మహేష్,హనుమంతు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,యువకులు, తదితరులు, పాల్గొన్నారు.

## కెసిఆర్ సభకు భారీగా తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

చింతపల్లి ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)
వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు చింతపల్లి మండలం గడియగౌరారం గ్రామం నుండి భారీగా తరలి వెళ్లారు. అంతకు ముందు గ్రామంలోని ర్యాలీ



నిర్వహించి వ్యాపారవేత్త వరికుప్పల వెంకట్రాములు బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేశారు.అయన మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొంది అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభతో కాంగ్రెస్ పార్టీ ఖతం కావడం కాయమన్నారు. అనంతరం వాహనాల్లో సభకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మజీ ఎంపిటిసి జక్కుల వెంకటయ్య, ప్రకముక వ్యాపారవేత్త వరికుప్పల వెంకట్రాములు,ఉజ్జిని రఘురామ రావు,తంగేళ్ల శ్రీనివాస్,ఎస్.కె జానీ, వీ. పాపయ్య, గండికోట ఇదయ్య,నడిపల్లి మహేష్, తంగేళ్ల గిరి, తదితరులు పాల్గొన్నారు

## సారే రావాలి.... గులాబీ జెండా ఎగరాలి

ఊరూరా గులాబీ పండుగ
పల్లెల్లో ఎగిరిన గులాబీ జెండా
వరంగల్ కు భారీగా తరలిన గులాబీ దండు

తుంగతుర్తి, ఏప్రిల్ 27,(ప్రజా జ్యోతి):
రజతోత్సవ వేళ ఊరూరా గులాబీ పండుగ వాతావరణం నెలకొంది. బిఆర్ఎస్ పార్టీ





రజతోత్సవ సందర్భంగా ఆదివారం తుంగతుర్తి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య గులాబీ జెండా ఎగుర వేయగా పాటు అన్ని గ్రామాలలో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను ఆయా గ్రామాల అధ్యక్షులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తున్నదని, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడమే ఈ ప్రభుత్వానికి సరిపోతున్నదని ఎద్దేవా చేశారు. రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేసే దిక్కే లేదని ధ్వజమెత్తారు. అనంతరం వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గ్రామ శాఖ అధ్యక్షుల ఆధ్వర్యంలో గులాబీ శ్రేణులు భారీగా కదిలారు. మండలంలోని అన్ని గ్రామాల నుండి ర్యాలీ నిర్వహించిన అనంతరం వాహనాల్లో తరలి వెళ్లారు. కెసిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి... గాదరి కిషోర్ నాయకత్వం వర్ధిల్లాలి, సారే రావాలి.. గులాబీ జెండా ఎగరాలి అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ వ్యతిరేకతతో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా భారీ మెజార్టీ తో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని తెలిపారు.

# పేదింటి విద్యాకుసుమం

### వృత్తి విద్య కోర్సులో రాష్ట్రస్థాయి ర్యాంకు

మునుగోడు ఏప్రిల్27 ప్రజా జ్యోతి న్యూస్ :
మునుగోడు మండల కేంద్రానికి చెందిన పేదింటి విద్యా కుసుమం దుబ్బ సాయి శ్రీ వర్షిత్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల కళాశాలలో వృత్తి విద్య కోర్సును పూర్తిచేసి 991/1000 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో నిలిచారు.ఈ నెల 25వ తారీఖు శనివారం రోజున హైదరాబాదు తెలంగాణ టూరిజం ప్లాజా లో ఏర్పాటు చేసిన



వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ హైదరాబాద్ వారు ఇంటర్మీడియట్ ప్రతిభ పురస్కారాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా విద్యార్థిని,విద్యార్థులకు ప్రతిభ పురస్కారంతో పాటు పదివేల రూపాయల నగదు చెక్కులను అందజేశారు.సుమారు 200 మంది విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించినందుకు ఆయన ప్రతి ఒక్కరికి శుభాభినందనలు తెలిపారు.విద్యార్థి దశ నుండే చదువు మీద ఆసక్తి ఉంటే ఎన్నో ఉన్నతమైన పదవులను ఛేదించవచ్చని అత్యున్నతమైన పదవులు కూడా సాధించవచ్చని విద్యార్థులకు సూచన చేశారు. ప్రస్తుత 2024-25 విద్యా సంవత్సరం 84 శాతం పై చిలుకు బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు సాధించారని ఈ ప్రతిభకు కారణం



ఉపాధ్యాయులేనని వారిని పొగడారు.ఈ కార్యక్రమంలో సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శ్రీధర్, టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్మిత సబర్వాల్ ఐఏఎస్,బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలా మాయాదేవి ఐఏఎస్,బీసీ గురుకులాల సెక్రటరీ సైదులు,మహాత్మ జ్యోతిబాపూలే కళాశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాలవర్షం తడిసిన ధాన్యం రైతులకు తప్పని కష్టం

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)
ఆకాలవర్షంతో మార్కెట్ సెంటర్లలో తడిసిన ధాన్యం రైతులకు కష్టలు తప్పడం లేదు. భూదాన్ పోచంపల్లి మండల వ్యాప్తంగా మార్కెట్



యార్డుల్లో పోసిన వరి ధాన్యాన్ని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం రోజున మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడం జరిగింది.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేరుకు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని కానీ నేటికీ ధాన్యాన్ని తూకం వేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే మార్కెట్ యార్డుల్లో ధాన్యం సగం నిలువ ఉన్నదని మిగతా రైతులు ధాన్యం తెచ్చి మార్కెట్ యార్డుల్లో పోసేందుకు వీలులేదని అన్నారు. ఆదివారం కురిసిన అకాల వర్షం కారణాలుగా ధాన్యం మొత్తం మార్కెట్



యార్డుల్లో తడిసి ముద్దయిందని వెంటనే మార్కెట్ యార్డుల్లో ఉన్న ధాన్యాన్ని తూకం వేయాలని రైతులకు కొనుగోలు కేంద్రాలు మొత్తం పూర్తయ్యే వరకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు సిపిఎం నాయకులు మల్లారెడ్డి రైతులు రాజగోపాల్ రెడ్డి ధనజ వెంకటేష్ లింగస్వామి దేవల అంజిరెడ్డి రైతులు పాల్గొన్నారు.

## విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం

చండూరు ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):
చండూరులో స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఆదివారం నాడు శ్రీ శ్రీనివాస హాస్పిటల్స్ మరియు హైదరాబాద్ మల్టీ





స్పెషాలిటీ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో గాంధీజీ విద్యాసంస్థల సహకారంతో నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో 400 మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మెడిసిన్స్ ను అందించారు. ఈ వైద్య శిబిరంలో నొప్పులు, ఎముకల జాయింట్స్, బిపి, షుగర్, కిడ్నీ మరియు స్త్రీల వ్యాధుల విభాగాలకు సంబంధించినటువంటి ప్రసిద్ధమైనటువంటి వైద్యులు విచ్చేసి పరీక్షలు నిర్వహించి, సలహాలు సూచనలు అందించి, ఉచితంగా మందులను అందజేశారు. అదేవిధంగా రక్తపోటు తనిఖీలు, షుగర్ పరీక్షలు, డెన్సిటీ టెస్ట్ లను ఉచితంగా నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరం అద్భుతమైన విజయాన్ని సాధించి, 400 మందికి విలువైన ఆరోగ్య సేవలు అందించింది. ఇలాంటి మంచి కార్యక్రమంను ప్రజలకు నిర్వహించినందుకు గాను శ్రీనివాస హాస్పిటల్ మరియు హైదరాబాద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ యాజమాన్యాన్ని ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ విద్యా సంస్థలు మరియు గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మరియు రైస్ మిల్ అసోసియేషన్ నల్గొండ తాలూకా సెక్రెటరీ తేలుకుంట్ల శ్రీనివాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎముకల స్పెషలిస్ట్ డాక్టర్ ప్రదీప్ రెడ్డి, జె. నరేందర్ రెడ్డి, నొప్పుల స్పెషలిస్ట్ డాక్టర్ గంగాధర్, యూరాలజీ స్పెషలిస్ట్ డాక్టర్ నిషిత్ రెడ్డి, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మారుతీ రావు , ఫిజియోథెరపీ డాక్టర్ సౌమ్య, ఫార్మసిస్టు వెంకట్ రెడ్డి, గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ముషరఫ్, పావని, మౌనిక, కృష్ణయ్య, వెంకటేశ్వర్లు, నాగరాజు, ఆంజనేయులు, విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన చెందొద్దు.. ప్రతి గింజను కొంటాం

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- వ్యవసాయ మార్కెట్ లో తడిసిన ధాన్యాన్ని పరిశీలన

చౌటుప్పల్,ఏప్రిల్ 27 ( ప్రజా జ్యోతి ) :
అకాల వర్షం తో తడిసిన ధాన్యం గురించి రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రతీ గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం అకాల వర్షానికి చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ లో తడిసిన ధాన్యాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం ధాన్యం కొనుగోలు ఎలా జరుగుతున్నాయాని ఎంఆర్ఓ హరికృష్ణ,మార్కెట్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు ఎవరు కూడా అధైర్య పడొద్దన్నారు. అన్నదాతలు నష్టపోకుండా అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేన రెడ్డి, డైరెక్టర్లు గౌస్ ఖాన్,సప్పిడి సంజీవ రెడ్డి, పబ్బు శ్రీకాంత్, రాజి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, రైతులు, నాయకులు పబ్బు రాజు గౌడ్,సూర్వి నరసింహా గౌడ్, బోయ దేవేందర్, బక్క శ్రీనాథ్, రాచకొండ భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.





## బి ఆర్ ఎస్ పార్టీ యూత్ వింగ్ లీడర్ సయ్యద్ ఆమెర్ ఆధ్వర్యంలో చలో వరంగల్ కు బయలు దేరిన నాయకులు

భువనగిరి,ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి)
బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కెసిఆర్,తలపెట్టిన చలో వరంగల్ రజతోత్సవ సభకు భువనగిరి,నియోజకవర్గం మాజీ,ఎమ్మెల్యే పైళ్ల శేఖర్,రెడ్డి నేత్రుత్వంలో,భువనగిరి యూత్ వింగ్ నాయకులు సయ్యద్, ఆమెర్,ఆకాష్,ఆధ్వర్యంలో, కార్యకర్తలతో కలిసి చలో వరంగల్ సభ కు బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ కెసిఆర్ పార్టీ స్థాపించి,25వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇప్పటివరకు ఇంత పెద్ద మహా సభ నిర్వహించలేదని అన్నారు.ఈ మహాసభ లో వచ్చిన,లక్షలాది జనం చూసి కాంగ్రెస్ ప్రభుత్వం లో వణుకు పుడుతుందని,ఇప్పటికిప్పుడు ఎన్నికలు



పెడితే,తమ పరిస్థితి ఏందని కాంగ్రెస్ పార్టీ అయోమయం లో ఉందని అన్నారు.రాష్ట్రమంతా కెసిఆర్ ఏం మాట్లాడుతాడు రాష్ట్ర ప్రజలకు ఎటువంటి సందేశం ఇస్తాడని ఎదురు చూస్తుందని అన్నారు.ఏది ఏమైనప్పటికీ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన అస్తవ్యస్తంగా తయారైందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని, రాష్ట్రంలో రాబోయేది మళ్లీ బిఆర్ఎస్,పార్టీయేనని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు,ఇచ్చిన హామీల అమలుపై, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించి ప్రజలకు న్యాయం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఎండీ ఫయాజ్ శ్రీకాంత్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓరుగల్లుకు భారీగా తరలిన "గులాబీ దండు"

### పల్లెల్లో పట్టణంలో ఎగిరిన గులాబీ జెండా

భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)
బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలలో భాగంగా భూదాన్ పోచంపల్లి పల్లెల్లో పట్టణంలో గులాబీ పండుగ వాతావరణం నెలకొంది. ఆదివారం రోజున





రజతోత్సవ వేడుకలు పురస్కరించుకుని మండల పట్టణ కేంద్రంలో పార్టీ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి సీత వెంకటేష్ గులాబీ జెండా ఎగుర వేశారు. అలాగే అన్ని గ్రామాలలో పార్టీ జెండాను ఆయా గ్రామ శాఖ అధ్యక్షులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నేడు వరంగల్ జిల్లాలో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు దేశంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. అనంతరం ఆయన జెండా ఊపి ర్యాలీని ప్రారంభించడంతో భారీ ర్యాలీతో ఈ సభకు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్ళారు.

## రాజరాజేశ్వరి ఆలయ నూతన ట్రస్ట్ బోర్డు కోసం దరఖాస్తు చేసుకోవాలి

### - ఇఓ జ్యోతి

దామరచర్ల,ఏప్రిల్ 27,( ప్రజాజ్యోతి ): మండలంలోని వీర్ల పాలెం గ్రామంలో ప్రసిద్ధిగాంచిన పురాతన శ్రీ రాజరాజేశ్వరి దేవాలయం నూతన పాలక మండలి ( ట్రస్ట్ బోర్డ్ ) ఏర్పాటు కోసం ఆసక్తి కలవారు దరఖాస్తు చేసుకోవాలని ఆలయ కార్యనిర్వాహణాధికారిణి బి. జ్యోతి ఆదివారం తెలిపారు. అత్యంత పురాతన ప్రాశస్త్యం కలిగి 60 ఎకరాల దేవుని మాన్యం కలిగిన దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని శ్రీ రాజరాజేశ్వరి దేవాలయానికి నూతన పాలకమండలిని



ఏర్పాటు చేసేందుకు అధికారులు సిద్ధమయ్యారన్నారు. ఇప్పటికే ఈ ఆలయం పై మాన్యం భూములు అన్యాక్రాంతమవుతున్నాయని, ధూపదీప నైవేద్యాలు సక్రమంగా ఉండటం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో నూతన పాలకమండలిని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గలవారు 20 రోజుల్లో దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధనల మేరకు అసిస్టెంట్ కమిషనర్, దేవాదాయ శాఖ నల్గొండ పేరు మీద దరఖాస్తు చేసుకోవాలన్నారు. అక్కడ దరఖాస్తులను పరిశీలించిన మీదట తుది నిర్ణయం కోసం డిప్యూటీ కమిషనర్ దేవాదాయ శాఖ బొగ్గులకుంట, తార్నాక కార్యాలయానికి పంపించనున్నట్లు తెలిపారు. పరిశీలన అనంతరం ఆలయానికి నూతన కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అనంతారంలో చలివేంద్రం ప్రారంభం

గుండాల, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)
గుండాల మండలం అనంతారం గ్రామంలో టెక్నో విండోస్ కంపెనీ మరియు వడ్ల కాంట యజమాని ఎడ్ల దిలీప్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గుండాల నుండి అనంతారం వెళ్ళే దారిలో ఎండల తీవ్రత పెరుగుతున్న క్రమంలో ప్రయాణీకుల ధాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్నీ ఎడ్ల మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ -2, 11వ ర్యాంకర్ గుర్రం సాయికృష్ణ రెడ్డి, గ్రామస్తులు ఎడ్ల రాజశేఖర్ రెడ్డి, గుర్రం మహేందర్ రెడ్డి, కన్నెబోయిన రాజు, ఇట్టబోయిన నరసింహ, నాగబండి సత్తయ్య మరియు ఇతర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ కార్యక్రమానికి బయలుదేరిన కార్యకర్తలు

రామారెడ్డి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):



ఎల్లారెడ్డి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే సురేందర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ రాజతోత్సవ మహా సభ సందర్భంగా గొల్లపల్లిలో పార్టీ జెండా ఎగురవేయడం జరిగింది.
అనంతరం పార్టీ మాజీ సర్పంచ్ మలిదశ ఉద్యమ నాయకులు పాల మల్లేశ్ మాట్లాడుతూ..! ఈ యొక్క 25వ సిల్వర్ జూబ్లీ రాజతోత్సవ మహా సభ ఎన్నో పోరాటాలను అధిగమించి మలిదశ ఉద్యమన్నీ చేపట్టి న మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వారి ప్రాణాలు లెక్క చేయకుండా తెలంగాణా రాష్ట్రాన్ని సాధించి దేశంలోనే తెలంగాణా అగ్రగామిగా నిలబెట్టిన ధీరుడు కేసీఆర్ ఈ యొక్క సభతో మళ్ళీ ఉద్యమ పార్టీగా అవతరించి ఏదైతే మొన్న జరిగిన ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓటమి పాలై



రాష్ట్రములో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అబద్దాలు బూటకపు మాటలు చెప్పి 420 హామీలతో గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర న్నీ దివాల తీసి ఏ సంక్షేమ పథకాలు సరిగా ప్రజలకు అందక అన్నామో రామ చంద్ర అని బోరున విలపిస్తున్న రైతన్నలు సకాలంలో రైతు బంధు రైతు భీమా ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం లో విఫలమైన రేవంత్ రెడ్డి ప్రభుత్వన్నీ ఎండగట్టి రాబోయే రోజుల్లో 100కు 100 సీట్లు గెలిచే విధంగా ప్రతి నియోజకవర్గంలో పనిచేసి అదేవిధంగా మా ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే చేసిన పనులు ప్రజల్లోకి తీసుకెళ్ళి మా ఎమ్మెల్యే సురేందర్ నాయకత్వం లో ప్రతి కార్యకర్త ప్రతి ఇంటింటికీ చేసిన సంక్షేమ పథకాలు రానీ వారు చేసిన ప్రతి ఒక్కరికి అనారోగ్యంతో బాధపడు తున్న అని తెలిసి వారిని హస్పటల్లో చూపించి వారికి ప్రభుత్వం నుండి వారికి హాస్పటల్ ఖర్చులు ఇప్పించి ఎన్నో ప్రాణాలు దెగ్గరుండి కాపాడిన మాజీ ఎమ్మెల్యే ను భారీ మెజారిటీతో రాబోయే ఎన్నికల్లో గెలిపిపించుకుంటామని వారి అడుగు జాడల్లో నడుచుకుంటూ వారికి అండదండలుగా నిలబడి మరొక్కసారి వారి సేవలు ఉపయోగించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బహిరంగసభకు తరలిన పార్టీ మల్లాపూర్ శ్రేణులు

బీర్కూర్ (ప్రజాజోతి) ఏప్రిల్ 27
బీర్కూరు మండలం మల్లాపూర్ గ్రామాలో ఈరోజు భారతరాష్ట్రసమితి వరంగల్ లో నిర్వహిస్తున్న భారీబహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాలనుండి



వందలాది మందికార్యకర్తలు తాము స్వంతంగా ఏర్పాటు చేసుకున్న వాహనాలలో తరలివెళ్లారు. ముందుగా గ్రామాలలోభారీ ర్యాలీ లు నిర్వహించి అనంతరం పార్టీ జెండాలను ఆవిష్కరించి ఛలో వరంగల్, జై కె సి ఆర్ అంటూ నినాదాలు చేసుకుంటూ తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో తెరాస పార్టీ బీర్కూర్ మండల్ సోషల్ మీడియా కన్వీనర్ నీరడి శ్రీనివాస్ మల్లాపూర్ యూత్ అధ్యక్షులు రవికాంత్ఉపాధ్యక్షులు బాలాజీ అరుణ్, అంజయ్య, రాజు, శ్రీను, కొల్లి సాయిలు, పోచయ్య,పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి అవిర్భవించి సందర్భంగా చలో వరంగల్

కామారెడ్డి టౌన్ ప్రిల్ 27 ప్రజా జ్యోతి న్యూస్:
కామారెడ్డి టౌన్ భారత రాష్ట్ర సమితి అవిర్భవించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈరోజు చలో వరంగల్ కార్యక్రమానికి బయలుదేరేముందు కామారెడ్డి





జిల్లా కేంద్రంలోని రైల్వే బ్రిడ్జి వద్ద అంబేద్కర్ విగ్రహం పక్కన భారత రాష్ట్ర సమితి జెండా ను ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా అద్యక్షులు యంకె ముజీబోద్దీన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గెరిగంటి లక్ష్మినారాయణ మరియు 47వ వార్డు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత రాష్ట్ర సమితి అవిర్బవించిన సందర్భంగా చలో వరంగల్

మాచారెడ్డి, ప్రజాజ్యోతి, ఏప్రిల్ 27:



భారత రాష్ట్ర సమితి అవిర్భవించి 25 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఆదివారం చలో వరంగల్ కార్యక్రమానికి బయలుదేరే ముందు భారత రాష్ట్ర సమితి జెండా ను ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శశిధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ భారీగా తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

మాచారెడ్డి, ప్రజాజ్యోతి ఏప్రిల్ 27:
ఆదివారం భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శు



భ సందర్భంగా గజ్యానాయక్ తండా గ్రామంలో మాజీ సర్పంచ్ హంజి నాయక్ భారత రాష్ట్ర సమితి పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితి పార్టీ ఏర్పడి 25 సంవత్సరాలు అయినందున వరంగల్లోని ఎల్కతుర్తిలో కెసిఆర్ అధ్యక్షతన జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు గజ్యానాయక్ తండా గ్రామం నుండి పెద్దఎత్తున బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కరంలో జాప్యం తగదు

### పాలకుల నిర్లక్ష్యంపై పోరాటానికి సిద్దం కావాలి

### టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

కామారెడ్డి, ప్రజాజ్యోతి ప్రతినిధి, ఏప్రిల్ 27:
రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచిపోయినా జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల విషయంలో పాలకులు ఇంకా నిర్లక్ష్యం చేస్తే పోరాటం తప్పదని ఆయన హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా పోరాటానికి జర్నలిస్టులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం కామారెడ్డిలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభ ఘనంగా జరిగింది. జిల్లా కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ కృష్ణమాచారి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సోమయ్య ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు శిక్షణతో కూడిన వృత్తినైపుణ్యతను పెంపొందించుకొని విధినిర్వహణలో సమర్ధవంతంగా ముందుకు సాగాలని సూచించారు. రాష్ట్రంలోని కొన్ని జర్నలిస్టు సంఘాలు ప్రజల,పాత్రికేయుల పక్షం కాకుండా పాలకుల పక్షాన నిలిచి జర్నలిస్టుల సమస్యలను విస్మరించాయని విమర్శించారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ పాలకుల పక్షం కాకుండా కేవలం పాత్రికేయుల పక్షాన నిలిచి సమస్యలపై పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సంఘంలో ఉన్న పాత్రికేయులు కూడా ప్రజల పక్షం ఉండాలని, ప్రజల సమస్యలపై స్పందించాలని కోరారు. ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయ్ కుమార్, తాటికొండ కృష్ణ, కార్యదర్శి గంద్ర నవీన్ తదితరులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వాలు జర్నలిస్టులను పూర్తిగా విస్మరించాయని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు




పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వం జర్నలిస్టులకు తీరని అన్యాయం చేసిందని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా గత ప్రభుత్వం బాటలోనే నడుస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వలేక పోయిందని, ఇళ్ళ స్థలాల విషయంలో చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. జర్నలిస్టుల సమస్యల ప్రభుత్వం చేస్తున్న నిర్లక్ష్యంపై పాత్రికేయుల పోరాటం తప్పదని అన్నారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ జర్నలిస్టు యూనియన్ గా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఒక్కటే జర్నలిస్టులకు అండగా ఉంటూ సమస్యలపై పోరాడుతుందని అన్నారు. రాష్ట్రవ్యాపితంగా ఫెడరేషన్ కు జర్నలిస్టుల నుంచి విశేష స్పందన లభిస్తుందని, త్వరలో అన్ని జిల్లాల్లో మహాసభలు పూర్తి చేసి రాష్ట్ర మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అన్నారు. రాను రాను జర్నలిస్టుల పరిస్థితులు మరింత దారుణంగా మారుతున్నాయని, ఒకవైపు యాజమాన్యాలు, ప్రభుత్వాలు పట్టించుకోక, మరోవైపు దాడులు,అవమానాలు పెరిగిపోతున్నాయని మామిడి రాకపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వంటి సమస్యలను పరిష్కరించాల్సివుందని, హక్కుల సాధన కోసం రాబోయే రోజుల్లో ఫెడరేషన్ జరుపబోయే ఉద్యమాల్లో జర్నలిస్టులు భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఫెడరేషన్ జిల్లా నాయకులు కృష్ణమూర్తి, మోహన్, బి. ప్రవీణ్ గౌడ్, కరుణాకర్, జమాల్ పూర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) కామారెడ్డి జిల్లా నూతన కార్యవర్గం కార్యవర్గాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది. జిల్లా అధ్యక్షుడుగా బి. ప్రవీణ్ గౌడ్, కార్యదర్శిగా కె.కరుణాకర్, ఉపాధ్యక్షులుగా జమాల్ పూర్ లక్ష్మణ్, తిరుపతిరెడ్డి, బి.రాకేష్, సంయుక్త కార్యదర్శులుగా సుంకరి సంజీవ్, మామిండ్ల లింగం, కోశాధికారిగా పి.రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులుగా చొప్పదండి స్వాతి, బల్వంత రావు, ధనావత్ రాము తదితరులను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.

## తెలంగాణ రాష్ట్రాన్ని తాగుబోతులను చేసిన బిఆర్ఎస్

### -ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి ఏప్రిల్ 27.
మిగులు బడ్జెట్ కాగల తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బిఆర్ఎస్ నాయకులు చంద్రశేఖర రావు కు దక్కుతుందని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమ రాష్ట్ర అధ్యక్షుడు పిడమర్తి రవి అన్నారు కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల రోడ్డు భవనాల శాఖ అతిథిగృహంలో ఆదివారం సాయంత్రం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో రకాల ఆదాయం మార్గాలు గల పచ్చడి తెలంగాణను అప్పుల కుప్పగా మార్చి ప్రజలను తాగుబోతులుగా చేసిన కేసీఆర్ ప్రజలు ఆయన పద్ధతి నచ్చక అసెంబ్లీ ఎన్నికలలో ఫామ్ హౌస్కే పరిమితం చేసి బుద్ధి చెప్పినా అహంకారం ఇంకా తగ్గలేదని ఆయన అన్నారు అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడిగా ఎన్నికైన కెసిఆర్ ఏనాడు అసెంబ్లీ సమావేశాలకు హాజరుకాని కెసిఆర్ ఎలా ప్రజల మనిషి అవుతాడని ఇటువంటి నాయకులకు తగిన గుణపాఠం ప్రజలే చెప్తారని ఆయన అన్నారు అసెంబ్లీలో అడుగుపెట్టని కేసీఆర్ ఫామోజులో మద్యం మత్తులో తిరుగుతున్న ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆయన అన్నారు ఎంపీ ఎన్నికలలో ఒక్క సీటు కూడా గెలవని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థులనే నిలబెట్టకపోవడం పార్టీకి పరిస్థితి ఏమిటో ప్రజలకు అర్థమైపోయింది అని ఆయన అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఎట్లా ఓడిపోతామని అభ్యర్థులను నిలపలేదని ఆయన అన్నారు టిఆర్ఎస్ పార్టీ వజ్రోత్సవ సభల పేరిట వేల కోట్లు అక్రమ డబ్బులు ఖర్చు చేస్తుందని ఉండడానికి ఇల్లు లేని వాడు బిఆర్ఎస్ హయాంలో ఫామోజులు నిర్మించుకొని రోజు మధ్యాహ్నం తాగుతూ సమయాన్ని అంతా వృధాగా గడిపిన వారు రాజకీయాల్లో గెలవా లేకపోయారని తెలంగాణ ప్రజల నో వంచించిన కేసీఆర్ మళ్లీ ఫామ్ హౌస్ కు పరిమితం కావడానికి సిద్ధంగా ఉండబోతున్నారని ఆయన హెచ్చరించారు కాలేశ్వరం ప్రాజెక్టు పేరిట లక్ష కోట్ల దుర్వినియోగం చేసి కేసీఆర్ కుటుంబం దోచుకుందని ఆయన అన్నారు. 10 సంవత్సరాలలో ఒక రేషన్ కార్డు ఇవ్వని బిఆర్ఎస్ ప్రజలను తాగుబోతులను చేసి గ్రామానికి బెల్టు షాపులు ఏర్పాటు చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా బి నాయకులు కేసీఆర్ నాయకత్వాన్ని అర్థం చేసుకొని మెలగాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు.



## వరంగల్ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ నాయకులు

రామారెడ్డి ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి):
రామారెడ్డి మండలంలో గల గొల్లపల్లి గ్రామంలో ఎల్లారెడ్డి నియోజకవర్గ



మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశాల మేరకు గులాబీ జెండా ఆవిష్కరణ చేసుకోవడం జరిగింది.గ్రామ అధ్యక్షుడు రెడ్డి మల్లేష్ ఆధ్వర్యంలో జండా ఆవిర్భారన చేయడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ 24 దాటి 25 సంవత్సరాల అడుగు పెట్టబోతున్నాము అలాగే వరంగల్ సభకు చాలా అద్భుతంగా మీటింగ్ కు వెళ్లడం జరుగుతుంది. దీనితో గొల్లపల్లి మలిదశ ఉద్యమ నాయకులు రెడ్డి మల్లేష్ సీనియర్ నాయకులు మర్రి భూమయ్య మలిదశ నాయకులు పాల మల్లేష్ అక్కల పెద్ద మల్లేష్ కందూరి నరేష్ జే శ్రీకాంత్ మర్రి అంజయ్య మర్రి ప్రభాకర్ రాజయ్య బండి ఆదిరెడ్డి మజ్జపల్లి లింగం దేవల రాజయ్య తదితరులు పాల్గొని జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. తదుపరి వరంగల్ సభకు బయలుదేరడం జరిగింది.

## చలో వరంగల్ కు తరలిన బీఆర్ఎస్ నాయకులు

నాగిరెడ్డిపేట్, ఏప్రిల్27(ప్రజాజ్యోతి):



వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తిలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ఆదివారం మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆదేశానుసారం నాగిరెడ్డిపేట్ మండలం నుంచి గులాబీ శ్రేణులు భారీగా వాహనాల్లో తరలి వెళ్లారు.ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా మండలాల నుంచి బిఆర్ఎస్ శ్రేణులు పోచారం వద్ద సమావేశామై అక్కడినుంచి. ప్రారంభమైయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు.నియోజకవర్గం నుంచి సుమారుగా 3500 మంది బిఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్లినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తు సభకు తరలి వెళ్లారు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు.కాంగ్రెస్ వ్యతిరేకతతో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బిఆర్ఎస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించడం ఖాయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏల్లారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి,మాజీ జడ్పీటీసీ మనోహర్ రెడ్డి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుర్రాల సిద్దయ్య,సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి,మురళి ,ఫరీద్ వంశీగౌడ్ నరేష్ ,కాంత్ రెడ్డి, సంతోష్ గౌడ్,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఆదర్శ పాఠశాల ప్రవేశ పరీక్ష

### -22 మంది గైర్హాహాజరు

నాగిరెడ్డిపేట్, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):
నాగిరెడ్డిపేట్ మండలం కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఆదివారం జరిగిన



ఆదర్శ పాఠశాల ప్రవేశ పరిక్షా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతంగా ముగిసిందని సిఎస్ రాంప్రసాద్ తెలిపారు.6వ తరగతి ప్రవేశం కోసం 141 మంది విద్యార్థులకు గానూ 131 మంది, అలాగే 7 నుంచి 10వ తరగతి వరకు 79 మందికిగానూ 67మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షా రాసినట్లు సిఎస్ రాంప్రసాద్ తెలిపారు.ఉదయం 9 గంటల నుండే విద్యార్థులు పరీక్షా కేంద్రం వద్ద బారులు తీరారు.

# పుస్తక సమీక్ష రామసక్కని బాలల కథలు




**చిన్నకోదూర్, ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి)** రామపక్కవి గాలిపటం బాలల కథలు అనే పుస్తకం చాలా బాగుంది .కథలు ఎంతో మంది పిల్లలకు మార్గదర్శనం చేసేలా ఉన్నాయి. ఈ పుస్తకంలో అన్ని మంచి కథలే ఉన్నాయి. కథలు అన్ని చదవాలనే ఆసక్తిని కలిగిస్తున్నాయి.పుస్తకం పేరులోనే మంచి ప్రేరణ కలిపిస్తుంది . " మొదటి అడుగు ' అనే కథలో రాజు అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడానికి మొదటి అడుగు పడింది . అలాగే అందరు విద్యార్థులు తమ లక్ష్యం నేరవేరడానికి మొదటి అడుగుతో ప్రారంభం అవుతుంది .కాని మనం అనుకున్న లక్ష్యం నేరవేరలేదు అనుకోకూడదు. అదే మొదటి అడుగు అనుకోవాలి అనే సందేశం ఈ కథ చెబుతుంది. ' తెగిన గాలిపటం ' అనే కథలో ఒక గాలిపటం గాలిలో ఎగురుతుంటే దానికి విలువ ఉంటుంది . కాని గాలిపటం తెగి దారి తప్పి ఎక్కడైన పడితే దానికి విలువ ఉండదు. అలాగే ఒక విద్యా విద్యార్థి పాఠశాలలోచదువుకుంటేనే విద్యార్థికి విలువ ఉంటుంది . కాని పాఠశాలకు వెళ్ళకుండా తిరుగుతే ఆ విద్యార్థికి విలువ ఉండదు అనే గొప్ప ప్రేరణ మనకు ఈ కథ ద్వారా కలుగుతుంది. ' మార్పు మంచిదే ' అనే కథలో తుమ్మ చెట్టు తప్పుగా అర్థం చేసుకుంటుంది .మామిడి చెట్టు తుమ్మచెట్టుకి ఎంతో నచ్చచెప్పింది కాని వినలేదు . కొన్ని రోజులకు తుమ్మచెట్టు తన తప్పును అర్థం చేసుకొని మామిడి చెట్టును క్షమాపణ అడుగుతుంది. విధంగా మార్పు మంచిదే కాని మార్పు చెడు మార్పు కాకూడదు అనే విషయం మనం గ్రహించవచ్చు. ' పులితో ఆటలా ' అనే కథలో నీలకంఠం చెడు దారిలో డబ్బు సంపాదిస్తే అది అనుభవించకుండానే పులికి ఆహారమయ్యాడు . అందుకే ఎప్పుడు చెడు దారిలో డబ్బు సంపాదించకూడదు . డబ్బుల కోసం ఏ చెడు పని చేయకూడదు అనే నీతిని .కథ తెలియచేస్తుంది. ' మెత్తని మోసం ' అనే కథలో ధర్మయ్య సహాయం అడిగిన గోపయ్యకు కాదనకుండా సహాయం చేస్తాడు .కాని గోపయ్య మోసం చేసాడు.గోపయ్యకి శిక్ష పడింది .అందుకే మనం ఎప్పుడు ఎవ్వరిని మోసం చేయకూడదు .చేస్తే మనం కూడా మోసపోతాము అని తెలుసుకుంటాము. ' ఆన్ లైన్ క్లాస్ ' అనే కథలో సెల్ ఫోన్ వాడద్దని చెప్పిన ఉపాధ్యాయుల చేతనే సెల్ఫోన్లో క్లాసులు చెప్పేలా చేసింది కరోనా : కరోనా కాలంలో మంచి విద్యార్థి ఎప్పుడు పాఠశాలలు ఓపెన్ అవుతాయి .అవి ఎదురుచూసారు.ఇలాంటి విద్యార్థులు చాలా గొప్పవారు అవుతారని చెప్పేలా ఈ కథ ఉన్నది. ' గురువు చూపిన దారి ' అనే కథలో రాజు గురువు. చెప్పిన మాటలను గమనించి ఆ మాటలను రాజు మనసులో పెట్టుకొని రాత్రి ఎన్ని కష్టాలు వచ్చినా చదువును వదిలి పెట్టవద్దని ఆరోజు నిర్ణయించుకున్నాడు .కొన్ని సంవత్సరాల తరువాత రాజు ఉపాధ్యాయుడయ్యాడు.ఈ కథ కష్టం విలువ చెప్పింది. ముసలి నాన్న ' అనే కథలో రాము వాళ్ళ అమ్మ నాన్నలు.. ఇంట్లో నుంచి వారి తాత ను పంపించారు. కాని ముసలి నాన్నకి ఇంట్లో నుంచి పంపించిన వారిమీద కోపం లేదు . వారు అంటే ఇష్టం. కథ తాత మనవళ్ల అనుబంధం గురించి చక్కగా వివరిస్తుంది ఇంగిత జ్ఞానం ,చిన్న గుణపాఠం, సమయం విలువ,కుక్క విశ్వాసం,పాత సైకిలు లాంటి కథల్లో కూడా పిల్లలకు ఉపయోగపడే సందేశాలు చాలా ఉన్నాయి.ప్రతి కథ చదవాలని అనిపిస్తుంది. దుర్గమ్. భైతి . వ్రాసిన. రామసక్కని పుస్తకంలో మొత్తం ఇరవై కథలున్నాయి.పిల్లలు ఈ కథలను ఎంతో ఇష్టంగా చదువుతారు.వారికి కథలు వ్రాయాలనే ఆసక్తి పెరుగుతుంది. బాలలు,మీరు కూడా ఈ కథలను చదవండి మరియు ఓ మంచి కథను వ్రాయండి. ప్రతులకు : భైతి తార రామునిపట్ల గ్రామము చిన్న కోడూర్ మండల్. సిద్దిపేట జిల్లా -502267 సెల్ :9959007914 పేజీలు బీ64 వెల : 80 రు. ప్రచురణ :అక్షర సేద్యం ఫౌండేషన్ సమీక్ష వ్రాసినవారు : సారుగు శ్రీజ పదవ తరగతి జక్కాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిద్దిపేట జిల్లా..

# గులాబీ జెండా ఎత్తి..ఎల్కతుర్తి బాట పట్టి

– జగదేవపూర్ మండలం నుండి భారీగా తరలిన బిఆర్ఎస్ నేతలు





**జగదేవపూర్: ఏప్రిల్27(ప్రజాజ్యోతి)** బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభకు జగదేవపూర్ మండలంలో అన్ని గ్రామాల నుండి భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నేతలు బస్సులో ఎల్కతుర్తికి బయలు దేరారు. తిగుల్, పీర్లపల్లి, జగదేవపూర్, మునిగడప, తిమ్మాపూర్, అలిరాజ్ పేట, చాట్లపల్లి, ధర్మారం, వట్టిపల్లి, బస్వాపూర్ తదితర గ్రామాల్లో ఉదయం బిఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఏసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు యాదవరెడ్డి, నరేష్, దర్గయ్య, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, కవిత, సుధాకర్ రెడ్డి, భూమయ్య, ఎల్లయ్య, చంద్రశేఖర్, రాజు, బాలకిసాన్, సంతోష్ రెడ్డి, ఎల్లేష్, మహేందర్ గౌడ్, మహేందర్, మల్లేశం, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి చేయూత



**జగదేవపూర్: ఏప్రిల్27(ప్రజాజ్యోతి)** స్నేహితుడి కుటుంబానికి ఆర్థికంగా పూర్వ విద్యార్థులు అండగా నిలిచి మానవత్వం చాటుకున్నారు. జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన కుద్దుస్ అనే యువకుడు ఇటివల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు పూర్వ విద్యార్థులు ఆదివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా తల కొంత డబ్బులను జమ చేసి కుద్దుస్ కూతురుపై రూ. 50 వేల రూపాయలను బ్యాంకులో డిపాజిట్ చేశారు. డిపాజిట్ చేసిన పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందించారు. కూతురు పై చదువులకు డబ్బులను ఖర్చు చేసుకోవాలని ఆపద సమయంలో అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పిఏసీఎస్ డైరెక్టర్ భూమయ్య, పూర్వ విద్యార్థుల ప్రవీణ్, పరశురామ్, మల్లేశం, నాగరాజు, పప్పు, మహేష్, శ్రీనివాస్ రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, జలంధర్ రెడ్డి, ఐలయ్య, ఆంజనేయులు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కలను సహకారం చేసిన ఘనత కెసిఆర్ ది

– రాయపోల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ



**రాయపోల్‌హోప్రిల్ 27 ప్రజా జ్యోతి** చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు విజయవంతం చేయడానికి కార్యకర్తలు తండోపతండలుగా తరలి వెళ్లడం జరుగుతుందని బీఆర్ఎస్ రాయపోల్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు. ఆదివారం రాయపోల్ మండల కేంద్రంలో 25 వ రజతోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఎల్కతుర్తి బయలుదేరే ముందు జెండా ఊపి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు బీఆర్ఎస్ అభిమానులు అందరికీ బీఆర్ఎస్ 25 వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో ఎల్కతుర్తి బహిరంగ సభకు తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ అన్నారు. బీఆర్ఎస్ అంటే తెలంగాణహో ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీక అన్నారు. ఎల్కతుర్తిలో జరిగే బహిరంగ సభ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడింది. ఆదాయం మందగించిందన్నారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఆ హామీలు మాత్రం అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు చేసేవరకు ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు స్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు రంగారెడ్డి, పరశురాములు, మురళీ గౌడ్, రాజు, ప్రకాష్, సాయిలు, విష్ణు, జీవన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, అశోక్, అక్బర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ బాహుబలి సభకు భారీగా తరలిన గులాబీ దండు

– పార్టీ జెండా ఆవిష్కరించిన మాజీ ఎంఎల్ఏ క్రాంతి కిరణ్

**అల్లాదుర్గం ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభకు అల్లాదుర్గం మండలం నుండి వందలాదిమంది బిఆర్ఎస్ కార్యకర్తలు, అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం అల్లాదుర్గం ఐబి చౌరస్తాలో గులాబీ జెండా ఎగరవేసి ర్యాలీతో సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభతో కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభతో కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయమని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చని ఈ ప్రభుత్వంపై తెలంగాణ ప్రజలు ఆగ్రహం గా ఉన్నారని, అభివృద్ధి బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పల్లె గడ్డ నరసింహులు, మండల ఉపాధ్యక్షులు సాయికుమార్, పిఏసిఎస్ చైర్మన్ దుర్గారెడ్డి, నాయకులు అంజి యాదవ్, రామ గౌడ్, సుభాష్, శివరాం దశరథ్, రవి, మోహన్ రాథోడ్, నరసప్ప,మహిపాల్ రెడ్డి, రవీందర్ బాల్ రాజ్, మురళి నర్సింలు,మొగులయ్య యాదయ్య తదితరులున్నారు.







# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

– మోస పూరిత హామీలతో గద్దె నెక్కిన కాంగ్రెస్
– అమరుల ఆత్మకు శాంతి చేకూరాలి
– జిల్లా పార్టీ, మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి



**మెదక్ (ప్రజాజ్యోతి )**బిఅర్ఎస్ పార్టీ రజతోత్సవ సందర్భంగా మెదక్ బిఅర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణంలో పార్టీ జెండాను మెదక్ బిఅర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మాదేవేందర్ రెడ్డి,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్. మల్లికార్జున్ గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు బట్టి జగపతి, కృష్ణారెడ్డి, పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, బిఅర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించారు. మెదక్ జిల్లా ప్రజలందరికీ బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, ఉద్యమకా రులకు, కార్యకర్తలకు నాయకులకు అందరికీ బిఅర్ఎస్ పార్టీ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట సాధన కోసం ఎంతో మంది అమరులు అయ్యారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.ప్రజాస్వామ్య ప్రక్రియ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరగాలని ఉద్యమ నేత రథసారధి కేసీఆర్ బిఆర్ఎస్ స్థాపించారు. ఎన్నో ఏళ్ల పోరాటంతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం లక్ష్యం నెరవేరింది అన్నారు. రాష్ట్రం సిద్ధించాక కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి సాధ్యమైంది, 10 ఏళ్లలో బిఆర్ఎస్ ఎన్నో సమస్యలను పరిష్కరించింది. ప్రజల గుండెల్లో బిఆర్ఎస్ నిలిచిపోయిందన్నారు.రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రాష్ట్రాన్ని ముందు వరుసలో నిలబెట్టారన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీనీ కబంధ అస్తల నుంచి ప్రజలకు విముక్తి కల్పించడం కోసం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఎండగడుతూ బిఅర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు ఏం లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు, కో కన్వీనర్లు కృష్ణ గౌడ్,లింగారెడ్డి జుబేర్, మాజీ కౌన్సిలర్లు జయరాజ్, ఆరోగ్య శ్రీనివాస్, చంద్రకళ రవి,నాయకులు అంజా గౌడ్,కిష్టయ్య,మోచి. కిషన్, సాదిక్ అలీ, శంకర్, మధు, శ్రీకాంత్, సంతోష్, నరేష్, గోపాల్, గోపాలకృష్ణ,లక్ష్మణ్, శ్రీనివాస్ గట్టేష్, ఫాజిల్, ఇస్మాయిల్, అమీర్, దశరథం అరుణ్ లడ్డు రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉజలంపాడ్‌లో శ్రీ అఖండ హరినామ సప్త ముగింపు కార్యక్రమం



**సిర్గాపూర్ ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):**సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని ఉజలంపాడ్, చాప్టా శివారులోని శ్రీ సీమ హనుమాన్ మందిరం వార్షికోత్సవ శ్రీ అఖండ హరినామ సప్త ముగింపు కార్యక్రమం ఆదివారం మధ్యాహ్నం గోపాలకాల కీర్తన మహోత్సవం ఘనంగా జరిగింది. అంతర్గాం గజేంద్ర ఆశ్రమ పీఠాధిపతి శ్రీ కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ చే కాలా కీర్తన సేవా కార్యక్రమం నిర్వహించబడింది. కాల కీర్తన లో భక్తుల ఉద్దేశించి శ్రీకృష్ణుని యొక్క లీల అమృతం ప్రవచనం చెప్పడం జరిగింది. సాంప్రదాయ వారి భజన మండలి ఆధ్వర్యంలో కాలా కీర్తన మహత్యం పై భక్తి గీతాలను ఆలపిస్తూ వాటి తాత్పర్యాన్ని భక్తులకు వివరించారు. ఈ ఉత్సవం వేడుకకు అశేష ప్రజానీకం తరలిరావడంతో ప్రాంగణం కిక్కిరిసింది. మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచ కృషి గ్రామాలు ప్రజలు శ్రీ సీమ హనుమాన్ ధార్మిక ఆధ్యాత్మిక సేవా సదన్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# నేటి నుంచి భక్త మార్కండేయ స్వామి ప్రతిష్ఠోత్సవాలు

– రాయపోల్ మండల కేంద్రంలోని మూడు రోజులపాటు ఉత్సవాలు
– దేవాలయం వద్ద ఏర్పాటు పూర్తి చేసిన పద్మశాలి సంఘం సభ్యులు





**రాయపోల్ ఎప్రిల్ 27 ప్రజా జ్యోతి :**రాయపోల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ భక్త మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఉత్సవాలు నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామంలో పద్మశాలి సంఘం సభ్యులు నూతనంగా ఆలయం నిర్మించారు. ఆలయాన్ని రంగురంగులతో అలంకరించి. విద్యుత్ దీపాలతో ద్వేదీప్యమానంగా సర్వ సర్వాంగ సుందరంగా ఏర్పాటు చేశారు. ఉత్సవాలు మొదటి రోజైనా సోమవారం ఉదయం గణపతి పూజ. పుణ్యవచనం .ఋత్వికరణం. మాతృక పూజ. దేవత ఆహ్వానం. అఖండ దీపారాధన. వాస్తు యోగిని. నవగ్రహ క్షేత్రపాలక. అంకురారోపణ. సర్వతో భద్ర. మంటప పూజ. అగ్ని ప్రతిష్ట. జులాదివాసం. అవహిత దేవత పూజ. మంగళ హారతి. మంత్రపుష్పం. తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అదే రోజు సాయంత్రం . ద్వారా తోరణ పూజ. నిత్య హెూమం. మూల మంత్ర హెూమం. పూర్ణాహుతి. శిరాధివాసం. బలిహరణ. ఆరగింపు. తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రెండో రోజు మంగళవారం ఉదయం గణపతి పూజ. అవహిత దేవతల పూజలు. హెూమాలు. మూల మంత్ర హవనం. రుద్ర సుక్త. లక్ష్మి సుక్త. మాన్య సూక్త. హవనములు. ప్రసాద సంస్కారం. దాబ్యాధివాసం. శయ్యాది వసం. పుష్పాది వాసం. అవహేత పూజ. మంగళ హారతి. మంత్రపుష్పం. తీర్థ ప్రసాదం తదితర కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఉత్సవాలను చివరి రోజైన బుధవారం ఉదయం గణపతి పూజ. స్థాపిత దేవత పూజలు. మూలమంత్ర అవణములు. గర్త సంస్కారంలు.. 10 గంటలకు రోహిణ నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశమున యంత్ర ప్రతిష్ట. శ్రీ భక్త మార్కండేయ స్వామి మూర్తి ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి ప్రతిష్ట తర్వాత భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిష్ట మహోత్సవాల ఉత్సవాలకు పురోహితులు వెంకటేశ్వర శర్మ. త్రివేణి వేణుగోపాల శర్మ. పార్వతీ ఆంజనేయ శర్మ తదితర పురోహితులు హాజరవుతున్నట్లు తెలిపారు. రాయపోల్ తో పాటు వివిధ గ్రామాల ప్రజలు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్త మార్కండేయ స్వామి ప్రతిష్ట మహోత్సవాలను విజయవంతం చేయాలని రాయపోల్ గ్రామ పద్మశాలి సంఘం పిలుపునిచ్చింది. ఇప్పటికే గ్రామంలో ఆలయం వద్ద కన్నుల పండుగ పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మార్కండేయ స్వామి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఓరుగల్లులో పోరుగర్జనకు తరలిన వెల్దుర్తి బిఆర్ఎస్ శ్రేణులు



**వెల్దుర్తి ప్రజా జ్యోతి ఏప్రిల్ 27** వెల్దుర్తి మండల కేంద్రం నుండి బిఆర్ఎస్ రజోత్సవ సభకు తరలి వెళ్తున్నా నాయకులు కార్యకర్తలు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలను ఆవిష్కరించారు. గత పదేళ్ల కాలంలో కెసిఆర్ చేపట్టిన కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ, పరిపాలన సౌలభ్యం కోసం కెసిఆర్ ఎన్నో కార్యక్రమాలు చేశారని గుర్తు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కెసిఆర్ రజోత్సవ సభకు జిల్లా నుంచి నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున తరలిరావాలని బిఆర్ఎస్ నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్కాపూర్‌లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## పార్టీ జెండాను ఆవిష్కరించిన ఆర్సీ గౌడ్



**తాండూర్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ బీసీ సెల్ తాండూర్ మండల అధ్యక్షుడు ఆర్ చంద్ర శేఖర్ గౌడ్ (ఆర్సీ గౌడ్) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 సంవత్సరాల పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు పార్టీ జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని కార్యకర్తలు ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే వరంగల్ జిల్లాలో జరిగే రజతోత్సవ సభ కార్యక్రమానికి భారీ ఎత్తున బయలుదేరుతున్నమని చెప్పారు. వరంగల్ సభకు బయలుదేరే ముందు జెండా ఊపి బస్సు యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హసే న్ పటేల్, శంషుద్దీన్, రఘు గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలో వరంగల్ సభకు బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు

## పార్టీ జెండాను ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 26 (ప్రజా జ్యోతి) :** భారత రాష్ట్ర సమితి పార్టీ వ్యవస్థాప కులు తెలంగాణ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పిలుపు మేరకు పార్టీ 25 సంవత్సరాల రజతోత్సవ సభకు పరిగి నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు బయలుదేరారు. ఈ సందర్భంగా ప్రతి ఊరిలో వాడవాడలా బిఆర్ఎస్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా పరిగి పట్టణములోని మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి నివాస ప్రాంగణం దగ్గర పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి ఏప్రిల్ 27వ తేదీకి 25 ఏళ్లు కావొస్తున్న నేపథ్యంలో రజతోత్సవ వేడుకల్లో భాగంగా.. వరంగల్ జిల్లాలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం వరంగల్ సభాకు మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి తోపాటు మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ ఏయంసి చైర్మన్ సురేందర్, బిఆర్ఎస్ పరిగి మండల అధ్యక్షులు ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ కైన్సలర్లు మీర్ తాహేర్ అలీ, రవి కుమార్ అలాగే పరిగి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు కార్యకర్తలు, రైతులు ఉద్యమకారులు, భారీ ఎత్తున బయలుదేరారు.

# చలో వరంగల్ కెసిఆర్ బహిరంగ సభకు బయలుదేరిన బషీరాబాద్ మండల్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు







**బషీరాబాద్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాల నుండి కెసిఆర్ సభకు బస్సుల్లో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా తరలి వెళ్లడం జరిగింద జీవన్గి దామర్ చెడ్, ఇందర్ చేడ్, అల్లాపూర్, మైల్వార్. కొత్లాపూర్, బషీరాబాద్, ఖాసీంపూర్, మంతటి. గ్రామాల తండాల నుండి బిఆర్ఎస్ పార్టీ జెండా కార్యక్రమం జరుపుకొని చలో వరంగల్ 25వ బిఆర్ స్ రజతోత్సవ భారీ బహిరంగ సభ బయలుదేరిన నాయకులు యువకులు. ఈ కార్యక్రమంలో మునిందర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, దస్తయ్య గౌడ్, నారాయణరెడ్డి, జగదీశ్వర్, బీంరెడ్డి రఘునాథరెడ్డి, భీంరెడ్డి, జగదీష్, బసప్ప, మాధవరెడ్డి, భీమప్ప, రాములు, వీరప్ప, తులజప్ప, గోపాల్ రెడ్డి, కమలాకర్, నర్సింలు, మానిక్యప్ప, బాలప్ప, వీరయ్య, మోసిన్, బసంతప్ప రాములు, మున్యప్ప, జెగప్ప, శ్రీదర్, అశోక్, శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య. రవికుమార్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, జయరాం, చవాన్ శ్రీనివాస్, రాము, రాజు, గోపాల్, వివిధ గ్రామాల బిఅర్స్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ అంటే ప్రజల సమస్యలు గాలికి వదిలేస్తారా?

- ప్రజల సమస్యలు పట్టించుకోని మున్సిపాలిటీ అధికారులు - నిత్యం పైప్ లైన్ లీకేజీలు
- ఇంటి పన్ను వసూలు చేసే శ్రద్ధ కాస్త ప్రజా సమస్యల పైన పెట్టాలని ప్రజలు మండిపడుతున్నారు





**మొయినాబాద్ ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాపకంగా చేపట్టిన అసవ్యస్థగా మారింది, మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో గత వారం రోజులుగా పైప్ లైన్ లీకేజ్ అని త్రవ్వి పెట్టిన గుంతను ఇప్పటివరకు పైప్ లైన్ బాగు చేయించడం కూడా పూర్తి కాలేదు, వారం రోజులుగా త్రాగు నీరు వృధాగా మురికి కాలువ లోకి చేరుతుంది, నిండు కుండలాగా గుంత నిండిపోయి ఉంది, వేసవి సెలవులు ఉండడంతో పిల్లలు ఆడుకుంటూ. గుంతలో పడితే దానికి బాధ్యత ఎవరు అని, గ్రామస్తులు మున్సిపల్ అధికారులపై మండిపడుతున్నారు, ఇంటి పన్ను కట్టకపోతే తాళం వేసినా అధికారులు, ఇప్పుడు ప్రజల సమస్యలు వస్తే వచ్చి ఎందుకు పట్టించుకోవడం లేదు, అని బాధ వ్యక్తం చేస్తున్నారు, ఇకపై మా గ్రామంలో ఉన్న సమస్యలను పట్టించుకోవాలని గ్రామస్తులు కోరారు,

# 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు సమ్మెలు, రీలే నిరహార దీక్షలు

- బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



**హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా నుంచి బీసీ ఉద్యమం ప్రారంభమవుతుందని 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధన సమితి నాయకులు అన్నారు. ఆదివారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు కోసం 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధన సమితి నాయకులు బీసీ కులాల సంఘ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగాలుగా బీసీ జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్, శివార్చక విజయ్ కుమార్, మల్లిఖార్జున్, శివ శంకర్ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం, జిల్లా కేంద్రాలలో నిరహర దీక్షలు చేపడతామన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సకల జనుల సమ్మెలాగా 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు బీసీ కులాలతో సమ్మెలు, రీలే నిరహార దీక్షలను రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామన్నారు. అనంతరం కొల్లాపూర్ తాలూకా తాత్కాలిక కమిటీని ఎన్నుకున్నారు.

# ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

-పార్టీ జెండాను ఆవిష్కరించిన నాయకులు



**తాండూర్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** బి ఆర్ ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పలువురు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి నివాసం వద్దగల పార్టీ కార్యాలయం ముందు జెండాను ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆదేశాల మేరకు జండా ఆవిష్కరణ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించే రజతోత్సవ సభ కార్యక్రమాన్ని పరిష్కరించుకొని వరంగల్ లో జరిగే కార్యక్రమానికి భారీ ఎత్తున బయలుదేరుతున్నమని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగోత్రి విద్యాలయంలో ఘనంగా యానివల్ డే వేడుకలు

ప్రముఖ సింగర్ మధుప్రియ రాకతో విద్యార్థుల్లో సందడి



**తాండూర్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** తాండూర్ పట్టణం గంగోత్రి విద్యాలయంలో యానువల్ డే కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపల్ గోపాల్ నాయుడు, నిర్వాహుకుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ప్రముఖ సింగర్ మధుప్రియ ముఖ్య అతిథులుగా హాజరు అయ్యారు. మధుప్రియ తాను ఎంతో ఇష్టమైన తల్లిదండ్రులపై పాడిన పాటలు అందరినీ అలరించాయి. మధుప్రియ బృందం లోని కొందరు కళాకారులు పాటలు పాడుతున్న నిత్యం చేసి విద్యార్థుల్లో ఉల్లాసాన్ని పెంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాకుడు ఇందూర్ రాములు, తాండూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తాటికొండ స్వప్న, పలువురు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు ప్రణయ్, పవన్,మధులత, విద్యార్థులకు తల్లిదండ్రులు, ప్రముఖ వ్యాపారస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

# భూభారతి చట్టంతో రైతుకు ఎంతో మేలు

- షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కరోళ్ళ సురేందర్

**నందిగామ, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):** భూభారతి చట్టం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని షాద్ నగర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కరోళ్ళ సురేందర్ పేర్కొన్నారు. తెలంగాణలో ఆర్ఓఆర్ చట్టాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసిన ప్రభుత్వం కొత్తగా భూభారతి బిల్లును తీసుకొచ్చింది అన్నారు. బి ఆర్ఎస్ ప్రభుత్వంలో అనాలోచితంగా తీసుకొచ్చిన ధరణి పూటల వల్ల ప్రజలకు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూభారతితో రైతు కష్టాలు తొలగిపోతాయన్నారు. ఈ సందర్భంగా షాద్ నగర్ నియోజకవర్గ రైతుల తరఫున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- నాటి జ్ఞాపకాలు నేటి తీపి గుర్తులు - పలువురు పూర్వ విద్యార్థుల మనో భావాలు






**తాండూర్ ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :** 2004-2005 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తాండూర్ పట్టణంలోని విలియం మూన్ హైస్కూల్లో 2004- 2005 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకుని 20 సంవత్సరాల అనంతరం ఒకచోట కలుసుకొని పలక రించుకోవడంతో అప్పటి విద్యార్థులల్లోని ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. పదవ తరగతిలో విద్యాబోధన అందించిన ఉపాధ్యాయులతో పాటు నేడు ఓ స్థాయిలోకి వచ్చిన అప్పటి విద్యార్థులలో కొందరు ఉద్యోగులుగా మరికొందరు వ్యాపారస్తులుగా వివిధ ప్రాంతాలలో స్థిరపడి కలుసుకోవడంతో ఒకరినొకరు పలకరించుకొని సంతోషాన్ని వెలిబుచ్చారు. ఇలాగే మనమందరము కలికాలం స్నేహపురితంగా ఉంటూ మనము చదువుకున్న పాఠశాలకు, నాటి ఉపాధ్యాయులకు గౌరవాన్ని పెంచుదామని చెప్పారు. పూర్వ విద్యార్థులు అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఉపాధ్యాయులు రతన్ రాజ్, వెంకట్ రెడ్డి, భారతి, కమాలోద్దీన్, క్రాంతికుమార్, శైలజ, పూర్వ విద్యార్థులు బొడ్డే విశాల్,జయప్ప,చల్లా శ్రీనివాస్, హారిక,అరుణ,రాజు, నక్కల ప్రభాకర్ (ప్రభాస్), ప్రకాష్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ తెరపై కొచ్చిన అంగన్వాడి గుడ్లు జోరుగా అమ్మకం

## గ్రామపంచాయతీ కారోబార్ కిరాణా షాపులో అంగన్వాడి గుడ్లు అమ్మకాలు



**చౌడాపూర్ మండల (ప్రజా జ్యోతి) ఏప్రిల్ 27 :** వికారాబాద్ జిల్లా చౌడపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వం ద్వారా గర్భిణీలు,బాలింతలకు,చిన్నారుల కోసం సప్లై చేస్తున్న గుడ్లు పర్యవక్షణ లేకుండా పక్కదారి పడుతున్న గుడ్లను లబ్ధిదారులకు అందించకుండా మార్కెట్, కిరాణా షాపుల లో గుడ్లపై స్టాంపులు ఉన్నా కూడా కిరాణా షాపులలో ధైర్యంగా అమ్ముతున్నారు. అంగన్వాడీ గుడ్లు కిరాణా షాప్ లో దర్శనమిచ్చిన సంఘటన చౌడాపూర్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించే ప్రక్రియలో భాగంగా కోడిగుడ్లను సరఫరా చేస్తోంది. అయితే ఈ కోడి గుడ్లు లబ్ధిదారులకు సక్ర మంగా అందడం లేదనే విమర్శలు తరుచూ వస్తున్నాయి. ఈ క్రమంలో ప్రభుత్వం ఇటీవల అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసే గుడ్లపై స్టాంపు వేసి సరఫరా చేస్తోంది.దీని ద్వారా బయట మార్కెట్లో ఉచిత సరఫరా గుడ్ల విక్రయాలు అరికట్టేందుకు వీలైంది. అయితే మండల కేంద్రంలో ఇంకా పరి స్థితిలో మార్పు కన్పించడం లేదు. మండల కేంద్రంలో ఓ కిరణా దుకాణంలో గుడ్లు కొనుగోలు చేయడానికి వెళ్లిన స్థానికులకు అంగన్వాడీ గుడ్లు ఇవ్వడంతో వారు కొంత మందికి సమాచారం ఇవ్వ డం జరిగింది. ఇట్టి విషయంపై చౌడా పూర్ కారోబార్ నరేష్ దుకాణదారున్ని నిలదీసి అడుగగా ఈ గుడ్లు నీకెవరు ఇచ్చారని స్థానికులు ప్రశ్నించగా.దీంతో పలువురు మహి ళలు కొన్ని రోజులుగా తమకు గుడ్లు అందడం లేదని ఆరోపించారు. కానీ కిరాణా దుకాణంలో అమ్మకానికి ఎలా వచ్చాయని ప్రశ్నించారు.ఏదేమైన పేదలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పట్టడం పై ఇప్పటికే చౌడాపూర్ మండల కేంద్రంలో అంగన్వాడి గుడ్లు అమ్మకం ఇది రెండవసారి అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇలాంటి వారిపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# శాంపియయన్ షిప్‌కు ఎంపికైన గురుకుల విద్యార్థిని




**ముని పల్లి ఏప్రిల్ 27(ప్రజా జ్యోతి) :** 54వ,రాష్ట్ర హాండ్ బాల్ సీనియర్ మహిళల శాంపి యన్ షిప్ కు బుదేరాలో గల మహిళా సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని బి.కల్పన ఎంపికైనట్లు కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ జి. రమా దేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బి బీ ఏరెండవ సంవత్సరం చదువుతున్న బి.కల్పన సికింద్రా బాద్ లోని జింకాన గ్రౌండ్ వేదికగా జరిగిన క్రీడా పోటీల్లో పాల్గొని ఈ నెల 29,30,వ తేదీల్లో ఆదిలాబాద్ లోని మందమర్రి సింగరేణి స్కూల్ గ్రౌండ్స్ వేదికగా జరిగ బోయే 54 వ,రాష్ట్ర హ్యాండ్ బాల్ సీనియర్ మహిళ ల శాంపియన్ షిప్ కి ఎంపికైనట్లు వివరించారు. కల్పన ఈ స్థాయికి ఏంపికైనందిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.మాధవి అధ్యాపక బృందం విద్యార్థిని కల్పన, ఫీజికల్ డైరెక్టర్ డాక్టర్ జి.రమా దేవి అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో వీరి ఆధ్వర్యాన మరిన్ని విజయాలు సాధించాలని, కళాశాలకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

# ది రోబోటిక్ ఎడ్జ్-2025'ను నిర్వహించిన కేర్ హాస్పిటల్స్




**హైదరాబాద్, ఏప్రిల్ 27 (ప్రజా జ్యోతి) :** కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 'ది రోబోటిక్ ఎడ్జ్-2025' పేరుతో ఒక ప్రత్యేక క్లినికల్ కాన్ఫరెన్స్ ను ఆదివారం మారియట్ హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్ లో ఘనంగా నిర్వహించారు. దేశం నలుమూలల నుండి వచ్చిన వైద్య నిపుణులు, ఆరోగ్య రంగ ప్రముఖులు, టెక్నాలజీ పరిశ్రమ నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా, గౌరవ అతిధులు, ప్రముఖ నటి ప్రియాంక జవాల్కర్, ప్రముఖ దర్శకుడు వెంకీ అట్లూరి లతో కలిసి ప్రారంభించారు. ఈ కాన్ఫరెన్స్‌లో రోబోటిక్ శస్త్రచికిత్స పద్ధతులను ప్రత్యక్షంగా చూపించారు. నిపుణులు వివిధ విభాగాల్లో రోబోటిక్స్ ఉపయోగాన్ని వివరించారు. కృత్రిమ మేధస్సు(ఏఐ) వల్ల ఆరోగ్య రంగంలో వచ్చే మార్పులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్ బాబు, సీనియర్ కార్డియాలజిస్ట్, ఎండీ ఆస్టర్ రమేష్ హాస్పిటల్, ఏపీ గ్రూప్ సిఎఫ్ఓ విశాల్ మహేశ్వరి, గ్రూప్ సిఐఓ వినోద్ రామన్, కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్, జోనల్ సీఓఓ బిజు నాయర్, జోనల్ ఎవిపి, మెడికల్ హెడ్ డాక్టర్ అజిత్ సింగ్ పాల్గొన్నారు.

# క్రీడల వల్లే ఆరోగ్యవంతమైన మానవ సమాజం

- ఏసీపి కేపీవి రాజు
- మొండిగౌరెల్లి లో ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు
- గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం
- మండల బిజెపి అధ్యక్షులు తాండ్ర రవీందర్ సహకారం
- విజేతలకు బహుమతులు, క్రీడాకారులకు క్రీడా దుస్తులు



**యాచారం, ఏప్రిల్ 27 (ప్రజాజ్యోతి):** క్రీడలకు ప్రాధాన్యత నివ్వడం వల్లే ఆరోగ్యవంతమైన మానవ సమాజం రూపొందుతుందని ఏసిపి కేపీవి రాజు అన్నారు. ఏటా నిర్వహించే క్రీడల నిర్వహణలో భాగంగా ఈ ఏడాది మొండిగౌరెల్లిలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. మండల బిజెపి అధ్యక్షులు విజేతలకు బహుమతులు స్పాన్సర్ చేయడంతో పాటు క్రీడాకారులకు క్రీడా దుస్తుల్ని సమకూర్చారు. ఈ పోటీల్లో హోరాహోరిగా సాగిన ఆయా జట్లు సమ ఉజ్జీలో పోటీ పడ్డాయి. ఏసిపి కెవిపి రాజు విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంజి టైటాన్స్ జట్టు మొదటి బహుమతిగా రూ. 20 వేలు, రన్నర్ టీం ఎంజి బుల్స్ జట్టు రూ.15 వేలు, ఎంజి కింగ్స్ జట్టుకు తృతీయ బహుమతిగా రూ. 10 వేలు అందజేశారు. క్రీడా ప్రపంచంలో నేడు యువత క్రీడల పట్ల ఎక్కువ మక్కువ పెంచుకోవాలన్నారు. యువత వీలైనంతగా సమాజాభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. చదువులపై దృష్టి సారిస్తూ ఉన్నత స్థానాల్లో స్థిరపడి తల్లిదండ్రుల పోషణలో దోహదకారిగా ఉండాలని ఎసిపి అన్నారు. తన తండ్రి జ్ఞాపకార్థం ట్రస్ట్ ఏర్పాటు చేసి సమాజ అభివృద్ధికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలను విరివిగా చేపట్టనున్నట్లు రవీందర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్గనైజర్స్ నక్క మధు, గోడుకొండ్ల ప్రవీణ్, కుంటి ఐలేష్, గోడుకొండ్ల ప్రసాద్ వీరితో పాటు క్రీడాకారులు, గ్రామ యువత పాల్గొన్నారు.

# శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆదివారం అమావాస్య సందర్భంగా ప్రత్యేక పల్లకి సేవ

- అమా భాను అమావాస్య సందర్భంగా భక్తులచే విశేష పూజలు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు





**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్27, ప్రజజ్యోతి** జగిత్యాల పట్టణంలోని మంచినీళ్ల భావి, చింతకుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో ఆదివారం అమావాస్య రావడం మూలంగా ఆలయంలో ఘనంగా పల్లకి సేవలు నిర్వహించారు వివరాల్లోకి వెళ్లితే సూర్యనారాయణుడికి ప్రీతి పాత్రమైన రోజు ఆదివారం అదే తెలుగులో భానువారం ఈ మాసంలో ఆదివారం రోజున అమావాస్య రావడం విశేషం అని తెలిపారు ఆదివారం రోజు అమావాస్య తిథి ఉన్నట్లయితే ఆ తిథి ని అమా భాను యోగం అని పిలుస్తారు. జాతక చక్రం లోని రవి గ్రహ దోష నివారణ పూజలు చేసుకోవడానికి ఈ రోజు అత్యంత అనుకూలం. ఈ రోజున ఎవరయితే సూర్యునికి 3 దోసిట్లా నీరు చూపించి అర్ఘ్యం ఇస్తారో వారికి సూర్య భగవానుడు సంపూర్ణ ఆరోగ్యం తేజస్సు, యశస్సు, విద్య, బుద్ధి ప్రకాశత్వం ప్రసాదించును అని తెలిపారు. అమా భాను యోగం ఆదివారం నాడు ఏ మాసంలో అయిన అమావాస్య తిథి ఉన్నట్లయితే చాలా దివ్యమైన రోజు గా పరిగణిస్తారు ఈరోజు సూర్యునికి సంబంధించిన పర్వదినం. ఈ రోజు గొప్ప యోగవంతమైనదిగా భావిస్తారు ఈ రోజు చేసే స్నానం, దానం, జపం, హోమం లక్ష రెట్ల ఫలితం ఇస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ రోజున గోధుమ రవ్వ పంచదార కలిపిన ప్రసాదం నివేదన చేసిన ద్వాదశ అధిత్యులుని పూజించిన పలితం కలుగును అని భక్తులకు తెలిపారు సూర్య భగవానుడు నవగ్రహాలకు అధిపతి ఆయన సూర్యుడు అనుగ్రహం ఉంటే ఎవరికైనా అసాధ్యమైనది అంటూ ఏదీ ఉండదు సూర్యారాధనతో విద్యా, వ్యాపారాభివృద్ధి జరుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. అవివాహితులకు వివాహమవుతుంది. సంతానం కలుగుతుంది. మనఃశ్శాంతి లభిస్తుంది అని అన్నారు ఆమిషం మధుపానం చ యః కరోతి రవేర్దినే సప్త జన్మ భవేద్రోగీ జన్మ కర్మ దరిద్రతా స్త్రీ తైల మధు మాంసాని హస్త్యజేత్తు రవేర్దినే న వ్యాధి శోక దారిద్ర్యం సూర్య లోకం స%శ్%గచ్ఛతి.ఈ రోజున సూర్య నారాయణ ను పూజిస్తే సకల శుభాలు కలుగుతాయి అని విచ్చేసినటువంటి భక్తులకు వివరించారు ఈ ఆదివారం అమావాస్య యింతంటి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం, ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమములలో భక్తులతో పాటు ఫౌండర్ %డ%ఛైర్మెన్ డాక్టర్ వద్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రెటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర శ్రీధర్, కోట రమేష్, నాగేశ్వర్, సత్యనారయణ. మల్లారెడ్డి, వెంకటేశ్వర రావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సన్నబియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం



**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:** రాష్ట్ర ప్రభుత్వం పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయమని అన్నారు. ఆదివారం పట్టణంలో ని అతియా బేగం కుటుంబ సభ్యులతో వారి ఇంట్లో వారితో కలిసి వ్యవసాయ కమిటీ మార్కెట్ చైర్మన్ కూన గోవర్ధన్, మెట్ పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, రాష్ట్ర సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ అందే మారుతి బాపూజీ సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పథకం పేద ప్రజల కడుపు నింపుతుందన్నారు. రాష్ట్రంలో దారిద్రరేఖకు దిగువన ఉన్న నిరు పేద లందరికి పూర్తిస్థాయిలో ఆహార భద్రత కల్పించేందుకే సన్నబియ్యం కార్యక్ర మం చేపటామన్నారు. ఈ పథకం పక్కగా అమలుపర్చేందుకు రేషన్ షాపుల ద్వారా లబ్దిదారులకు లోటుపాట్లు ఉంటే సరి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరే రాజకుమార్, మొహమ్మద్ రహీముద్దీన్, మహమ్మద్ అనాస్, మహమ్మద్ మదర్ తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ జపాన్ బ్రౌన్ బెల్ట్ సాధించిన కరాటే విద్యార్థి



**మెట్ పల్లి ప్రతినిధి, ఏప్రిల్ 27, ప్రజా జ్యోతి:** అంతర్జాతీయ జపాన్ కరాటే బ్రౌన్ బెల్ట్ కు జె.కె.ఎ ఇండియా షోటోఖాన్ కరాటే అసోసియేషన్ జగిత్యాల జిల్లా నుండి జపాన్ బ్రౌన్ బెల్ట్ పరీక్షకు ఎంపికైన మెట్ పల్లి మండలం లోని బండలింగాపూర్ కు చెందిన కరాటే విద్యార్థి. ఆదివారం రోజున జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్ జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు తీబొల్లి ఐలయ్య ఆధ్వర్యంలో కరీంనగర్ లో నిర్వహించినా బెల్ట్ పరీక్షా కార్యక్రమంలో ఉత్తీర్ణత సాధించిన కరాటే విద్యార్థులు వై. హస్వంత్ కు తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు, ప్రధాన పరీక్షా నిర్వకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ ప్రశంసా పత్రాలు, బెల్టులు, పథకాలు అందజేశారు. అనంతరం కరాటే శిక్షకులు నవీన్ మాస్టర్ ను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో 100 మంది వివిధ మండలాల నుండి కరాటే విద్యార్థులు పాల్గొన్నట్లు జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ స్టేట్ ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్, జగిత్యాల జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే శిక్షకులు నవీన్, తల్లిదండ్రులు, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి పొలం కోస్తుండగా హార్వెస్టర్ దగ్ధం

- తప్పిన ప్రమాదం - దుఃఖంలో హార్వెస్టర్ యజమాని



**బీమారం రూరల్ ,ఏప్రిల్27, ప్రజాజ్యోతి** జగిత్యాలజిల్లా లోని భీమారం మండలం మన్నెగూడెం గ్రామములో వరి పొలం కొస్తుండగా ఈ ఎండలకు ప్రమాదవశాత్తు పెడిమేల గంగాధర్ కు చెందిన వరి కోత మిషన్ హార్వెస్టర్ దగ్నంఅయినది బీమారం కు చెందిన రైతు పొలంలో వరి కోస్తుండగా ఎండ వేడిమి కి హార్వెస్టర్ లో ఒక్కసారిగా ఇంజన్లో మంటలు చేలరేగి దగ్నమైనది ఒకేసారి వరి కోత మిషన్ ఇలా మంటలు చెలరేగడంతో గమనించిన డ్రైవర్ అప్రమత్తమై అందులోంచి దూకేసి ప్రాణాలు కాపాడుకున్నాడు హార్వెస్టర్ కాలుతున్న దృశ్యాన్ని గమనించిన దగ్గరలోని రైతులు గ్రామస్తులు అప్రమత్తం అయి మంటలు ఆర్పారు



# 25 ఏళ్ల గులాబీ జెండా ప్రస్థానం: కీలక ఘట్టాలు





**ధర్మపురి /రాజేష్ బొంగురాల (ఏప్రిల్ 27)ప్రజా జ్యోతి :**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో టీఆర్ఎస్ ఏర్పాటు ఓ సంచలనం. ఇందుకోసం హైదరాబాద్ లోని జలదృశ్యం వేదికైంది. 2001 ఏడాదిలో ఏప్రిల్ 27 కొంతమంది తెలంగాణవాదుల సమక్షంలో కేసీఆర్ ఈ పార్టీని ప్రకటించారు.టీడీపీకి రాజీనామా చేసిన కేసీఆర్.. పార్టీ ఆవిర్భావ సభలో కీలక ప్రసంగం చేశారు. తెలంగాణ ఏర్పాటే ఏకైక అజెండాగా టీఆర్ఎస్ వస్తుందని స్పష్టం చేశారు. పార్టీ ఏర్పడిన కొద్దిరోజుల్లోనే స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. ఇందులో పోటీ చేసిన టీఆర్ఎస్... పలు స్థానాల్లో విజయం సాధించింది. ఇదే క్రమంలో తెలంగాణలోని పది జిల్లాల్లోనూ సభలు.. పాదయాత్రల పేరుతో రాష్ట్ర ఏర్పాటు విషయంలో భావజాలవ్యాప్తికి ఎంతో కృషి చేసింది. ప్రత్యేక తెలంగాణ కోసం 2004లో కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపింది. ఈ ఎన్నికల్లో 42 స్థానాల్లో పోటీ చేసి.. 26 స్థానాల్లో విక్టరీ కొట్టింది. 6 పార్లమెంట్ స్థానాలకు పోటీ చేసిన టీఆర్ఎస్... ఐదింట్లో గెలిచి విజయబావుటా ఎగరవేసింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ పై టీఆర్ఎస్ ఒత్తిడి తీసుకువచ్చింది. ఈ క్రమంలో కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ.. ప్రణబ్ ముఖర్జీ కమిటీని ఏర్పాటు చేసింది. తెలంగాణ ఏర్పాటుకు మద్దతుగా దేశంలోని 36 పార్టీలు అనుకూలంగా లేఖలు ఇవ్వటంలో టీఆర్ఎస్ పాత్ర ఎంతో ఉందని చెప్పొచ్చు. ముఖ్యంగా ఆయా పార్టీలను ఒప్పించటంలో కేసీఆర్ కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ ఏర్పాటు విషయంలో కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ... ప్రభుత్వం నుంచి టీఆర్ఎస్ బయటికి వచ్చింది.నాడు యూపీఏలో కేంద్రమంత్రులుగా ఉన్న కేసీఆర్. ఆలె నరేంద్ర రాజీనామాలే కాకుండా.. రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నవారు కూడా రాజీనామా చేశారు. కరీంనగర్ నుంచి ఎంపీగా ఉన్న కేసీఆర్ రాజీనామా చేశారు. ఇదే స్థానం నుంచి తిరిగి పోటీ చేసి బంపర్ విక్టరీ కొట్టారు. ఈ విజయం టీఆర్ఎస్ చరిత్రలో ఓ మైలురాయి అని చెప్పొచ్చు. ఆ తర్వాత ఎన్నో ఎత్తుగడలను ఎదుర్కొంది టీఆర్ఎస్. పార్టీకి చెందిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి చేరటం వంటివి చకచక జరిగిపోయాయి. పార్టీ అధినేత కేసీఆర్ టార్గెట్ గా పలువురు నేతలు తీవ్ర విమర్శలు కూడా చేశారు. 2009 ఎన్నికల్లో మహా కూటమిలో చేరింది టీఆర్ఎస్. చంద్రబాబుతో చేతులు కలిపారు.ఇందులో కమ్యూనిస్టు పార్టీలు కూడా ఉన్నాయి. ఈ ఎన్నికల్లో ఘోరమైన ఫలితాలను చవి చూసిది టీఆర్ఎస్. కేవలం 10 అసెంబ్లీ స్థానాలు, 2 ఎంపీలతో సరిపెట్టుకుంది.ఇందులో కేసీఆర్ మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానం నుంచి గెలిచారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పోలీసు ఉద్యోగాల భర్తీ సమయంలో ఫ్రీజోన్ పై సుప్రీం తీర్పునిచ్చింది. సరిగ్గా ఈ పరిణామమే మలిదశ తెలంగాణ ఉద్యమానికి బీజం వేసినట్లు అయింది. రాష్ట్ర ఏర్పాటు కోసం ఆమరణ దీక్షకు సిద్ధమయ్యారు.ఆ తరువాత కేసీఆర్ అరెస్ట్ కావటం ఆ వెంటనే ఖమ్మం తరలించారు. ఆయితే ఆయన దీక్షను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అక్కడ్నుంచి హైదరాబాద్ నిమ్స్ కు తరలించగా దీక్షను కంటిన్యూ చేశారు. ఓ వైపు విద్యార్థి లోకం భగ్గుమంది. తెలంగాణ వ్యాప్తంగా నిరసనలు.. ఆందోళనలతో అట్టుడికిపోయింది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఏర్పాటుపై కేంద్రం ప్రకటన చేసింది.సీమాంధ్ర నేతల రాజీనామాలు, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ఏర్పాటు ప్రకటనపై కేంద్రం వెనక్కి తగ్గింది. ఈ నేపథ్యంలో జేఏసీ ఏర్పాటైంది. ఇందులో కేసీఆర్ కీలక పాత్ర పోషించారు. అప్పటి వరకూ సొంతగా పోరాడిన టీఆర్ఎస్ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జేఏసీలో ముందువరుసలో నిలిచింది.రాష్ట్రంలోని ప్రధాన పార్టీలపై రాజకీయంగా ఒత్తిడి తీసుకురాగల్గింది. టీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో రాజీనామాలు చేయించటం ఆ ఎన్నికల్లో భారీ విక్టరీ సొంతం చేసుకుంది. ఇలా 2014 వరకు ఉద్యమాన్ని తీసుకువచ్చింది. 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగింది. దీంతో టీఆర్ఎస్ పాత్రపై అనేక ఊహగానాలు వచ్చాయి. కాంగ్రెస్ విలీనమవుతుందని అంతా భావించారు. కానీ ఇదే ఏడాది జరిగిన ఎన్నికల్లో టీఆర్ఎస్ ఒంటరిగా పోటీ చేసి విజయం సాధించింది. తొలిసారిగా అధికారాన్ని కైవసం చేసుకుంది. సీఎంగా పార్టీ అధినేత కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేశారు. ముందస్తు ఎన్నికలకు వెళ్లిన టీఆర్ఎస్ 2018లోనూ భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. 88 సీట్లలో గెలిచి తిరుగులేని రాజకీయశక్తిగా మారిపోయింది. ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లో ఎంట్రీ ఇవ్వాలని భావించిన కేసీఆర్ పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా (బి ఆర్ ఎస్) మార్చేందుకు సిద్ధమయ్యారు. 2022 అక్టోబరు 5న దసరా రోజున తెలంగాణ భవన్ లో జరిగిన సర్వసభ్య సమావేశంలో పేరు మారుపై 6 ఎమెల్యేలు మంది తీర్మానాన్ని ప్రతిపాదించారు. 283 మంది సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మధ్యాహ్నం 1.19 గంటలకు తీర్మానంపై సంతకం చేసిన అనంతరం సభ్యులు ఆమోదించిన తీర్మానంపై కేసీఆర్ ప్రకటన చేశారు. వసంత్ విహార్ పార్టీ కార్యాలయం నిర్మాణ దశలో ఉన్న కారణంగా ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్ తాత్కాలిక పార్టీ కేంద్ర కార్యాలయాన్ని ఏర్పాటుచేశారు. ఈ ప్రారంభోత్సవానికి ముందు పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన రైతు నాయకులు, ప్రముఖ రాజకీయ నాయకులతో సమావేశాలు నిర్వహించారు. 2022 డిసెంబరు 22న తెలంగాణ శాసనసభ, తెలంగాణ శాసనమండలిలో టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మారుస్తూ బులెటిన్ జారీ అయింది. 2023 జనవరి 18న ఖమ్మం పట్టణం శివారులోని వీ వెంకటాయపాలెంలో బీఆర్ఎస్ పార్టీ పేరుతో తొలి సభ జరిగింది. ఇందుకు పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైంది. 119 స్థానాలకు గాను కేవలం 39 స్థానాలను మాత్రమె గెలిచింది. దీంతో ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది. 2024లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో పోటీ చేసి కనీసం ఖాతా కూడా తెరవలేకపోయింది. బీఆర్ఎస్ చరిత్రలోనే ఇది తొలిసారి. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు. మండలిలో మధుసూదనచారి ప్రతిపక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించాలని కేసీఆర్ నిర్ణయించారు. ఇందులో భాగంగా ఇవాళ (ఏప్రిల్ 27) వరంగల్ సమీపంలోని ఎల్కతుర్తి వద్ద భారీ సభను తలపెట్టారు.

# ఆరోగ్యద్యాయని తాటి ముంజలు

- తాటిముంజలులో ఔషధ గుణం, ఆరోగ్యప్రదం
- శరీరంలో సంభవించే అనేక రుగ్మతలను నివారించే ప్రకృతి ప్రసాదించిన ఆరోగ్య ధ్యాయిని
- ఽకల్తీ లేని స్వచ్ఛమైనవి కావడంతో ఆరోగ్య ప్రదయం
- ముంజల్లో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల డీహైడ్రేషన్, వడదెబ్బ నుండి రక్షిస్తుంది
- వీటిలో క్యాలరీలు తక్కువ, ఎక్కువ మొత్తములో పోషకాలు



**జగిత్యాల ప్రతినిధి, ఏప్రిల్27, ప్రజాజ్యోతి** ఎండకాలంలో మాత్రమె లభించే పండులలో తాటి ముంజలకు ప్రత్యేక స్థానం ఈవేసవి తాపాన్ని అధిగమించేందుకు, శరీరంలో సంభవించే అనేక రుగ్మతలను నివారించి ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చేందుకు ప్రకృతి ప్రసాదించిన తాటిముంజలు ఐస్ యాపిల్గా విశేష ప్రాచుర్యం పొందాయి. ఈ తాటిముంజల సీజన్ ఇప్పుడే ఈ నెలలోనే ప్రారంభం కావడంతో వీటికి విపరీతమైన డిమాండు ఏర్పడింది. శరీరంలోని చక్కెర, ఖనిజాల ప్రమాణాలను సమతుల్యం చేసే లక్షణం కలిగి ఉన్నందున వీటికి విపరీతమైన డిమాండు ఉంటుంది. కాలక్రమంలో గ్రామీణ ప్రాంతాల్లో తాటి చెట్లు అధికంగా ఉండేవి తాటి ముంజల లభ్యత ఎక్కువగా ఉన్నా చెట్లు ఎక్కి ముంజకాయలు దింపే కార్మికుల కొరత ఏర్పడడంతో వీటి లభ్యత నానాటికీ తగ్గిపోతోంది. ఆరోగ్య ప్రదాయినిగా ప్రకృతిలో విరివిగా లభ్యమయ్యే ఈ తాటిముంజలు కల్తీ లేని, స్వచ్ఛమైనవి కావడంతో ఆరోగ్య ప్రదాయినిగా భావిస్తుంటారు. జిల్లాలో తాటిముంజలు సేకరించే వారు కరవయ్యారు దీంతో పట్టణ ప్రాంతాల్లో ఉన్న డిమాండును దృష్టిలో ఉంచుకుని కొందరు ఇవి విరివిగా దొరికే ప్రాంతంలో సేకరించి దొరకని ప్రాంతాలకు తీసుకెళ్లి తాటిముంజలను పట్టణ ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు ఇప్పుడు అన్ని ప్రాంతాల్లో తాటిముంజల సీజన్ ప్రారంభమైంది. తాటిముంజుల పరిమాణాన్ని బట్టి డజను రూ.80 నుంచి రూ.200 వరకూ విక్రయిస్తున్నారు. ధర ఎక్కువగా ఉన్నా తాటిముంజల ప్రియులు దీనిని లెక్కచేయడం లేదు. లేలేతగా ఉండే తాటిముంజలు అద్భుతరుచితోనోరూరిస్తు%శ్%టాయి తాటి ముంజలు ప్రయోజనాలివే.. తాటిముంజల్లో విటమిన్లు, ఫాస్ప రస్, థయామిన్, బీ-కాంప్లెక్స్. కాల్షియం, పొటాషియంతో పాటు, సోలెబుల్ ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి.వీటిలో నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల డీహైడ్రేషన్ నుంచి ఉపశమనం కలిగి స్తుంది. వేసవితాపం, వడ దెబ్బ నుంచి రక్షణ కలిపిస్తుంది. వికారం, వాంతులను నివా రిస్తుంది.తాటిముంజలను తినడం వల్ల శరీరంలో పేరుకున్న హానికర వ్యర్థ పదార్థాలను బయటకు పంపడంతో పాటు, రక్త పోటును అదుపులో ఉంచుతుంది. వేసవిలో ఏటా సీజన్లో క్రమం తప్పకుండా తాటిముంజలను తినడం ద్వారా చెడు కొలస్ట్రా ల్ను తగ్గించుకుని, మంచి కొలస్ట్రాల్ను వృద్ధి చేసుకోవచ్చు లివర్ను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు వీటిలో తక్కువ మొత్తంలో 'క్యాలరీలు, ఎక్కువ మొత్తంలో పోష కాలుండటం వల్ల అలసట, నిర్జలీకరణం నుంచి ఉపశమనం కలిగించి, శరీర బరువు పెరగకుండా చేస్తుంది. వీటిలో ఉండే పోషకాలు జీర్ణ సంబంధ సమస్యలను తగ్గించి, జీర్ణ ప్రక్రియను మెరుగు పరుస్తాయి. ఆహారం సక్రమంగా జీర్ణమై గ్యాస్, ఎసిడిటీ, ఉదర సంబంధ సమస్యల నివారణకు దోహదపడుతుంది. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశాలను బాగా తగ్గిస్తుంది. వేసవిలో వచ్చే చికెన్ ఫాక్స్ను నివారించి, శరీరాన్ని చల్లగా ఉం చుతుంది.తాటిముంజల్ని గుజ్జుగా చేసి ముఖానికి పూతలా వేస్తే చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. తాటిముంజలుఆరోగ్య ప్రయోజనాలు ఈ తాటిముంజలు శరీరాన్ని చల్లబరుస్తుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. కాలేయాన్ని శుభ్రపరుస్తుంది. చర్మం మరియు జుట్టుకు మేలు చేస్తుంది. మలబద్ధకం, ఉబ్బరం, వికారం వంటి సమస్యలకు ఉపశమనం కలిగిస్తుంది. పోషకాలు కలిగిన ఘని ఈ తాటి ముంజలలో ఫైబర్, ప్రోటీన్, విటమిన్లు (%ూ, జ, జు, ఖ%), ఐరన్, జింక్, పొటాషియం, కాల్షియం, ఫాస్ఫరస్ మొదలైనవి పుష్కలంగా ఉంటాయి. తాటి ముంజ యిది సీజనల్ ఫ్రూట్, ఇది శరీరంలో టాక్సిన్స్ వదిలించుకోవడానికి సహాయపడుతుంది, ఇది శరీరం యొక్క సహజ ఉష్ణోగ్రతను నిర్వహించడానికి కూడా సహాయపడుతుంది. తాటి ముంజలు ఐస్ యాపిల్ అని కూడా అంటారు ఇవి సహజ శీతలకరణి, ఇది అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందిఇది . తాటి ముంజెల వల్ల కలిగే ఆరోగ్య లాభాలు తాటి ముంజెలు ఎండధాటి నుంచి రక్షణ కల్పిస్తాయి

1.100గ్రాముల ముంజెల్లో 43 కేలరీలు ఉంటాయి.
2.తాటి ముంజెలు తిన్నట్లయితే, ఒక కొబ్బరిబొండాన్ని తాగినంత ఫలితం ఉంటుంది.
3.తాటిముంజెల్లో దాదాపు ఎనభై శాతానికి పైగా నీరే ఉంటుంది. విటమిన్లు, ఖనిజ లవణాలు పుష్కలంగా ఉంటాయి. బరువును అదుపులో ఉంచుకోవాలనుకునే వారికి తాటిముంజెలు చక్కని ఫలహారం. ఆటలమ్మ వంటివి సోకినప్పుడు శరీరంపై ఏర్పడే పుండ్లపై తాటిముంజెల నీటిని పట్టిస్తే దురద తగ్గి, అవి త్వరలోనే మానిపోతాయి. కొన్ని ప్రాంతాల్లో తాటిముంజెలతో శీతలపానీయాలను కూడా తయారు చేస్తారు. ముఖ్యముగా తాటి ముంజలు తినడం వల్ల ఆరోగ్యని కి రక్ష అని పాత కాలం మనుష్యులు తెలుపుతున్నారు

## ద్విచక్ర వాహనాలు డి తీవ్ర గాయాలు





**బీమారం రూరల్ ,ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం కొండాపూర్ శివారులో రెండు ద్విచక్ర వాహనాలు డీ..ఇద్దరికీ తీవ్ర గాయాలు మన్నెగూడం కు చెందిన సుందరిగిరి శంకర్ తీవ్రగాయాలయ్యాయి వీరిని చికిత్స నిమిత్తం జగిత్యాల ఆస్పత్రికి తరలింపు వివరాలు తెలియాలిసి ఉంది.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్‌కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి మండల నాయకులు





**కొనరావుపేట:ఏప్రిల్.27(ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మిర్యాల్కర్ బాలాజీ ఆధ్వర్యంలో మనకి బాత్ కార్యక్రమాన్ని వీక్షించారు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆలోచన విధానం మనసులో మాట జనాలకు అర్థమయ్యేలా చెప్పే ఈ కార్యక్రమం 121 వ ఎపిసోడ్ కొనరావుపేట మండలం అజ్మీర తండాలో వీక్షించడం జరిగింది దేశంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి గురించి అలాగే మొన్న జరిగినటువంటి కాశ్మీర్ సంఘటన గురించి ప్రధానమంత్రి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు ఇ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ కొనరావుపేట మండల ఇంచార్జ్ కోలా కృష్ణస్వామి మండల ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్ అన్న బోయిని అభిషేక్ మాజీ సర్పంచ్ ప్రవీణ్ అజ్మీర తండా బూత్ అధ్యక్షులు వినోద్ లకావత్ దేవేందర్ ల నియామకం జరిగింది

## పహల్గాం ఉగ్రవాదుల దాడికి గంగారంలో కొవ్వొత్తులతో నిరసనలు

సత్తుపల్లి ఏప్రిల్27(ప్రజా జ్యోతి).
జమ్మూ కాశ్మీర్లో పహల్గాం లోజరిగిన ఉగ్రదాడి బాధాకరం అని కాల్పులు లో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని, మరణించిన వారి ఆత్మలకు శాంతి



చేకూరాలని ప్రార్ధిస్తూ, గంగారం సెంటర్లో ఎస్సీ,ఎస్టీ పరిరక్షణ డెవలప్మెంట్ సొసైటీ జిల్లా అధ్యక్షులు శ్రీరామ వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ఆదివారం కొవ్వొత్తులతో నిరసన కార్యక్రమం చేపట్టినారు.అనంతరం మౌనం పాటించి, వందేమాతరం అంటూ జై భారత మాత కి జై శ్రీరామ్ అంటూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమాయకులైన ప్రజలు పర్యాటకులను ఉగ్రవాదులు మత చిచ్చు పేరుతో పొట్టన పెట్టుకున్నారని, అటువంటి కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్దన్ బాబు, వందనపు భాస్కరరావు, కన్నారావు,రాచమల్ల సత్యనారాయణ, కర్నాటి వెంకట్రావు,డీలర్ శ్రీను,గాంధీ, సుభాని, వెంకటేశ్వరరావు,సుగ్గుల బాబురావు,రాచమల్ల రాము తదితరులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా వీరన్నస్వామి జాతర

నేలకొండపల్లి, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి :
మండలం లోని మోటాపురం గ్రామంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న శ్రీ వీరన్నస్వామి జాతర ఆదివారం తో ముగిసింది. ఈ నెల 25, 26, 27 వరకు దేవాలయ కమిటి ఆధ్వర్యంలో జాతర అంగరంగ వైభవంగా జరిగింది. వీరన్న స్వామి విగ్రహం ను గ్రామంలో భారీ ఎత్తున ప్రదర్శన నిర్వహించారు. జాతర ను





తిలకించేందుకు భారీ ఎత్తున భక్తులు తరలివచ్చారు. మూడు రోజుల పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు మొక్కులు చెల్లించకున్నారు. ముగింపు రోజున భక్తులు అధిక సంఖ్యలో వీరన్నస్వామి ని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ చావా కోటయ్య, ఏలూరి శ్రీనివాసరావు, రావెళ్ల కృష్ణారావు, చావా కిరణ్కుమార్, బెల్లం పుల్లయ్య, బీ.వెంకటేశ్వర్లు, బెల్లం వాసు, భాగం మురళీ, ఇంటూరి అశోక్, కృష్ణమూర్తి, చావా హరి, అప్పారావు, నంబూరి నారాయణ, పెద్దినేని నాగేశ్వరరావు, మందుల లక్ష్మయ్య, చావా ప్రవీణ్, బాగం హనుమంతరావు, ప్రభాకర్, రామారావు, వీరశేఖర్రావు తదితరులు పాల్గొన్నారు.

## కాంటాల జాప్యం పై మండిపడ్డ రైతులు

### లారీ లకు అడ్డుగా పడుకుని నిరసన కొనుగోలు కేంద్రంలో ఇష్టారాజ్యంగా కాంటాలు జిల్లా అధికారులు స్పందించాలని రైతులు వేడుకోలు

నేలకొండపల్లి, ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి:
మండలం లోని రాజారాంపేట ప్రాథమిక సహకార సంఘం పరిధిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఇష్టారాజ్యంగా కాంటాలు వేస్తున్నారని రైతులు మండిపడ్డారు. కేంద్రంలో కాంటాలలో జాప్యం చేస్తున్నారని రైతులు ఆదివారం కేంద్రం






వద్ద ఆందోళన చేపట్టారు. గత నెల రోజులుగా కేంద్రంలో ధాన్యం ఆరబెట్టినప్పటికీ కాంటాలు వేయటం లేదని..మరి కొంత మందికి మాత్రం అప్పటికప్పుడే వచ్చిన ధాన్యం ను కూడ కాంటాలు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం నిర్వహకుల తీరును నిరసిస్తూ కేంద్రంలో నిరసన చేపట్టారు. అక్కడ ఉన్న లారీలను వెళ్లకుండా నేల పై పడుకుని అడ్డుకున్నారు. జిల్లా అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రం ను సందర్శించి సమగ్ర విచారణ చేసి బాధ్యుల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రంలో జరిగే అవకతవకలపై విచారణ చేయాల్సిందేనని రైతులు మండిపడ్డారు. అప్పటి వరకు లారీలను కదలనీయమని బీష్మించుకున్నారు. ఈ విషయం పై రాజారాంపేట సొసైటీ సీఈవో ను వివరణ కోరేందుకు ప్రయత్నించగా అందుబాటులో లేరు.

# పార్టీ సంస్థాగత నిర్మాణంపై జిల్లా స్థాయి సమావేశం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఆదివారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా బ్లాక్,మండల, పట్టణ అధ్యక్షులతో మరియు ముఖ్య నాయకులతో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన వరంగల్ శాసనసభ సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, బత్తిన శ్రీనివాసరావులు. ముందుగా రాష్ట్ర జాతీయ గీతాన్ని ఆలపించనైనది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పార్టీ సంస్థాగత నిర్మాణం లో భాగంగా ఖాళీగా ఉన్న అన్ని కార్పొరేషన్ సంస్థలకు అభ్యర్థులను ఖరారు చేయనున్నట్టు కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుందని. తెలిపారు .గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా ఈరోజు జిల్లా స్థాయి సమావేశంలో ,గ్రామశాఖ, మండల, పట్టణ, బ్లాక్ స్థాయి కమిటీలకు సుమారు 5గురి పేర్లతో ప్రతిపాదనలు పంపాలని, అట్టివారు పార్టీ కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేసేవారిని సూచించాలని, పార్టీ పదవులలో ఉండి పార్టీ కొరకు పనిచేయాలని, పని చేయలేనివారు స్వచ్ఛందంగా తప్పుకోవాలని కోరారు.అనంతరం రాష్ట్ర జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ పులి అనిల్ కుమార్ గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ సంస్థాగత నిర్మాణంపై సవివరంగా వివరించారు.జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీకి మన జిల్లా నుండి



అత్యధిక స్థానాలు అందించిన శ్రేణులకు పేరు,పేరున దన్యవాదాలు తెలిపారు, అదే విధంగా పార్టీ సంస్థాగత నిర్మాణంలో మీ అందరూ భాగస్వాములై ఈ ప్రక్రియ పూర్తి త్వరిత గతిన పూర్తి చేసి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ శ్రేణుల సత్తా చాటాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు సత్తుపల్లి శాసనసభ సభ్యులు మట్టా రాగమయి, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాసు నాయక్, మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు,పాలేరు నియోజకవర్గ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ రాష్ట్ర రోడ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కో ఆర్డినేటర్ మన్నే సతీష్, రాష్ట్ర చేనేత, హస్త కళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ దొండపాటి వేంకటేశ్వరరావు,పి సి సి అదికార ప్రతినిధి కొరివి వెంకటరత్నం,సిటీ కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు మహ్మద్ జావేద్, వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటి మేయర్ ఫాతిమా ముక్తార్ జోహార,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్, వేజెండ్ల సాయికుమార్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధాకిషోర్, రాష్ట్ర ఓ బి సి నాయకులు హారికా నాయుడు మరియు పి సి సి సభ్యులు, బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు, నగర కార్పొరేటర్లు, మాజి మున్సిపల్ చైర్మన్ లు,మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# విధులకు రాకున్నా మస్టర్లా

-బయోమెట్రిక్ పక్కదారి పట్టించిన ఓ క్లర్క్
-25 రోజులు విధులకు రాకున్న మస్టర్లు వేసుకున్న క్లర్క్!
-సాక్షాత్తు సింగరేణి జియం కార్యాలయంలో జరిగిన ఘటన
-సివిల్ విభాగంలో చోటుచేసుకున్న వైనం
-ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన
-ఉద్యోగికి మెమో, బదిలీ

ఇల్లెందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి :
అంతా నా ఇష్టం.. అంతా నా ఇష్టం.. ఏడపేడ ఏమి చేసిన అడిగేదేవ్వరూ అనే ఓ సినిమా పాట సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం కార్యాలయంలోని సివిల్ విభాగంలో జరిగిన ఘటనను చూస్తే అర్ధమవుతుంది. సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన తీవ్రమైన చర్యలు తీసుకోవడం సర్వసాధారణం. కానీ కొంత మంది పట్ల వెనుకడుగు వేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సంస్థలో పనిచేసే అధికారుల నుంచి కార్మికుడి వరకు నిబంధనలను అతిక్రమించిన, క్రమశిక్షణ మస్టర్ చెప్పాల్సి ఉండేది. కానీ బయోమెట్రిక్ విధానాన్ని తీసుకొచ్చినప్పటి నుంచి మ్యానువల్ ను తొలగించారు. ఇంత పక్కాగా సింగరేణి చేస్తున్నప్పటికీ జియం కార్యాలయం సివిల్ విభాగంలో పనిచేసే ఓ క్లర్క్ విధులకు హాజరు కాకుండానే హాజరైనట్లు మస్టర్లను వేసుకోవడం ఏమిటనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సివిల్ విభాగంలో అధికారులు ఎక్కువగా ఫీల్డ్ పైకి వెళ్లడం వల్ల ఆ విభాగంలో పర్యవేక్షణ లేకపోవడంతో క్లర్క్ ఏకంగా 25 రోజులు విధులకు హాజరు కాకుండా హాజరైనట్లు మస్టర్లు వేసుకొని మరి పక్కాగా వేతనం తీసుకున్నట్లు




పాటించకున్న చర్యలు తీసుకోవడం జరుగుతుంది. సింగరేణి సంస్థలో పనిచేస్తూ నిబంధనలు విరుద్ధంగా వ్యవహరించే వారి వాళ్ళ సంస్థకు నష్టం జరిగే ప్రమాదం లేకపోలేదు. ఇలా ఎంతోమంది కార్మికుల నుంచి అధికారుల వరకు చర్యలు తీసుకున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. ఈ మధ్య కాలంలో క్రమశిక్షణ చర్యల విషయంలో కొంత పట్టువిడుపు తగ్గిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇల్లెందు సింగరేణి జియం కార్యాలయంలోని సివిల్ విభాగంలో పనిచేసే ఓ క్లర్క్ విధులకు రాకుండా మస్టర్లు వేసుకోవడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని అంతగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని అధికారులు పేర్కొనడం గమనార్హం. సివిల్ విభాగంలో పని చేసే ఓ క్లర్క్ 25 రోజులు విధులకు హాజరు కాకున్నా హాజరైనట్లు మస్టర్లు వేసుకోవడం జరిగిందని, బయోమెట్రిక్ విధానం ఉన్నప్పటికీ బయోమెట్రిక్ ను సైతం పక్క దారి పట్టించి మరీ మస్టర్లను నమోదు చేసుకున్నట్లు సమాచారం. సింగరేణి ఇల్లెందు ఏరియాలోని గనులు, విభాగాలను మానిటరింగ్ చేసే ఏరియా జియం కార్యాలయంలోనే మస్టర్ల అవకతవకలు ఆలస్యంగా వెలుగులోకి రావడం విశేషం. సింగరేణిలో పని సమయం, కార్మికుల పక్కా మస్టర్ లకు బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. గతంలో మ్యానువల్ గా ఉదయం వచ్చిన సమయం, సాయంత్రం వెళ్లే సమయం (ఇన్, అవుట్) తెలుస్తుంది. పూర్తిస్థాయిలో నిఘా కెమెరాలతో కట్టుదిట్టమైన సెక్యూరిటీ తో జియం కార్యాలయం నడవడం జరుగుతుంది. పైగా ఏరియా మొత్తాన్ని మానిటరింగ్ చేసే అధికారులు ఉండే విభాగాల్లోనే ఇలాంటి అవకతవకలు జరుగుతున్నాయంటే అసలు ఏమి జరుగుతుందన్న ఆరోపణలు వస్తున్నాయి. ఇలా మస్టర్ల వ్యవహారం ఓ అధికారి తనిఖీలలో బహిర్గతం కావడంతో సదరు క్లర్క్ కు నోటీసు ఇచ్చి వేరే విభాగానికి బదిలీ చేశారు.


**వేతనాన్ని రికవరీ చేస్తాం**
**జీవి. మోహన్ రావు, డిజియం (పర్సనల్) ఇల్లెందు ఏరియా**

జియం కార్యాలయంలోని సివిల్ విభాగంలో పనిచేసే క్లర్క్ విధులకు రాకుండా మస్టర్లు అవకతవకలు వాస్తవమేనని, ఆ వేతనాన్ని రికవరీ చేస్తాం. 25 రోజులు పాటు విధులకు రాకున్న మస్టర్లు వేసినట్లు గుర్తించాం. సంబంధిత క్లర్క్ కు నోటీసు జారీ చేయడంతో పాటు బదిలీ చేయడం జరిగింది. మరల ఇలాంటి ఘటనలు రాకుండా చర్యలు తీసుకుంటాం.

# పార్టీయే ప్రాణంగా జీవించిన మడెం లక్ష్మి

-నిజాయితీ, నిబద్ధత గల ప్రజా ప్రతినిధి - మడెం లక్ష్మి సంతాప సభలో వక్తలు

భద్రాచలం టౌన్, ఏప్రిల్ 27(ప్రజాజ్యోతి):
పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసంతో పార్టీయే ప్రాణంగా పనిచేసిన ధన్యజీవి మడెం లక్ష్మి అని, గ్రామపంచాయతీ పాలకమండలిలో నిజాయితీ, నిబద్ధత గల వార్డు మెంబర్ గా ప్రజాప్రతినిధి బాధ్యతలు నిర్వర్తించిన మడెం లక్ష్మి మృతి పార్టీకి తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబులు అన్నారు. మడెం లక్ష్మి సంతాప సభ పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా లక్ష్మి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు పట్టణ కమిటీ సభ్యులు నాదెళ్ల లీలావతి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో వారు మాట్లాడుతూ కామ్రేడ్ మడెం లక్ష్మి పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారిని అన్నారు. అమరవీరులు కుంజ బుజ్జి,సున్నం రాజయ్య, ఆవుల నాగమయ్య, పాయం సీతమ్మల బాటలోనే కడవరకు సాగుతానని అనేక సందర్భాల్లో ఆమె తెలిపిందని అన్నారు. సిపిఎం వార్డ్ మెంబర్గా 13వ వార్డు అభివృద్ధిలో ఎనలేని కృషి చేశారని గ్రామపంచాయతీ పాలకమండలి సమావేశాల సందర్భంగా ప్రజా సమస్యలపై ప్రశ్నించే వారని అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ తన స్వగ్రామంలో పల్లూరు లో ఉంటూ గత మూడు రోజుల క్రితం భద్రాచలం వచ్చి వడ దెబ్బతో మృతి చెందిందని, ఇంటిలో ఎవరూ లేకపోవడంతో రెండు రోజుల తర్వాత తన ఇంటి నుండి దుర్వాసన రావడంతో చుట్టుపక్కల వారు పార్టీ నాయకత్వానికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వెళ్లి పోలీసులకు సమాచారం ఇచ్చి ఆమె మృతదేహాన్ని స్వగ్రామం కు తరలించడం జరిగిందని పేర్కొన్నారు. తుది శ్వాస వరకు నీతి, నిజాయితీగా నమ్ముకున్న



సిద్ధాంతం కోసం పనిచేసిన లక్ష్మి స్ఫూర్తితో పార్టీ కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ సంతాప సభలో పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు సీనియర్ నాయకులు బీబీజీ తిలక్, ఎన్ వి ఎస్ నారాయణ, పట్టణ కమిటీ సభ్యులు యు. జ్యోతి, కుంజ శ్రీనివాస్, డి రాఘవయ్య, కోరాడ శ్రీనివాస్, కొలగాని రమేష్, కనక శ్రీ, కాపుల దుర్గారావు,

## ఇంటర్మీడియట్ పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

కూసుమంచి ఏప్రిల్ 27 ప్రజా జ్యోతి
ఆనందం . ఆప్యాయత. గత జ్ఞాపకాలు. చిన్నపాటి భావోద్వేగం .వీటన్నింటికీ వేదికగా మారింది 2003 - 2005 ఇంటర్మీడియట్ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం.. కూసుమంచి మండల కేంద్రంలోనీ జేవీఆర్ కళాశాలలో 2003 - 2005 సంవత్సరాల్లో ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 20 ఏళ్ల తరువాత



అందరూ ఆదివారం మండలంలోని ఓ ప్రవేట్ ఫంక్షన్ లో ఒక చోటుకు చేరి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరిని ఒకరు ఆప్యాయతంగా పలకరించుకున్నారు . సరదాగా ఆటపాటలతో కాలక్షేపం చేసిన అనంతరం అందరూ కలిసి మంచి బోజనాలు చేసి , చివరిగా గ్రూప్ గా ఫొటోస్ తీసుకున్నారు.. తమకు చదువు చెప్పిన లెక్చరర్స్ నీ ఘనంగా సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనంలో తమ తమ భావాలను పంచుకొని భావద్వేగానికి లోనయ్యారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరయ్య (కెమిస్ట్రీ ) రామకృష్ణారెడ్డి (ఫిజిక్స్) ,వీరభద్రం ,వసుపతి ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖమ్మం తెలంగాణ భవనంలో పలువురు బిఆర్ఎస్ జెండా ఆవిష్కరించిన నాయకులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి
ఎంపీ వద్దిరాజు బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర,కందాళ,కొండబాల, చంద్రావతిలతో కలిసి తెలంగాణ భవన్ లో గులాబీ జెండా ఆవిష్కరణ చేశారు.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు



వద్దిరాజు రవిచంద్ర పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు,మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య,కందాళ ఉపేందర్ రెడ్డి,కొండబాల కోటేశ్వరరావు, చంద్రావతిలతో కలిసి ఖమ్మం తెలంగాణ భవన్ లో ఆదివారం ఉదయం గులాబీ జెండాను ఆవిష్కరించి ఎల్కతుర్తిలో జరిగే రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో వాహనాలు వెంట రాగా బయలుదేరారు.ఈ సందర్భంగా వారంతా గులాబీ కండువాలు ధరించి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి "జై తెలంగాణ జైజై తెలంగాణ","జిందాబాద్ జిందాబాద్ బీఆర్ఎస్ జిందాబాద్","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి","జోహార్లు జోహార్లు తెలంగాణ అమరవీరులకు జోహార్లు"అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.అలాగే, మార్గమధ్యంలో పాలేరు నియోజకవర్గంలోని పెద్ద తండా,పిండిప్రోలు తదితర చోట్ల బీఆర్ఎస్ జెండాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు ఉప్పల వెంకటరమణ,గుండ్లపల్లి శేషగిరిరావు, తోట వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుని ఇంట్లో షార్ట్ సర్క్యూట్

-సుమారుగా 5 లక్షలకు పైగా ఆస్థి నష్టం

ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి:
మండల పరిధిలోని 21 పిట్ సమీపంలోని దొంగ చింతల గ్రామంలో సింగరేణి



కార్మికుడు అజ్మీర కిషోర్ ఇంట్లో ఆదివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. ఈ ఘటనలో ఇంట్లోని గృహపకరణాలు, వస్తువులు అగ్నికి అహుతి అయ్యాయి. ఇంట్లో ఏసీ వల్లనే విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగినట్లు, దగ్ధమైన ఆస్థి విలువ సుమారుగా రూ. 5 లక్షలు ఉంటుందని అజ్మీర కిషోర్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎమ్మెల్యే

ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి: మండలం పూబల్లి పంచాయతీలో పైలెట్ ప్రాజెక్టు క్రింద మంజూరైన 83 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా





ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. బేస్మెంట్ వరకు పూర్తి చేసిన వెంటనే రూ. లక్షను లబ్ధిదారుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. త్వరితగతిన వీలైనంత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని, అదేవిధంగా లబ్ధిదారులు సైతం ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తూ నాణ్యత పాటించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మాజీ వైస్ ఎంపీపీ మండల రాము, మాజీ ఎంపిటిసి పూనెం సురేందర్, డి. శివ, బానోత్ శారదా, నరసింహారావు, ధనుంజయ్, చీమల బక్కయ్య, జోగ శ్రీకాంత్, ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఏఈ డేవిడ్, సెక్రటరీ బాలకృష్ణ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మెడల్ అందుకున్న మిరియాల

ఇల్లందు, ఏప్రిల్ 27, ప్రజాజ్యోతి: లయన్స్ ఇంటర్నేషనల్ 320 హెచ్ మెడల్ ను లయన్స్ క్లబ్ ఆఫ్ దిల్ షుక్ నగర్ చార్టెడ్ ప్రెసిడెంట్, రీజియన్ చైర్ పర్సన్, ఇల్లందుకు చెందిన లయన్. మిరియాల చంద్రమోహన్ కు ఆదివారం ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్. బాబురావు శామీర్ పేట్ లోని పుష్ప గార్డెన్స్ లో జరిగిన కార్యక్రమంలో అందజేశారు. ఈ




సందర్భంగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ లయన్. బాబురావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ దిల్ షుక్ నగర్ రీజియన్ చైర్ పర్సన్ లయన్. మిరియాల చంద్రమోహన్ చేసిన సేవలను కొనియాడారు. ఆయన చేసే సేవా కార్యక్రమాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో చంద్రమోహన్ మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ పాస్ట్ డైరెక్టర్ లయన్. సునీల్ కుమార్, లయన్. మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తీవ్రమైన ఎండలు

### పలు జిల్లకు ఆరెంజ్ అలర్ట్ జారీ
### రానున్న 5 రోజులు అప్రమత్తంగా ఉండాల్సిందే

ఏపీ, తెలంగాణలో ఎండలు భగ్గుమంటున్నాయి. పగటి ఉష్ణోగ్రత భారీగా పెరుగుతోంది. రెండు రాష్ట్రాల్లోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రత 44-45 డిగ్రీల వరకు ఉంటోంది. రానున్న5 రోజుల్లో ఎండలు మరింత పెరగనున్నాయని ఐఎండీ హెచ్చరించింది. ముఖ్యంగా తెలంగాణలోని పదహారు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ అయింది. దాదాపు వారం పదిరోజుల క్రితం అకాల వర్షాలతో చల్లబడిన వాతావరణం



తిరిగి వేడెక్కుతోంది. రెండు రాష్ట్రాల్లో ఎండలు క్రమంగా పెరుగుతున్నాయి. మే నెల రాకముందే పగటి ఉష్ణోగ్రత 44-45 డిగ్రీలకు చేరుకుంటోంది. రానున్న రోజుల్లో ఎండలు మరింతగా పెరగనున్నాయి. ముఖ్యంగా తెలంగాణలోని 16 జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. దాంతో వచ్చే ఐదు రోజులు తెలంగాణలోని ఈ 16 జిల్లాల్లో ఉష్ణోగ్రత 2-3 డిగ్రీలు పెరగనుంది. ముఖ్యంగా అదిలాబాద్, నల్గొండ, ములుగు, నిర్మల్, పెద్దపల్లి, రంగారెడ్డి, మంచిర్యాల, మహబూబాబాద్, సిరిసిల్ల, నిజామాబాద్, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, జగిత్యాల, కరీంనగర్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయింది. ఇతర జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రత తక్కువగా నమోదయ్యే పరిస్థితి కన్పిస్తోంది. కొన్ని ప్రాంతాల్లో వాతావరణ మార్పుల కారణంగా అకాల వర్షాలు పడవచ్చు. వర్షాలు పడేటప్పుడు ఉరుములు మెరుపులతో పిడుగులు పడే ప్రమాదం ఉంది. అందుకే అలాంటి పరిస్థితుల్లో ఆరుబయట, పొలాల్లో, చెట్లు, టవర్ల కింద ఉండవద్దని విపత్తు నిర్వహణ శాఖ సూచిస్తోంది. రానున్న రోజుల్లో ఎండలు మరింత పెరగనున్నాయి. అటు వడగాలుల తీవ్రత కూడా ఉంటుంది. ఈ క్రమంలో చిన్నారులు, వృద్ధులు, గర్భిణీలు బయటకు రావద్దని సూచిస్తున్నారు.



# రాష్ట్ర సాధనకు నేను ఒక్కడిగా మొదలయ్యా

మొదటిపేజీ తరువాయి..

నినాదాన్ని మన గులాబీ జెండా మళ్లీ పైకెత్తింది. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశీర్వాదంతో జలదృశ్యంలో బీఆర్ఎస్ పార్టీ పుట్టింది. ఈ పార్టీ పదవుల త్యాగాలతో పుట్టింది. ఉద్యమం నుంచి వెనక్కి మళ్లితే, ఉద్యమ జెండా దించినా నన్ను రాళ్లతో కొట్టి చంపండి అని చెప్పా. ఆపై పంచాయతీ ఎన్నికల్లో, సిద్దిపేట ఎన్నికల్లో నన్ను గెలిపించారు. దశాబ్దాలుగా కృష్ణా, గోదావరి నీళ్ల కోసం ఎంతో పోరాటం చేశాం. ఆనాడు కాంగ్రెస్, టీడీపీ నేతలు పదవుల కోసం పెదవులు మూశారు. తెలంగాణ కోసం అవసరమైన ప్రతి సందర్భంలో పదవులకు రాజీనామా చేసింది బీఆర్ఎస్. చంద్రబాబు సీఎంగా ఉండి హైదరాబాద్ శాసనసభలో తెలంగాణ అనే పదాన్ని నిషేధించారు. తెలంగాణ అనే పదం లేకుండా చేయాలని చూశారు. తెలంగాణకు విలన్ నెంబర్ 1 కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంలో ఉంటే బలవంతంగా ఆంధ్రా ప్రాంతంలో కలిపింది జవహార్ లాల్ నెహ్రూ, కాంగ్రెస్ ప్రభుత్వం. 1969లో కాంగ్రెస్ ప్రభుత్వం 400 మందిని పిట్టల్ని కాల్చి చంపారు. టీఆర్ఎస్ సత్తా చూసి కాంగ్రెస్ మనతో పొత్తుపెట్టుకుని మోసం చేసింది. వారి మోసాలను తట్టుకోలేక 36 రాజకీయ పార్టీలను ప్రొఫెసర్ జయశంకర్ సార్, నేను కలిసి ఒప్పించాం. కాంగ్రెస్ పార్టీ మెడలు వంచాం. చివరికి ఆమరణ దీక్ష చేశా. కాంగ్రెస్ ను ప్రతిపక్ష పార్టీలు ఒత్తిడి చేస్తే మొదట రాష్ట్ర ఏర్పాటు ప్రకటించారు. మళ్లీ ఆ ప్రకటనను కాంగ్రెస్ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. చివరికి మన వంటా వార్పు, సకల జనుల సమ్మె, మానవహారం లాంటి పోరాటాలతో కదిలిస్తే ఇష్టం లేకున్నా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది. రాష్ట్ర ఏర్పాటుతో ప్రజలు ఆశీర్వదిస్తే అధికారంలోకి వచ్చాం. తలసరి ఆదాయం 90 వేల నుంచి 3.5 లక్షలకు పెంచాం. పెండింగ్ ప్రాజెక్టులు కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, లాంటివి పూర్తి చేసి పాలమూరు జిల్లాలోనే 10 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. వరంగల్ దేవాదుల పూర్తి చేశాం, మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టాం. మిషన్ కాకతీయతో చెరువుల నిండా నీళ్లతో పంజాబ్ ను తలదన్నేలా పంటలు పండించాం. నేను స్వయంగా రైతును. అందుక్ను రైతు కష్టాలు నాకు తెలుసు. ఈ దేశంలో షేర్షా సూరి రాజు ఉండేవాడు. ఆయన కాలంలో రెవెన్యూ సంస్కరణలు తెచ్చాడు. అప్పటినుంచి ఎన్నో ప్రభుత్వాలు రైతుల నుంచి ఎన్నో పన్నులు వసూలు చేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతు బంధు పథకం తెచ్చి అమలు చేశాం. రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చాం. ఆంధ్రా వలసవాద ముఖ్యమంత్రులు ఏమన్నారు.. తెలంగాణ వస్తే కారుచీకట్లు, అంధకారం అన్నారు. కానీ రాష్ట్రం ఏర్పడ్డాక ట్రాన్స్ ఫార్మర్ కాలకుండా చూశాం. రైతులు చనిపోతే వాళ్లను ఏ సర్కార్ పట్టించుకోలేదు. బీఆర్ఎస్ హయాంలో వారం, పది రోజుల్లోనే రైతు భీమా డబ్బులు వారి కుటుంబానికి అందించామని అన్నారు. బహిరంగ సభ వేదిక నుంచి పోలీసులపై కేసీఆర్ విరుచుకుపడ్డారు. 'పోలీసులు ఎందుకు తొందర పడుతున్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలను ఎందుకు అరెస్ట్ చేస్తున్నారు?' అని ప్రశ్నించారు. 'మళ్లీ వచ్చేది బీఆర్ఎస్సే. పోలీసులు ఇవాళ డైరీలో రాసుకోవాలి. ఇది ఆపడం ఎవరితరం కాదు' అని కేసీఆర్ ప్రకటించారు. 'ఇక నుంచి నేను బయలుదేరతా.. ఎవరి లెక్కలు ఏంటో తీద్దాం' అని తెలిపారు. కాంగ్రెస్ నయవంచక ప్రభుత్వమని గులాబీ అధినేత కేసీఆర్ విమర్శించారు. 'విద్యుత్ సరఫరా, రైతుబంధు, ధాన్యం కొనుగోళ్లు, భూముల ధరలు పెంచడంలో ఫెయిల్. మరి దేనిలో పాస్? అని కేసీఆర్ ప్రశ్నించారు. 'అబద్ధపు వాగ్దానాలు ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం.. 20-30 శాతం కమీషన్లు తీసుకోవడమే కాంగ్రెస్ పని' కేసీఆర్ ఆరోపించారు. తెలంగాణను నంబర్ వన్ స్థానంలో నిలబెడితే.. ఇప్పుడు 14వ స్థానానికి తీసుకెళ్లిపోయారని కేసీఆర్ తెలిపారు. 'నా కళ్ల ముందు తెలంగాణ పరిస్థితి ఇలా అవుతుంటే బాధ కలుగుతుంది' అని కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'హైడ్రా పేరు చెప్పి పేదల ఇళ్లు కూలగొడుతున్నారు. మరో రెండున్నరేళ్లలో ఇక ఏమీ చేయగలుగుతారు' అని కేసీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 'మాట్లాడితే బీఆర్ఎస్ పార్టీని బద్నామ్ చేస్తున్నారు. హెచ్ సీయూ భూములను ఎవరైనా అమ్ముతారా? భూములను అమ్మవచ్చు.. అయితే ఏ భూములను అమ్మాలనే



విచక్షణ ఉండాలి కదా' అని హెచ్‌సీయూ అంశంపై కేసీఆర్ స్పందించారు. 'అన్నింటినీ అధిగమించి పోరాడి తెలంగాణను సాధించా. ప్రజలు దీవిస్తే పదేళ్లపాటు ధగధగలాడే తెలంగాణను తయారు చేసుకున్నాం' అని కేసీఆర్ తెలిపారు. '1969లో మూగబోయిన తెలంగాణ ఉద్యమానికి మళ్లీ జీవం పోశా. కొండా లక్ష్మణ్ బాపూజీ నివాసమైన జలదృశ్యం వేదికగా టీఆర్ఎస్ ఆవిర్భవించింది. ఉద్యమ జెండాను దించితే నన్ను రాళ్లతో కొట్టి చంపమని ఆనాడు చెప్పా' అని కేసీఆర్ గుర్తుచేశారు. '60 ఏళ్ల సమైక్య పాలనలో తెలంగాణ ప్రజలు ఎన్ని బాధలు పడ్డారో నాకు తెలుసు. ఆనాడు కాంగ్రెస్, టీడీపీలో ఉన్న నాయకులు పదవుల కోసం పెదవులు మూసుకొని కూర్చున్నారు' అని కేసీఆర్ తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఇవ్వని హామీలను సైతం నెరవేర్చితే, కాంగ్రెస్ నేతలకు మాత్రం ఇచ్చిన హామీలు నెరవేర్చే దమ్ము లేదని అన్నారు. ఎల్కతుర్తిలో నిర్వహించిన బహిరంగసభలో కేసీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు కాదు, కేసీఆర్ అమలు చేసినవి కూడా ఆపేశారని విమర్శించారు. 7500 కొనుగోలు కేంద్రాలు పెట్టి రైతుల నుంచి ధాన్యం కొన్నాం. ఎన్నికల్లో చెప్పలేదు, హామీ ఇవ్వకున్నా మేం రైతు బంధు ఇచ్చాం. కంటి వెలుగు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ లాంటి పథకాలతో ఆడబిడ్డల తల్లిదండ్రులకు సహకారం అందించాం. ప్రజల అవసరాలు చూసి మేం పథకాలు తెచ్చాం. 20 నుంచి 25 లక్షల మంది యువతకు ఉద్యోగాలు వచ్చేలా చేశాం. ఐటీ రంగంలో 7 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి. గురుకులాలతో ఉన్నత విద్య అందించాం. తెలంగాణలో కేవలం 3 ఉన్న మెడికల్ కాలేజీలను 33కి తీసుకెళ్లిన ఘనత బీఆర్ఎస్ పార్టీదే. మత కల్లోలం, కర్ఫ్యూలు లేవు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి. ఇవీ నా డైలాగులు కాదు. పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం పలు సందర్భాలలో, రిజర్వ్ బ్యాంక్, కాగ్ వెల్లడించిన వివరాలు ఇవీ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయిపోయింది. ఏ మాయరోగం వచ్చిందని హామీలు నెరవేర్చలేదు. ఢిల్లీ నుంచి డూప్లికేట్ గాంధీలు కూడా తెలంగాణకు దిగారు. అబద్ధపు హామీలు ఇచ్చారు. కేసీఆర్ 10 వేలు ఇస్తే మేం 15 వేలు ఇస్తామన్నారు. కేసీఆర్ పెన్షన్లు రూ.2 వేలు ఇస్తుండు. మేం రూ.4 వేలు ఇస్తాం. కేసీఆర్ ఇంట్లో ఒక్కరికే పింఛన్ ఇస్తున్నారు. మేం ఇద్దరికి ఇస్తాం. దివ్యాంగుల పింఛన్ రూ.4 వేలను రూ.6 వేలు చేస్తమన్నారు. విద్యార్థినులకు స్కూటీలు కొనిస్తమన్న హామీ ఏమైంది. విద్యార్థులకు రూ.5 లక్షల బ్యాంకు కార్డు అన్నారు. ఉరకండి బ్యాంకులకు పోయి రూ.2 లక్షల రుణాలు తీసుకోండి. డిసెంబర్ 9న ఒక్క సంతకంతో తీసేస్తాం అన్నారు. కొనుగోలు కేంద్రాలు పెట్టి మరీ రైతుల నుంచి ధాన్యం కొన్నాం. మక్కలు, వడ్లు దేనికైనా రూ.500 బోనస్ అన్నారు. ఇలాంటివి 420 హామీలు ఇచ్చారు. కేసీఆర్ లక్ష ఇస్తున్నారు. మేం వస్తే లక్షతో పాటు తులం బంగారం అన్నారు. ఒక్కరికైనా ఇచ్చారా.. సిగ్గులేకుండా ఊర్లలో ఇంటింటికి తిరిగి బాండు పేపర్లు రాసిచ్చారు. 120 ఏండ్ల అనుభవమని డైలాగులు కొట్టారు. రుణమాఫీ చేయలేదు. కిందపడి నాకు దెబ్బలు తగిలితే.. ఆ సమయంలోనూ జనాలను మోసం చేసింది కాంగ్రెస్. ఉచిత బస్సు మాకెందుకని మహిళలు అంటున్నారు. బస్సుల సీట్ల కోసం జుట్లు పట్టుకుని కొట్లాడుతుండ్రు. మాకు అపారమైన అనుభవం ఉందన్నారు. మేం పెద్ద సిపాయిలం అన్నారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. మమ్మల్ని ఎవరు నమ్ముతలేరు. మాకు అప్పు పుడుత లేదంటున్నారు కాంగ్రెస్ నేతలు. ఓట్లు అయిపోయినక ఎవ్వడూ పనిచేయడు. టీవీల్లో చూస్తున్న వాళ్లకు కూడా చెబుతున్నాం. కాంగ్రెస్ నేతల అవివేకం, చేతకానితనంతో తెలంగాణను పూర్తిగా నాశనం చేశారు. సంవత్సరానికి రూ.10 నుంచి రూ.15 వేల కోట్లు ఆదాయం పెంచితే చేతకాక కాంగ్రెస్ నాశనం చేసింది. నా కండ్ల ముందు ఇలా జరగడం నాకు ఆవేదన కలిగిస్తోంది. బీఆర్ఎస్ హయాంలో భూముల ధరలు ఎలా పెరిగాయి. ఆనాడు కొనేటోళ్లు ఎక్కువ అమ్మేటొళ్లు అంతంత మాత్రం. అప్పట్లో డంబర్ రోడ్డు పక్కన భూమి ఉంటే ఎకరానికి కోటి రూపాయలు పలికేది. కేసీఆర్ ఏడాది పాలన లేకపోతే ధరలు అమాంతం పడిపోతాయా. రెప్పపాటు కరెంట్ పోకుండా మేం ఇచ్చాం. కాంగ్రెస్ వాళ్లకు కరెంట్ ఇవ్వడానికి ఎందుకు చేతనైత లేదు. రాష్ట్రంలో మోటార్లు, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నాయి. కరెంట్ ఎందుకు పోతోంది. మిషన్ భగీరథతో ప్రతి ఇంట్లో నల్లా నీళ్లు లేకపోతే మిమ్మల్ని ఓట్లు అడగం అని సవాల్ చేశా. కనీసం మంచి నీళ్లు ఇవ్వడానికి కూడా కాంగ్రెస్ నేతలకు చేతనైత లేదు. 15 రోజులు అయినా ధాన్యం కొంటలేరు. మళ్లీ దళారులు ఎంట్రీ ఇచ్చి 2014కు ముందున్న రోజులు వస్తున్నాయి. దీనికి కారణం చేతకాని, అసమర్థ కాంగ్రెస్ పాలన. మత కల్లోలం, కర్ఫ్యూలు లేవు. శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయి. ఇవీ నా డైలాగులు కాదు. పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం పలు సందర్భాలలో, రిజర్వ్ బ్యాంక్, కాగ్ వెల్లడించిన వివరాలు ఇవీ. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అయిపోయింది. ఏ మాయరోగం వచ్చిందని హామీలు నెరవేర్చలేదు. ఢిల్లీ నుంచి డూప్లికేట్ గాంధీలు కూడా తెలంగాణకు దిగారు. అబద్ధపు హామీలు ఇచ్చారు. కేసీఆర్ 10 వేలు ఇస్తే మేం 15 వేలు ఇస్తామన్నారు. కేసీఆర్ పెన్షన్లు రూ.2 వేలు ఇస్తుండు. మేం రూ.4 వేలు ఇస్తాం. కేసీఆర్ ఇంట్లో ఒక్కరికే పింఛన్ ఇస్తున్నారు. మేం ఇద్దరికి ఇస్తాం. దివ్యాంగుల పింఛన్ రూ.4 వేలను రూ.6 వేలు చేస్తమన్నారు. విద్యార్థినులకు స్కూటీలు కొనిస్తమన్న హామీ ఏమైంది. విద్యార్థులకు రూ.5 లక్షల బ్యాంకు కార్డు అన్నారు. ఉరకండి బ్యాంకులకు పోయి రూ.2 లక్షల రుణాలు తీసుకోండి. డిసెంబర్ 9న ఒక్క సంతకంతో తీసేస్తాం అన్నారని' కేసీఆర్ ఎద్దేవా చేశారు.

'కొనుగోలు కేంద్రాలు పెట్టి మరీ రైతుల నుంచి ధాన్యం కొన్నాం. మక్కలు, వడ్లు దేనికైనా రూ.500 బోనస్ అన్నారు. ఇలాంటివి 420 హామీలు ఇచ్చారు. కేసీఆర్ లక్ష ఇస్తున్నారు. మేం వస్తే లక్షతో పాటు తులం బంగారం అన్నారు. ఒక్కరికైనా ఇచ్చారా.. సిగ్గులేకుండా ఊర్లలో ఇంటింటికి తిరిగి బాండు పేపర్లు రాసిచ్చారు. 120 ఏండ్ల అనుభవమని డైలాగులు కొట్టారు. రుణమాఫీ చేయలేదు. కిందపడి నాకు దెబ్బలు తగిలితే.. ఆ సమయంలోనూ జనాలను మోసం చేసింది కాంగ్రెస్. ఉచిత బస్సు మాకెందుకని మహిళలు అంటున్నారు. బస్సుల సీట్ల కోసం జుట్లు పట్టుకుని కొట్లాడుతుండ్రు అన్నారు కేసీఆర్.పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ప్రజలకు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కన్నతల్లి.. జన్మభూమిపై భావోద్వేగంగా కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రామాయణ ఇతివృత్తాన్ని కేసీఆర్ వివరించి దానిని తెలంగాణ పరిణామాలకు అనుసంధానం చేశారు.పార్టీ 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తెలంగాణ ప్రజలకు కేసీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కన్నతల్లి.. జన్మభూమిపై భావోద్వేగంగా కేసీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా రామాయణ ఇతివృత్తాన్ని కేసీఆర్ వివరించి దానిని తెలంగాణ పరిణామాలకు అనుసంధానం చేశారు.రజతోత్సవ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలను రాకుండా పోలీసులు ఉద్దేశపూర్వకంగా ఆటంకాలు సృష్టిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తదితరులు బహిరంగ సభ వేదికగా పోలీసులకు పలుమార్లు విజ్ఞప్తులు చేశారు. ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా తమ శ్రేణులను ఆపుతున్నారని.. ఎల్కతుర్తికి వచ్చే మార్గంలో దాదాపు 30 కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయని గులాబీ పార్టీ నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పోలీసులకు హెచ్చరిక జారీ చేశారు. 'ఇది మంచి పద్ధతి కాదు. పోలీసులకు మంచి పేరు ఉందని అది చెడగొట్టుకోవద్దు' అని ఎర్రబెల్లి దయాకర్ రావు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా పురుడుపోసుకున్న బీఆర్ఎస్ పార్టీకి 25 వసంతాలు నిండాయి. 2001లో ఏర్పడి 2014లో రాష్ట్రాన్ని సాధించే దాకా పుట్టిన గడ్డ విముక్తి కోసం అనేక పోరాటాలు.. ఉద్యమాలు బీఆర్ఎస్ పార్టీ చేసింది. అధికారంలోకి వచ్చిన తరువాత తొమ్మిదిన్నర ఏళ్లపాటు సుపరిపాలన అందించి దేశంలోనే తెలంగాణను అభివృద్ధికి దిక్సూచిగా నిలిపారు. ఏడాదిన్నర కిందట జరిగిన ఎన్నికల్లో 2.05% ఓట్ల తేడాతో అధికారం కోల్పోయిన బీఆర్ఎస్ ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది. అనంతరం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమవడంతో బలమైన ప్రతిపక్ష పాత్ర పోషిస్తోంది. ఈ సమయంలో జరుగుతున్న ప్రజాగ్రహానికి గురైన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై అలుపెరగని పోరాటం చేస్తున్నది. తెలంగాణ ప్రయోజనాలే పరమావధిగా పదిహేడు నెలల నుంచి అద్భుతంగా ప్రతిపక్ష పాత్ర పోషిస్తుంది. తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా 2001 ఏప్రిల్ 27వ తేదీన ఏర్పడిన నాటి టీఆర్ఎస్ పార్టీ నేడు బీఆర్ఎస్ పార్టీ రూపాంతరం చెంది 25 ఏళ్ల మైలురాయికి చేరుకుంది. పద్నాలుగేళ్లు తెలంగాణ ఉద్యమాన్ని నాటి టీఆర్ఎస్ పార్టీగా ఉన్న బీఆర్ఎస్ నడిపింది. అనంతరం తెలంగాణ ఏర్పాటు తర్వాత దాదాపు పదేళ్లు అధికార పార్టీగా కొనసాగింది. ఏడాదిన్నర కాలంగా ప్రతిపక్ష హోదాలో బీఆర్ఎస్ పార్టీ విజయవంతంగా పని చేస్తోందని అన్నారు. జమ్మూకశ్మీర్‌లోని పహల్గమ్ ఉగ్రదాడిలో మృతి చెందిన వారికి బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నివాళి అర్పించింది. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన 28 మందికి నివాళిగా కేసీఆర్‌తోపాటు బీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకులు, లక్షలాదిగా హాజరైన ప్రజలు, ఉద్యమకారులు మౌనం పాటించారు. బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ వేదికపైకి గులాబీ బాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు చేరుకున్నారు. లక్షలాది ప్రజలు తరలిరాగా.. వేల సంఖ్యలో ఇంకా బారులు తీరిన ప్రజలు ఉండడంతో కొద్దిసేపు కేసీఆర్ వేచి చూశారు. అనంతరం సభా వేదిక వద్దకు చేరుకున్న కేసీఆర్ ప్రసంగం ప్రారంభించారు. సభా వేదికపైకి చేరుకున్న కేసీఆర్ మొదట అమరవీరుల స్తూపం.. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి అంజలి ఘటించారు. కాగా బీఆర్ఎస్ పార్టీ బాహుబలి బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివస్తున్న ప్రజలతో వరంగల్ దారులు వాహనాలతో నిలిచిపోయాయి. ఎల్కతుర్తి నలువైపులా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ మార్గాల్లో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దాదాపు అన్నివైపులా 20 నుంచి 22 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ తలెత్తింది. పోలీసులు.. ప్రత్యేక భద్రతా దళాలతోపాటు బీఆర్ఎస్ పార్టీ వాలంటీర్లు వాహనాలు ముందుకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఎల్కతుర్తి బహిరంగ సభకు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు చేరుకున్నారు. దీంతో వరంగల్ రహదారులు వాహనాలతో నిండిపోయాయి. ఇప్పటికే చేరుకున్న ప్రజలతో బహిరంగ సభ ప్రాంగణం కిటకిటలాడుతోంది. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన సభా వేదికపై కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఫుల్ జోష్ నింపుతున్నారు. ఆటాపాటలతో కార్యకర్తలు, నాయకుల్లో ఉత్సాహం నింపుతుండగా జై తెలంగాణ నినాదాలతో ఎల్కతుర్తి మార్మోగుతోంది. మరోవైపు హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో 1,213 ఎకరాల్లో రజతోత్సవ సభ కోసం భారీ ఏర్పాట్లు చేసింది. మహాసభ ప్రాంగణాన్ని 154 ఎకరాల్లో సిద్ధం చేసింది. 500 మంది కూర్చునేలా గులాబీ రంగులతో వేదికను తీర్చిదిద్దారు. వేదిక పక్కనే కళాకారుల ఆట-పాట కోసం ప్రత్యేకంగా మరో వేదికను ఏర్పాటుచేశారు. రాష్ట్రంలోని నలుమూలల నుంచి దాదాపు 50 వేల వాహనాల వచ్చే అవకాశం ఉంది. పార్కింగ్ కోసం 1,059 ఎకరాలను కేటాయించగా.. వీఐపీ వాహనాల కోసం సభావేదిక ఎడమ భాగం, వెనుక భాగంలో పార్కింగ్‌ను ఏర్పాటుచేశారు. మహిళల కోసం ప్రత్యేక కుర్చీలు వేసి బారికేడ్లు పెట్టారు. లైట్లు, ఎల్ఈడీల కోసం 200 భారీ జనరేటర్లను ఏర్పాటుచేశారు. పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అందరికీ స్పష్టంగా కనిపించేలా 23 ఎల్ఈడీ భారీ స్క్రీన్లు, భారీ సౌండ్ సిస్టమ్‌ను ఉంచారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967